**విలేఖరులు కావలెను**

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:03 | సంచిక:317 | గురువారం జూన్ 19 2025 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


## ఫాస్టాగ్ వార్షిక పాస్..

# ఇదో గేమ్ ఛేంజర్:



### పవన్ కల్యాణ్ ట్వీట్

- ఫాస్టాగ్ పాస్‌ల ఆలోచన భేష్
- గడ్కరీ ప్రకటనను స్వాగతించిన పవన్ కళ్యాణ్

ఫాస్టాగ్ పాస్‌ల ఆలోచనను ఎపి డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ స్వాగతించారు. ఇదో మంచి ముందడుగని అన్నారు. జాతీయ రహదారులపై ప్రయాణించే వాహనదారులకు ఉపశమనం కలిగించేలా ఫాస్టాగ్ ఆధారిత వార్షిక పాస్‌ల వ్యవస్థను ప్రవేశపెట్టనున్నట్లు కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ ప్రకటించడంపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ హర్షం వ్యక్తం చేశారు.

మిగతాది 2లో

# మామిడి, పొగాకు, కోకో పంటల మద్దతు ధరలపై సీఎం చంద్రబాబు సమీక్ష

- రైతులకు మద్దతు: పొగాకు, మామిడి పంట ఉత్పత్తుల ప్రత్యేక పరిస్థితుల దృష్ట్యా రైతులకు అండగా నిలబడాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.
- వాణిజ్య కోణం: పంట ఉత్పత్తులను వాణిజ్య కోణంలో చూసి, రైతులకు మంచి ధర వచ్చేలా చూడాలని అధికారులకు సూచించారు.
- పొగాకు కొనుగోళ్లు: మిగిలిన 53 మిలియన్ కేజీల హెచ్‌డి బర్లీ పొగాకును త్వరగా కొనుగోలు చేయాలని ఆదేశించారు.
- 33 మిలియన్ కేజీలను 24 కంపెనీల ద్వారా కొనుగోలు చేయిస్తున్నారు.



మిగతాది 2లో

# హైదరాబాద్‌లో గూగుల్ సేఫ్టీ సెంటర్






2లో..

ప్రపంచం మొత్తం డిజిటల్ యుగంగా మారుతోందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. డిజిటల్ సమాచారం భద్రంగా ఉంటే ప్రజలు క్షేమంగా ఉన్నట్లే అని చెప్పారు. హైదరాబాద్‌లో గూగుల్ సేఫ్టీ ఇంజినీరింగ్ సెంటర్‌ను ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు. జీఎస్‌ఈసీ కేంద్రాన్ని ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. డిజిటల్ భద్రతే దీని ప్రధాన లక్ష్యమని చెప్పారు. 'గూగుల్ ఇన్నోవేటివ్ కంపెనీ.. మాది ఇన్నోవేటివ్ ప్రభుత్వం. నైపుణ్యాలు పెంచేందుకు స్కిల్ వర్సిటీ ఏర్పాటు చేశాం.

- జీఎస్ఈసీ కేంద్రాన్ని ప్రారంభించిన సిఎం రేవంత్
- డిజిటల్ భద్రతే దీని ప్రధాన లక్ష్యమని వెల్లడి
- తెలంగాణ రైజింగ్‌లో గూగుల్ తోడ్పాటు అవసరమన్న సిఎం

## బ్రహ్మోస్ ఏరోస్పేస్ విస్తరణ

### హైదరాబాద్ అనుకూలమనన్న సిఎం రేవంత్

హైదరాబాద్ లో బ్రహ్మోస్ ఏరోస్పేస్ సంస్థను విస్తరించాలని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. హైదరాబాద్, బెంగుళూరు డిఫెన్స్ కారిడార్ ఏర్పాటు చేసేందుకు అనుకూలమైనవని రేవంత్ వివరించారు. ఇప్పటికే హైదరాబాద్ లో డిఫెన్స్ కు సంబంధించి వివిధ సంస్థలు ఉన్నాయని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు.




2లో..



### బీఆర్ఎస్ హయాంలోనే బనకచర్లకు క్లియరెన్స్.. జగన్ ప్రపోజల్ కు కేసీఆర్ అప్రూవల్

2లో..

బనకచర్ల ప్రాజెక్ట్ పై నిజామాబాద్ ఎంపీ అర్వింద్ కీలక వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ హయాంలోనే బనకచర్లకు క్లియరెన్స్ ఇచ్చారని చెప్పారు అర్వింద్. జగన్ ప్రపోజల్ మేరకే కేసీఆర్ ఆమోదం తెలిపారని అన్నారు. హామీల వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి కాంగ్రెస్ ప్రయత్నిస్తోందన్నారు. కేసీఆర్ డైరెక్షన్ లో తెలంగాణ సెంటిమెంట్ ను రెచ్చగొట్టడానికి. ఇపుడు కాంగ్రెస్ కూడా డైవర్షన్ పాలిటిక్స్ కోసం బనకచర్లపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ కార్యక్రమం పెట్టారని చెప్పారు.

# మూడో రోజు..

### 4 ఎకరాల వరకు రైతు భరోసా నిధులు: మంత్రి తుమ్మల

రాష్ట్రంలో రైతుభరోసా పథకం కింద రైతుల బ్యాంకు ఖాతాల్లోకి పెట్టుబడి సాయం జమ కొనసాగుతోంది. మూడో రోజు ఇవాళ 4 ఎకరాల విస్తీర్ణం వరకు రైతుభరోసా నిధులు జమ కోసం ప్రభుత్వం మరో రూ.1,313.53 కోట్లు విడుదల చేసింది.

2లో..

# సంపాదకీయం

## ఇంటా బయటా నాయకత్వ శూన్యతే

ప్రపంచ రాజకీయాల్లో నాయకత్వ శూన్యం కొట్టొచ్చినట్లు కనపడుతోంది. అణు కార్యక్రమాన్ని చేపడుతోందన్న పేరుతో ఇరాన్‌పై దాడులు చేస్తున్న ఇజ్రాయెల్ దుస్సాహసానికి అడ్డుకట్ట వేసేవారు కనపడడం లేదు. ఇజ్రాయెల్ చెబుతున్నట్లు అమెరికా వింటోందా, లేక అమెరికా చెప్పినట్లు ఇజ్రాయెల్ నడుచుకుంటుందా అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఇజ్రాయెల్‌లో పదవి కోల్పోయే పరిస్థితిలో ఉన్న సమయంలో హమాస్‌పై దాడులు చేసి తన రాజకీయ అధికారాన్ని నిలుపుకున్న నెతన్యాహు ఇప్పుడు తన మనుగడకోసం ఇరాన్‌లో విధ్వంసానికి పూనుకుంటున్నాడు. గతంలో ఇజ్రాయెల్ ఇలాంటి దాడులకు పాల్పడినప్పుడు అమెరికా అడ్డుకట్ట వేసిన సందర్భాలున్నాయి. ఇప్పుడు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చెప్పే మాటలు వినేవారెవరూ కనపడడం లేదు. ఐక్యరాజ్య సమితి ఒక నామమాత్ర సంస్థగా మారిపోయింది. నిజానికి ప్రపంచంలో అనేక దేశాలు అణ్వస్త్ర తయారీ కార్యక్రమాలను చేపట్టినప్పుడు ఏ దేశమూ మరో దేశాన్ని ఆపలేకపోయింది. ప్రస్తుత విదేశాంగమంత్రి జైశంకర్ తండ్రి, జాతీయ భద్రతా సలహా బోర్డు చైర్మన్‌గా ఉన్న రక్షణ వ్యూహ నిపుణుడు కె. సుబ్రహ్మణ్యం సలహా మేరకు భారతదేశం అణు పరీక్షలు చేపట్టిన తర్వాతే ఒక బలమైన దేశంగా రూపొందింది. అణ్వస్త్ర దేశాల శ్రేణిలో చేరినప్పుడే భారత్ ఒక బలమైన శక్తిగా మారుతుందని దీనివల్ల మనం ప్రత్యర్థులను నిలువరించగలుగుతామని సుబ్రహ్మణ్యం ఇచ్చిన సలహా అత్యంత విలువైనది. పలు దేశాలు అణు శక్తులుగా మారినప్పుడే ఒక సమతుల్యత ఏర్పడుతుందన్న అభిప్రాయానికి అన్ని దేశాలూ వచ్చాయి. అయితే ఇరాన్ అణ్వస్త్ర తయారీ కార్యక్రమాన్ని అడ్డుకునేందుకు ఇజ్రాయెల్ ఆ దేశంలో రక్తపాతానికి పూనుకున్నది. ప్రపంచంలో ఏ దేశమూ ఇజ్రాయెల్‌ను ఆపలేని పరిస్థితిలో ఉన్నది. ఈ యుద్ధం ఎన్నాళ్లు కొనసాగుతుందో. ఇది ఏ పర్యవసానాలకు దారితీస్తుందో చెప్పలేము. రష్యా, చైనా, ఇస్లామిక్ దేశాల కదలికలను కూడా ప్రపంచం ఆసక్తితో గమనిస్తోంది. అమెరికా ఈ యుద్ధ నివారణలో విఫలమైతే ప్రపంచ రాజకీయాల్లో నాయకత్వ పాత్రను పూర్తిగా కోల్పోక తప్పదు. ఈ వ్యవహారంలో భారతదేశం ప్రేక్షక పాత్ర వహించక తప్పడం లేదు. మాజీ ప్రధాని పీవీ నరసింహారావు ఇజ్రాయెల్‌తో స్నేహం చేస్తూనే పాలస్తీనా ప్రయోజనాలను కాపాడేందుకు ప్రయత్నించారు.

పాలస్తీనా విమోచనోద్యమనేత అరాఫత్‌ను భారత్‌కు అహ్వానించారు. మన విలువలకు, ప్రయోజనాలకు మధ్య ఐక్యత సాధించినప్పుడే మన విదేశాంగ విధానం విజయవంతమవుతుంది. ఇజ్రాయెల్ నుంచి ఆయుధాలు కొనుగోలు చేసినంత మాత్రాన ఆ దేశ పద్ధతులను మనం సమర్థించాలని ఎక్కడా లేదు. ప్రధాని మోదీ ప్రభావదాయక దేశాలతో స్నేహం చేసి భారత్‌ను ఒక అగ్రగామి శక్తిగా మార్చేందుకు శాయశక్తులా కృషి చేశారు. ప్రపంచ రాజకీయాల్లో ఒక నిర్ణాయక శక్తిగా మారేందుకు మనకు ఎన్నో అవకాశాలున్నాయి. 140 కోట్ల మంది వినియోగదారులతో బలమైన మార్కెట్ శక్తిగా అవతరించిన భారతదేశం ప్రపంచ రాజకీయాల్లో ఒక నిర్దిష్ట పాత్ర పోషించగల స్థాయికి చేరుకోవాల్సిన అవసరం ఉన్నది. విచిత్రమేమంటే అహ్మదాబాద్‌లో ఘోర విమాన ప్రమాదం తర్వాత భారత రాజకీయాలు ఎందుకో స్తబ్ధంగా మారినట్లు కనిపిస్తున్నాయి. నరేంద్రమోదీ 11 సంవత్సరాల పాలనపై బీజేపీ విజయోత్సవాలు జరుపుకుంటున్న సమయంలో ఈ దుర్ఘటన సంభవించడంతో పార్టీ నేతల ఉత్సాహం నీరు కారినట్లయింది. ఆ తర్వాత మోదీ సైప్రస్‌తో పాటు మూడు దేశాల పర్యటనకు బయలు దేరితే ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ యూరప్‌లో ఏదో దేశానికి వ్యక్తిగత పర్యటన నిమిత్తం వెళ్లారు. రాహుల్ పార్టీ అధ్యక్షుడు కాకపోయినా ఆయన లేకపోతే కాంగ్రెస్ పార్టీలో స్తబ్ధత కొట్టొచ్చినట్లు కనపడుతోంది. ఆయన సోదరి ప్రియాంకాగాంధీ కేరళలో ఉప ఎన్నికల్లో తలమునకలై ఉన్నారు. భారతీయ జనతా పార్టీలోనూ, కాంగ్రెస్ పార్టీలోనూ చాలా నిర్ణయాలు పెండింగ్‌లో పడినట్లు ఆ పార్టీల నేతలు చెబుతున్నారు. బీజేపీకి సంబంధించి కొన్ని రాష్ట్రాల అధ్యక్షులతో పాటు జాతీయ అధ్యక్షుడు, పార్టీ ఆఫీసుబేరర్ల నియామకం ఎప్పుడు జరుగుతుందో ఎవరూ చెప్పలేని పరిస్థితిలో ఉన్నారు. కాంగ్రెస్ విషయానికి వస్తే కర్ణాటకలో నామినేటెడ్ ఎమ్మెల్సీలకు అభ్యర్థుల ఎంపిక నుంచి రాష్ట్రాల్లో పార్టీని పటిష్ఠం చేసే కార్యక్రమం కూడా పెండింగ్‌లో పడ్డట్లు కనపడుతోంది. ఈ రెండు జాతీయ పార్టీల ప్రధాన కార్యాలయాల్లో నేతల కదలికలు పెద్దగా లేవు. ఇదిలావుంటే భారతదేశం అత్యంత వేగంగా అభివృద్ధి పథంలో సాగుతున్నదని నేతలు చేస్తున్న ప్రకటనలు ఒక ఉత్సాహాన్ని కలుగచేస్తున్నాయి. భారత్ త్వరలో ప్రపంచ మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తుందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ సైప్రస్‌లో వ్యాపారవేత్తలతో మాట్లాడుతూ ప్రకటించారు.

సరిగ్గా నెల రోజుల క్రితం భారతదేశం జపాన్‌ను అధిగమించి నాల్గవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించిందని నీతి ఆయోగ్ సీఈవో బీవీఆర్ సుబ్రహ్మణ్యం వెల్లడించారు. అమెరికా, చైనా, జర్మనీల తర్వాతి స్థానం భారత్‌దే అని ఆయన అన్నారు. మన దేశం నాల్గవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారితే అంతకంటే కావల్సింది ఏముంటుంది? నిజంగా 4,186.43 బిలియన్ డాలర్ల జపాన్ జీడీపీతో పోలిస్తే 4,187,03 బిలియన్ డాలర్ల జీడీపీని సాధించిన భారతదేశం ఘనతను కాదనలేము. మరో మూడేళ్లలో మూడవ అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి పూర్తిగా వికసిత్ భారత్‌గా భారత్ అవతరిస్తుందనే ప్రకటనలనూ కొట్టి పారేయలేము. గత 11 సంవత్సరాల్లో దేశంలో జరిగిన రహదారులు, రేవులు, విమానాశ్రయాల నిర్మాణం, డిజిటలీకరణ వంటి సాంకేతిక అభివృద్ధి, పెరుగుతున్న వినియోగదారుల సంఖ్య, ఉత్పాదక, సేవల రంగాల విస్తృతి కూడా చెప్పుకోదగ్గది. భారతదేశం అనేక రాష్ట్రాల సముదాయం కనుక మన దేశంలో అభివృద్ధి సమానంగా ఉండదు. రాష్ట్రాల రెవిన్యూ వసూళ్లు, స్వంత పన్నుల

## బీఆర్ఎస్ హయాంలోనే బనకచర్లకు క్లియరెన్స్ : ఎంపీ అర్వింద్

మొదటిపేజీ తరువాయి

బనకచర్ల వల్ల తెలంగాణ జరిగే నష్టం ఎంతో ఉత్తమ్ కు తెల్వదన్నారు. ఉత్తమ్..సగం కాంగ్రెస్..సగం బీఆర్ఎస్ అని ధ్వజమెత్తారు. ఉత్తమ్ పీసీసీ చీఫ్ గా ఉన్నప్పుడు కేసీఆర్ చెప్పిన వాళ్లకే టికెట్ ఇచ్చారని ఆరోపించారు. కాంగ్రెస్ బీజేపీపై బురద జల్లే ప్రయత్నం చేస్తోందని మండిపడ్డారు. స్థానిక సంస్థల ఎన్నికల కోసం నాటకాలాడుతున్నారని విమర్శించారు అర్వింద్.

ఆల్ పార్టీ ఎంపీల సమావేశంలో కూడా ఏమి ఉండదన్నారు. తెలంగాణలోని ఇరిగేషన్ ప్రాజెక్టులపై ఉత్తమ్ కు అవగాహన లేదన్నారు. ఎన్ని టీఎంసీలు అవసరం, ప్రాజెక్టుల వ్యయం ఎంత అనేది తెల్వదన్నారు. ఓ వైపు సీఎం రేవంత్ రెడ్డి డబ్బుల్లేవంటారని..ఒక్కొక్కరు ఒక్కో విధంగా మాట్లాడుతారని విమర్శించారు.

ఏపీ,తెలంగాణ మధ్య ముదురుతోన్న బనకచర్ల వివాదంపై తెలంగాణ ప్రభుత్వం ఆల్ పార్టీ ఎంపీలతో సమావేశం అయ్యింది. బనకచర్లపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇస్తున్నారు ఉత్తమ్. బీఆర్ఎస్, బీజేపీ,ఎంఐఎం,కాంగ్రెస్ నుంచి పలువురు రాజ్యసభ, లోక్ సభ ఎంపీలు హాజరయ్యారు.

# హైదరాబాద్‌లో గూగుల్ సేఫ్టీ సెంటర్

మొదటిపేజీ తరువాయి

ఉత్తమ పెట్టుబడులకు గమ్యస్థానంగా తెలంగాణ మారుతోందని ఈ సందర్భంగా అన్నారు.. 2035 నాటికి 1 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణ మారాలన్న లక్షయంతో ముందుకు వెళుతున్నామని అన్నారు. తెలంగాణ రైజింగ్‌లో భాగంగా కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా మారుస్తున్నాం అన్నారు. ఇక్కడి మహిళలు ధనిక పెట్టుబడిదారులకు పోటీదారులుగా మారుతున్నారు. ప్రభుత్వంలో నూతన ఆవిష్కరణలు, విధానాలు తీసుకొచ్చాం'అని రేవంత్‌రెడ్డి తెలిపారు. ఆసియా పసిఫిక్ ప్రాంతంలో గూగుల్ మొదటి సేఫ్టీ ఇంజనీరింగ్ సెంటర్ ను ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. ఇది ప్రపంచంలో ఐదవది మాత్రమే అని తెలిపారు. గూగుల్ ప్రారంభించినప్పటి నుంచి ప్రపంచం మారిపోయిందని.. నేడు మన జీవితాలు పూర్తిగా డిజిటల్‌గా మారాయన్నారు. గోప్యత, భద్రత గురించి నేడు ఆందోళన చెందుతున్నామని తెలిపారు. మన ఆర్థిక వ్యవస్థ, మన ప్రభుత్వం, మన జీవితాలు డిజిటల్‌గా మారాయి. డిజిటల్ సురక్షితంగా ఉంటే, మనం మరింత అభివృద్ధి చెందుతామని చెప్పుకొచ్చారు.

అధునాతన సైబర్ సెక్యూరిటీ, భద్రతా పరిష్కారాల కోసం గూగుల్ ఈ సైబర్ సెక్యూరిటీ హబ్‌ను ఉపయోగి స్తున్నందుకు గర్విస్తున్నట్లు తెలిపారు. ఇది నైపుణ్య అభివృద్ధిపై దృష్టి పెడుతుందన్నారు. ఉపాధిని సృష్టించడంతో పాటు దేశం సైబర్ భద్రతా సామర్థ్యాన్ని పెంచుతుందన్నారు. చెడు చేయవద్దన్నది గూగుల్ సంస్థ సిద్ధాంతమని.. ఈ విధానాన్ని తాను ఇష్టపడుతున్నట్లు తెలిపారు. గూగుల్‌లా, కాంగ్రెస్ ప్రభుత్వం కూడా మంచిని మాత్రమే చేస్తుందని నమ్ముతున్నానన్నారు. ఈ విధానం వల్ల ప్రయోజనాలు కొంత నెమ్మదిగా కనిపిస్తాయని.. అయితే మనం దీర్ఘకాలికంగా దృష్టిపెట్టి పనిచేయాలని సూచించారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న సంస్థలు ఉత్తమ పెట్టుబడికి అనుకూల రాష్ట్రం కోసం శోధిస్తే దానికి సమాధానం తెలంగాణ అని వస్తుందన్నారు. సెర్చ్‌లో మొదటి లింక్ హైదరాబాద్ వస్తుందని సీఎం రేవంత్ అన్నారు. దీనిని




తెలంగాణ రైజింగ్ అని పిలుస్తామని... 2035 నాటికి తెలంగాణను 1 ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థగా అభివృద్ధి చేయాలనుకుంటున్నట్లు చెప్పారు. 1 కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనుకుంటున్నట్లు తెలిపారు. గూగుల్ ఆఫీస్ పక్కన రెండున్నర ఎకరాల్లో స్వయం సహాయక సంఘాల మహిళల కోసం స్టాల్స్ ఏర్పాటు చేశామని.. రైతులను సంపన్నులుగా తయారు చేయడంతో పాటు సంతోషంగా ఉంచాలను కుంటున్నామని తెలిపారు. యువతలో నైపుణ్యాలు పెంచడంతో పాటు వారికి ఉపాధి కల్పించాలని అనుకుంటున్నట్లు చెప్పారు. అందుకు గూగుల్ మద్దతు కావాలని.. తెలంగాణ రైజింగ్‌కు బ్రాండ్ అంబాసిడర్లుగా కావాలని కోరుకుంటున్నామన్నారు. గూగుల్, హైదరాబాద్ పాత స్నేహితులన్నారు. 2007లో కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో గూగుల్ తన మొదటి కార్యాలయాన్ని ఇక్కడ ఏర్పాటు చేసిందని గుర్తుచేశారు. దాదాపు 7,000 మంది గూగుల్ ఉద్యోగులు నేడు హైదరాబాద్‌ను తమ ఇల్లుగా భావిస్తున్నా రన్నారు. విద్య, భద్రత, మ్యాప్‌లు, ట్రాఫిక్, స్టార్టప్‌లు, ఆరోగ్యం ఇలా అనేక రంగాలలో గూగుల్‌తో కలిసి పనిచేస్తున్నామన్నారు. గూగుల్ ఒక వినూత్న సంస్థ, తమది ఒక వినూత్న ప్రభుత్వమని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవల హైదరాబాద్ ట్రాఫిక్ నియంత్రణ కోసం ట్రాన్స్‌జెండర్‌లను నియమించినట్లు చెప్పుకొచ్చారు. గత ప్రభుత్వాలు ట్రాన్స్‌జెండర్స్‌ని నిర్లక్ష్యం చేశాయన్నారు. జీహెచ్‌ఎంసీ కూడా వివిధ పనుల కోసం ట్రాన్స్‌జెండర్‌లను నియమించుకుంటోందన్నారు. నాణ్యమైన విద్య తమ లక్ష్యమని.. ఇందుకోసం యంగ్ ఇండియా నైపుణ్య విశ్వవిద్యాలయం, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్‌ను తీసుకువస్తున్నామని తెలిపారు. తెలంగాణలో ప్రతీ సంవత్సరం 1.10 లక్షల ఇంజనీర్స్ కాలేజ్‌ల నుంచి వస్తున్నారని... చాలా మంది విద్యార్థులకు నైపుణ్యం ఉండడం లేదన్నారు. విద్యార్థుల్లో నైపుణ్యాల పెంపు కోసం ఆనంద్ మహీంద్రా నేతృత్వంలో యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నామన్నారు. పబ్లిక్, ప్రైవేట్ భాగస్వామ్యంలో యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నామన్నారు. అందరికీ ఆరోగ్యం తమ లక్ష్యమని స్పష్టం చేశారు. ఇవే తన ప్రధాన ఆవిష్కరణలన్నారు. 'గూగుల్ లాగానే, నా ప్రభుత్వంలో భాగస్వాములైన మహిళలు, యువత, రైతులు, పేదలు, మధ్యతరగతి, సీనియర్ సిటిజన్లు, పిల్లలకు ఉన్నతమైన జీవన ప్రమాణాలు కల్పించాలని కోరుకుంటున్నాను. మనం కలిసి గొప్ప ప్రమాణాలను సృష్టిద్దాం. హైదరాబాద్‌లో మీ కొత్త సేఫ్టీ ఇంజనీరింగ్ సెంటర్ ఏర్పాటు చేసినందుకు మరోసారి అభినందిస్తున్నాను. మేం గర్వపడేలా మీరు పనిచేస్తారని విశ్వసిస్తున్నాను' అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి శ్రీధర్ బాబు తదితరులు పాల్గొన్నారు. ఆసియా-పసిఫిక్ రీజియన్‌లో టోక్యో తర్వాత గూగుల్ మొదలుపెట్టిన రెండో సెంటర్ ఇది. ఇక ప్రపంచవ్యాప్తంగా చూస్తే ఇది ఐదవది కావడం గమనార్హం. గతేడాది ఆగస్టులో సీఎం రేవంత్ రెడ్డి అమెరికా పర్యటనలో గూగుల్ ప్రధాన కార్యాలయాన్ని సందర్శించి, హైదరాబాద్‌లో ఈ సెంటర్ ఏర్పాటు చేయాలని కంపెనీ ప్రతినిధులను కోరారు. ఈ విషయంలో ప్రత్యేక చొరవ తీసుకున్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత భద్రతా వ్యవస్థలు, ఆన్‌లైన్ సేఫ్టీ టూల్స్‌ను అభివృద్ధి చేయడంలో ఇది కీలకంగా పనిచేయనుంది. ప్రపంచ నిపుణులు, పరిశోధకులు ఇందులో భాగమవుతారు. ఈ కేంద్రం ద్వారా వేలాది ఉద్యోగ అవకాశాలు ప్రత్యక్షంగా, పరోక్షంగా రాష్ట్ర యువతకు లభించే అవకాశముంది. ఐటీ రంగంలో తెలంగాణ మరింత ముందుకు దూసుకుపోతుందన్నది ఈ అభివృద్ధి సంకేతం.

# మూడో రోజు..

### 4 ఎకరాల వరకు రైతు భరోసా నిధులు: మంత్రి తుమ్మల

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: రాష్ట్రంలో రైతుభరోసా పథకం కింద రైతుల బ్యాంకు ఖాతాల్లోకి పెట్టుబడి సాయం జమ కొనసాగుతోంది. మూడో రోజు ఇవాళ 4 ఎకరాల విస్తీర్ణం వరకు రైతుభరోసా నిధులు జమ కోసం ప్రభుత్వం మరో రూ.1,313.53 కోట్లు విడుదల చేసింది. మరో 21.89 లక్షల ఎకరాలకు సంబంధించి 6.33 లక్షల మంది రైతులు లబ్ధిపొందుతున్నారు. ఇప్పటి వరకు మొత్తం రూ.5215.26 కోట్లు రైతుభరోసా కోసం విడుదల చేసి 58.04 లక్షల మంది రైతులకు సాయం అందించినట్లైంది. 9 రోజుల్లో రూ.9 వేల కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేస్తానని సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీ మేరకు వరుసగా మూడో రోజు రైతుభరోసా నిధులు విడుదల చేసినట్లు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు. ఎకరాలతో సంబంధం లేకుండా సాగు యోగ్యమైన అన్ని భూములకు ఈ సహాయం అందిస్తామని స్పష్టం చేశారు. రైతుభరోసా విషయంలో భారాస నాయకులకు తమ ప్రభుత్వాన్ని ప్రశ్నించే నైతిక హక్కు లేదన్నారు.

"గతంలో భారాస ప్రభుత్వం ఒక సందర్భంలో మినహా వానాకాలం రైతుబంధు సహాయం ఎప్పుడూ సాగు కాలానికి ముందుగా ఇవ్వలేకపోయింది. ప్రతిసారి ఆలస్యంగా రైతుబంధు నిధులు రైతుల ఖాతాల్లోకి జమ చేసింది. రైతుభరోసా పథకం కింద ఎకరాకు రూ.5 వేల నుంచి రూ.6 వేలకు పెట్టుబడి సహాయం పెంచి రైతులకు అందజేస్తున్నాం. గత అసెంబ్లీ ఎన్నికలకు ముందే ఇవ్వాల్సిన యాసంగి సీజన్ సంబంధించిన రైతుబంధు నిధులు ఇవ్వకుండా గత ప్రభుత్వం వదిలేస్తే.. మేం అధికారంలోకి రాగానే ఆ నిధులు కూడా చెల్లించాం. రైతుల సంక్షేమం కోసం అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నర కాలంలోనే దాదాపు రూ.77,000 కోట్లు రైతు సంక్షేమం కోసం ఖర్చు పెట్టిన ఏకైక రాష్ట్రం తెలంగాణ. సీఎం ఇచ్చిన హామీ మేరకు వానాకాలం రైతుభరోసా నిధులు జమ చేస్తున్నాం. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేకున్నా 9 రోజుల్లో రైతుభరోసా సహాయం పూర్తి చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది. ఇప్పటికైనా భారాస నాయకులు ఆత్మ విమర్శ చేసుకుని ప్రభుత్వంపై విమర్శలు మానుకోవాలి. లేదంటే రైతాంగం ఎప్పటికీ క్షమించదు"అని మంత్రి తుమ్మల అన్నారు

# మామిడి, పొగాకు, కోకో పంటల

## మద్దతు ధరలపై సీఎం చంద్రబాబు సమీక్ష

మొదటిపేజీ తరువాయి

అమరావతి: పొగాకు, మామిడి తదితర పంట ఉత్పత్తులకు సంబంధించి నెలకొన్న ప్రత్యేక పరిస్థితుల దృష్ట్యా రైతులకు అండగా నిలవాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. పంట ఉత్పత్తులను వాణిజ్య కోణంలోనే చూడాలని, వీలైనంత మెరుగైన ధర వచ్చేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. హెచ్డీ బర్లీ పొగాకు కొనుగోళ్లలో వేగం పెంచాలని సీఎం ఆదేశించారు.

మామిడి, పొగాకు, కోకో పంటల మద్దతు ధరతో పాటు వివిధ అంశాలపై సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. మిగిలిన 53 మిలియన్ కేజీల హెచ్డీ బర్లీ పొగాకును త్వరగా కొనుగోలు చేయాలని ఆదేశించారు. ఇందులో 33 మిలియన్ కేజీల పొగాకును 24 కంపెనీల ద్వారా కొనుగోలు చేసేలా చర్యలు తీసుకున్నట్టు అధికారులు వివరించారు. మరో 20 మిలియన్ కేజీల పొగాకును ఏపీ మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలుకు ఏర్పాట్లు చేసినట్టు తెలిపారు.

పామ్ ఆయిల్‌పై సుంకం తగ్గింపు, మ్యాంగో పల్ప్‌పై జీఎస్టీని 12 శాతం నుంచి 5 శాతానికి తగ్గించే అంశంపై ఇప్పటికే కేంద్రంతో మాట్లాడానని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. దీనిపై అధికారులు సంబంధిత కేంద్ర ప్రభుత్వ శాఖలతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. మామిడి పంటకు సంబంధించి పంట ప్రణాళికపై రైతులకు ఎప్పటికప్పుడు అవగాహన కల్పించాలన్నారు. పండించిన పంటకు సరైన ధర దక్కాలంటే.. ఆ పంటకు మార్కెట్‌లో ఎలాంటి డిమాండ్ ఉందనే సమాచారం రైతులకు అందించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుతం మామిడికి కిలోకు 4 రూపాయల చొప్పున అదనంగా మద్దతు ధర ఇస్తున్నామని.. ప్రాసెసింగ్ యూనిట్లు 8 రూపాయలకి తగ్గకుండా కొనుగోలు చేసేలా చూడాలని అధికారులకు సూచించారు. రైతులకు నష్టం రాకుండా ప్రభుత్వం ఆదుకుంటుందని ముఖ్యమంత్రి తేల్చిచెప్పారు.

# ఫాస్టాగ్ వార్షిక పాస్..

మొదటిపేజీ తరువాయి



భారత రహదారి మౌలిక సదుపాయాల ప్రస్థానంలో దీన్నో గేమ్ ఛేంజర్‌గా ఆయన అభివర్ణించారు. ఈ మేరకు 'ఎక్స్'లో పోస్టు పెట్టారు. ఈ నిర్ణయంతో ఫాస్టాగ్ వార్షిక పాస్ తీసుకురావాలన్న ప్రయాణికుల దీర్ఘకాలిక డిమాండ్‌కు పరిష్కారం లభించినట్లవుతుందని పేర్కొన్నారు. టోల్ చెల్లింపులను సరళీకృతం చేస్తూ.. ప్రయాణ ఖర్చులను గణనీయంగా తగ్గించడం ద్వారా ప్రైవేటు వాహన యజమానులకు ఉపశమనం కలిగించేలా ఫాస్టాగ్ ఆధారిత వార్షిక పాస్‌లను అమలులోకి తీసుకొస్తున్నందుకు కేంద్రమంత్రి నితిన్ గడ్కరీకి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. రూ.3వేల వార్షిక పాస్‌తో వాహనదారులకు ఆర్థిక ఉపశమనం కలగడం మాత్రమే కాదు.. దేశ వ్యాప్తంగా సున్నితమైన, వేగవంతమైన, వివాద రహిత హైవే ప్రయాణం సాకారమవుతుందన్నారు. దీని ద్వారా టోల్ ఎ÷-లాజాల సమీపంలో నివసిస్తూ రెగ్యులర్‌గా ప్రయాణించే వారికి ప్రయోజనం కలుగుతుందని పేర్కొన్నారు. వారికి సమయంతో పాటు భారం కూడా తగ్గుతుంద న్నారు. ఈ నిర్ణయం నితిన్ గడ్కరీకి మోదీ సారథ్యంలోని ప్రజా పాలన పట్ల ఉన్న నిబద్ధతకు నిదర్శనమని పేర్కొన్నారు. ఫాస్టాగ్ ఆధారిత వార్షిక పాస్‌లను ఆగస్టు 15 నుంచి అందుబాటులోకి తీసుకురానున్నట్లు కేంద్ర రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ ప్రకటించిన విషయం తెలిసిందే. రూ.3 వేలు చెల్లించి ఈ పాస్ తీసుకోవాల్సి ఉంటుందని ఆయన 'ఎక్స్'లో చేసిన పోస్టును పవన్ రీట్వీట్ చేస్తూ పైవిధంగా స్పందించారు. అయితే కార్లు, జీపులు, వ్యాన్లు వంటి నాన్- కమర్షియల్ వాహనాలకు వర్తించేలా కేంద్రం ప్రకటించిన ఈ పాస్‌కు సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా తెలియరాలేదు. పలు నిబంధనలు ఉండే అవకాశముంది.

# బ్రహ్మోస్ ఏరోస్పేస్ విస్తరణ

మొదటిపేజీ తరువాయి

జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని బ్రహ్మోస్ ఏరోస్పేస్ ప్రతినిధి బృందం మర్యాదపూర్వకంగా కలిసింది. బ్రహ్మోస్ ఏరోస్పేస్ ఎండీ / సీఈవో డా, జైతీర్థ్ ఆర్. జోషి, బ్రహ్మోస్ హైదరాబాద్ ఎక్జిక్యూటివ్ డైరెక్టర్ సూరంపూడి సాంబశివ ప్రసాద్, డీఆర్‌డీఎల్ డైరెక్టర్ జీ.ఏ. శ్రీనివాస మూర్తి, తదితరులు సీఎంతో భేటీ అయ్యారు. దేశంలో పెట్టుబడులకు తెలంగాణ అనుకూల ప్రదేశమని చెప్పారు.బ్రహ్మోస్ ఏరోస్పేస్ విస్తరణకు తెలంగాణ, హైదరాబాద్‌ను ఎంచుకోవాలని, ప్రభుత్వం వైపు నుంచి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని స్పష్టం చేశారు. సీఎం వాదనలపై బ్రహ్మోస్ ఏరోస్పేస్ బృందం సానుకూలంగా స్పందించింది. ఈ భేటీలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పాల్గొన్నారు.

# భూ నిర్వాసితులకు అన్ని విధాలుగా ఆదుకుంటాం. ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్

**జన సముద్రం దేవరకొండ. జూన్ 19**
దేవరకొండ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏకేబిఆర్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు భూనిర్వాసితులకు, పెండ్లిపాకల ఓపెన్ కెనాల్ భూ నిర్వాసితులకు ప్రభుత్వం నుంచి మంజూరు అయిన నష్టపరిహారం చెక్కులను లబ్ధిదారులకు అధికారులతో కలిసి పంపిణీ చేసిన దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఏకేబిఆర్ ప్రాజెక్టు ఏఎంఆర్ ఏస్ఏల్బిసి కెనాల్ ద్వారా భూములు కోల్పోయిన రైతులకు ప్రభుత్వం నుంచి మంజూరు అయిన నష్టపరిహారం చెక్కులను అందజేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. గుడిపల్లి మండలంలోని చిలకమర్రి గ్రామానికి చెందిన రైతులు ఏ కె బి ఆ ర్ ప్రాజెక్టు కింద భూములు కోల్పోయిన 12మందికి గాను 68లక్షల రూపాయల విలువ గల నష్టపరిహారం చెక్కులను పంపిణీ చేయడం జరిగింది. అదేవిధంగా పిఏ పల్లి మండలంలోని బాలాజీ నగర్ గ్రామానికి చెందిన రైతులు ఏ ఎంఆర్ ఏ స్ ఏ ల్ బి సి కెనాల్ ద్వారా భూములు కోల్పోయిన 45 మందికి గాను 11.6 కోట్ల రూపాయల విలువ గల నష్టపరిహారం చెక్కులను



పంపిణీ చేయడం జరిగింది. ఈ ప్రాజెక్టు పూర్తి అయితే పిఏ పల్లి, గుడిపల్లి మండలం సస్యశ్యామలం అవుతాయని తెలిపారు.రైతుల కళ్లల్లో ఆనందం చూసేందుకే ఈ ప్రాజెక్టు చేపట్టామన్నారు. భవిష్యత్ తరాలకు ఈ ప్రాజెక్టు మార్గదర్శకంగా నిలుస్తుందని వెల్లడించారు. ౨- ప్రజలకు ఇచ్చిన ప్రతి మాటకు ప్రభుత్వం కట్టుబడి ఉందని,మీ ప్రతి కష్టాన్ని నా కష్టంగా భావించడం జరుగుతుందని,పది సంవత్సరాలు ఏ కె బి ఆ ర్ ప్రాజెక్టు,ఏ స్ ఏ ల్ బి సి కెనాల్ భూనిర్వాసితుల గురించి పట్టించుకోని బిఆర్ఎస్ నాయకులు పని పట్టుకుని మాపైన బురద జల్లే ప్రయత్నం చేయడం జరుగుతుందని, ప్రజలు వాళ్ళ మాటలపై అప్రమత్తంగా ఉండాలని,నన్ను ఈ స్థాయిలో నిలబెట్టిన ప్రతి ఒక్కరికీ రుణపడి ఉంటానని, మీ ప్రతి కష్టం ముందు నేను నిలబడి ఉంటానని,ఎవరికి ఎటువంటి అవసరం ఉన్న నన్ను నేరుగా కలవవచ్చని ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు తెలిపారు. చిలకమర్రి,బాలాజీ నగర్ గ్రామానికి చెందిన 57 కుటుంబాలకు ప్రభుత్వం నుండి మంజూరు అయినా పరిహారం చెక్కులను పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందని,పరిహారం అందని వారు ఎటువంటి బాధ పడాల్సిన అవసరం లేదనీ మిగిలిన వారికి కూడా త్వరలోనే పరిహారం అదే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవ రెడ్డి, నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా,పి ఏ సి ఏ స్ చైర్మన్ డాక్టర్ వేణుధర్ రెడ్డి,ఆ ర్ డి ఓ రమణా రెడ్డి,ఈ ఈ డివిజన్ కేతావత్ నెహ్రూ నాయక్,ఏ కె బి ఆ ర్ డివిజన్ -4 డి ఈ నాగయ్య, రమేష్,ఏ ఈ లు, ప్రజా ప్రతినిధులు,వివిధ అనుబంధ సంఘాల నాయకులు, మండల పార్టీ అధ్యక్షులు,మాజీ జడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ కో ఆప్షన్ సభ్యులు,యువజన కాంగ్రెస్ నాయకులు, ఏ న్ యు ఐయ్ నాయకులు, భూ నిర్వాసితులకు తదితరులు పాల్గొన్నారు.

# రైతు భరోసా నిధులు జమ

- **దేవస్థాన చైర్మన్ ఇంగిలే రామారావు**

**జనసముద్రం న్యూస్ జూన్ 19**

**ఇల్లంతకుంట**
మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం చైర్మన్ ఇంగిలే రామారావు ఒక ప్రకటనలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి దాదాపు మూడు రోజుల నుండి రైతు భరోసానిధులను రైతుల ఖాతాలలో ఎకరానికి 6000 చొప్పున జమ చేయడం జరిగిందని అన్నారు. సాగు చేసే ప్రతి ఎకరానికి రైతు భరోసా విడుదల చేశారన్నారు. వర్షాకాలం రైతు భరోసా నిధులు రైతుల ఖాతాలలో జమ కావడం వల్ల రైతుల కళ్ళలో ఆనందోత్సవాలు వెల్లివిరిశాయి అనీ ఎకరానికి 6000 చొప్పున జమ చేశారు



అన్నారు. 9 రోజులలో తొమ్మిది వేల కోట్లు అర్హులైన ప్రతి ఒక్క రైతు ఖాతాలలో జమ చేస్తారని అన్నారు. 70 లక్షల రైతన్నల చెంతకి నేరుగా వారు అకౌంట్లో జమ చేస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాదిన్నర వ్యవధిలో రైతుల సంక్షేమానికి రాష్ట్ర బడ్జెట్లో పెద్దపీట వేసింది అన్నారు. మన దేశంలో ఏ రాష్ట్రం ఇంత ఎక్కువ ఖర్చు చేసిన దాఖలాలు లేవు. వ్యవసాయానికి ఉచిత విద్యుత్తు ధాన్యం కొనుగోలు సన్నాలకు బోనస్ ,రైతు బీమా, పంట బీమా ఇస్తున్న ప్రభుత్వం మన కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. గత ప్రభుత్వం పంట బీమా నిర్వీర్యం చేసిందన్నారు. తెలంగాణ ప్రభుత్వం రైతులకు అందించే రైతు భరోసా పెట్టుబడి సహాయం పొందడానికి ఇంతవరకు దరఖాస్తు చేసుకొని రైతు సోదరులు దరఖాస్తు చేసుకోవాలని ఈ అవకాశం ఈనెల 20 వరకు ఉందని రైతులు వారి వెంట పట్టాదారు పాసుబుక్ ,ఆధార్ కార్డు, బ్యాంక్ పాస్ బుక్ జిరాక్స్ మొబైల్ నెంబర్ తో వ్యవసాయ శాఖ ఏవో ,ఏఈవో అందజేయాలన్నారు. గతంలో దరఖాస్తు చేసుకున్న రైతు భరోసా వస్తున్న రైతులు మళ్లీ దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదన్నారు.

# కళ్యాణ లక్ష్మి - షాదీ ముబారక్ మరియు సీఎం సహాయనిది చెక్కుల పంపిణీ కార్యక్రమంలో

- **ఎమ్మెల్యే డా.భూక్యా మురళీ నాయక్**

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జూన్ 18**
మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు మహబూబాబాద్ పట్టణం,మహబూబాబాద్ మండలల రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రముఖ సంక్షేమ పథకాలలో భాగంగా, కల్యాణలక్ష్మి - షాదీ ముబారక్ పథకం కింద మొత్తం 107మంది లబ్దిదారులకు రూ.1,082,412రూ, విలువైన చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం మరో 69 మంది లబ్దిదారులకు రూ. 21,17,00 రూ, విలువైన సీఎం సహాయనిది చెక్కులను ఎమ్మెల్యే డా భూక్యా మురళీ నాయక్ స్వయంగా అందజేశారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా మురళీ నాయక్




మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గారాబంగా అమలు చేస్తున్న కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు సామాజిక న్యాయానికి ప్రతీక అని పేర్కొన్నారు. పేద కుటుంబాల్లో పెళ్లిళ్ల సమయంలో ఆర్థిక భారాన్ని తగ్గించేందుకు ఈ పథకాలు ఎంతగానో ఉపయోగపడుతున్నాయన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నేతృత్వంలో ప్రతి వర్గానికి న్యాయం చేయాలనే ధ్యేయంతో అనేక సంక్షేమ పథకాలు రూపొందించి, విజయవంతంగా అమలు చేస్తున్నామని వెల్లడించారు.. ముఖ్యంగా మహిళల అభ్యున్నతికి, ఆర్థిక స్వావలంబనకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రతీ కుటుంబానికి వెలుగు చేకూర్చే విధంగా సంక్షేమ కార్యక్రమాలు కొనసాగుతాయని హామీ ఇచ్చారు. ప్రజలు ప్రభుత్వ పథకాలపై విశ్వాసం ఉంచి, పూర్తి సద్వినియోగం చేసుకోవాలన్నారు.. అందరం కలిసి కట్టుగా పని చేద్దాం పార్టీని బలోపేతం చేసుకుందాం... పార్టీకి సమర్థవంతమైన నాయకత్వం కావాలి. ప్రతీ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరాలి... ఈ కార్యక్రమంలో మండల అధికారులు, జిల్లా నాయకులు,మండల నాయకులు, పట్టణ నాయకులు,స్థానిక మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, లబ్దిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. చెక్కులు అందుకున్న లబ్దిదారులు ఆనందం వ్యక్తం చేస్తూ, ప్రభుత్వం తీసుకుంటున్న ప్రజోపయోగ చర్యలకు కృతజ్ఞతలు తెలిపారు..

# ఆగిపోయిన బ్రిడ్జి నిర్మాణ పనులు

- **ప్రత్యామ్నాయ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్న రైతులు ఆయా గ్రామాల ప్రజలు**

**జన సముద్రం న్యూస్ (జూన్ 19)**
కొత్తగూడ మండలంలోని ముస్మి గ్రామం నుండి దుర్గారం గ్రామానికి మరియు రైతుల పొలాలకువెళ్లే రోడ్డు మార్గంలో ఐ టి డి ఏ నిధులతో నిర్మించే బ్రిడ్జి నిర్మాణం పనులు ఆపడంతో ఖరీఫ్ సీజన్ మొదలై వ్యవసాయం చేసుకునే రైతుల భూములు వాగు అవతలి పక్కన ఉండటం వలన ఆ వాగు దాటి వెళ్లి వ్యవసాయం చేసుకునే రైతులకు తీవ్ర అంతరాయం కలుగుచున్నది ముష్మి. ముష్మి తండా( వాల్య తండా ) ముష్మి చిన్న తండా



రైతుల వ్యవసాయ సాగు భూములు ఎక్కువగా ఆ వాగు అవతల ఉండడం వల్ల సేద్యం చేసుకొనుటకు ట్రాక్టర్లు గాని నాగళ్ళు వాగులో చిక్కుకొని వెళ్లడానికి తీవ్ర ఇబ్బంది కలుగుచున్నది నిర్మాణ పనులు చేపట్టడంలో నిర్లక్ష్య ధోరణి అవలంబించడం వలన రైతన్నలకు అన్యాయం జరుగుతుందని నిర్మాణ పనులకు తీసిన మట్టి వాగుకు అడ్డంగా పోయడం వలన బురదమయమై మా పొలాలు మా చెలకలు దున్నడానికి వెళ్లే ట్రాక్టర్లు అందులో దిగబడి ఇబ్బందులు పడుతున్నామని రైతులు వాపోతున్నారు ఇప్పటికైనా బ్రిడ్జి నిర్మాణ పనులు చేపట్టే కాంట్రాక్టర్ స్పందించి డైవర్షన్ ఏర్పాట్లు చేయాలని కోరుతున్నారు పాల్గొన్న ఆయా గ్రామాల రైతులు పసునూరి రాజమల్లుబానోతు మోహన్ బానోతు నెహ్రూదారావత్ జామ్లా బానోత్ ఈరియా బానోతు రమేష్ రవి లూనావత్ రామ్ ధన్ మాలోత్ ఈ రియా భూక్య ఈరియా మహిళలు కొనారి లలిత మాలి పాల్గొని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు వెంటనే కాంట్రాక్టర్ స్పందించి డైవర్షన్ ఇవ్వకుంటే మండల కేంద్రంలో ధర్నా నిర్వహిస్తామని అంటున్నారు

# అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలి నాణ్యతలేని పనుల విషయంలో చర్యలు తీసుకోవాలి ఎమ్మెల్యే



**జగిత్యాల జూన్ 18 జన సముద్రం ప్రతినిధి జిల్లా స్టాఫర్**
జగిత్యాల పట్టణ 31 వ వార్డులో టియుయఫ్ఐడిసి నిధులు 20 లక్షలతో నూతనంగా వేసిన 280 మీటర్ల సీసీ రోడ్డు పనులను స్థానిక నాయకులతో కలిసి పరిశీలించిన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ఈ కార్యక్రమంలో నాయకులు గోలి శ్రీనివాస్,అడువాల లక్ష్మణ్, అబ్దుల్ ఖాదర్ ముజాహిద్,మీర్ ఖాజిం అలీ,సుల్తాన్ ఉద్దీన్ అహమ్మద్, చెట్పల్లి సుధాకర్,దుమాల రాజ్ కుమార్,ఫిరోజ్,జావేద్, నుమాన్, సల్మాన్, జుబేర్,గిరి, ప్రభాత్ సింగ్ ఠాగూర్,శరత్ రావు,రంగు మహేష్,ములసపు మహేష్,బిక్షపతి, ఏఈ శరన్, రవి శంకర్,క్రాంతి, మున్సిపల్ సిబ్బంది,మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# స.హ. చట్టం దరఖాస్తు పై ఇచ్చే సమాచారంలో ధ్రువీకరణ ఎక్కడ...?


Attested
Shaheen Sulthana
Cell: 9493265303

- **రాఘవపూర్ పంచాయతీ కార్యదర్శి తూముల రవి నిర్వాకం**

**జనసముద్రం న్యూస్ : జూన్ 18 (పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్)**
పెద్దపల్లి మండలంలోని రాఘవపూర్ గ్రామానికి చెందిన స.హ. చట్టం కార్యకర్త , సోషల్ వర్కర్ బొబ్బిలి సత్యనారాయణ తాను ఆర్టీఐ దరఖాస్తు ద్వారా కోరిన సమాచారంపై రాఘవపూర్ పంచాయతీ కార్యదర్శి తూముల రవి ఆర్టిఐ సెక్షన్ 2 జె2 ప్రకారం ఇచ్చే సమాచారంలో ధ్రువీకరణ లేకుండా పంచాయతీ కార్యదర్శిగా సంతకం మాత్రమే చేశారు అధికారి స్టాంప్ వేయకుండా సమాచారం పంపించారని బొబ్బిలి సత్యనారాయణ తెలియజేస్తూ ఒక ప్రభుత్వ అధికారి సమాచార హక్కు చట్టం పై ఇచ్చే సమాచారం లో నిర్లక్ష్యం వాయిస్తే ఎలా ? సమాచార హక్కు చట్టం పై పంచాయతీ కార్యదర్శి తూముల రవికి అవగాహన లేదా ? అంటూ బొబ్బిలి సత్యనారాయణ పంచాయతీ కార్యదర్శి పై అసహనాన్ని వ్యక్తం చేశారు.

# రైతులందరూ భూ భారతి ని సద్వినియోగం చేసుకోవాలి రూరల్ తహసీల్దార్

**జగిత్యాల జూన్ 18 జన సముద్రం ప్రతినిధి జిల్లా స్టాఫర్**
జగిత్యాల జిల్లా రూరల్ మండలం లోని నర్సింగాపూర్ గ్రామములో భూ భారతి గ్రామ రెవెన్యూ సదస్సు నర్సింగాపూర్ గ్రామములో భూసమస్యలు పాత రికార్డు లలో నమోదు అయి ఉండి డిజిటల్ పాసు బుక్ లో నమోదు లేకుండా ఉన్న వాటివి,సాదా బైనామా ద్వారా కొనుగోలు చేసిన వాటికి,గతంలో రిజిష్టర్ డాక్యుమెంటరీ ద్వారా కొనుగోలు చేసి మ్యుటేషన్ చేసుకోకుండా ఉన్న వాటిని పట్టాదారు పేరు,తండ్రి పేరు సవరణ,విస్తీర్ణం సవరణ మొదలగు సమస్యలపై అర్జీలు స్వీకరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో టీం లీడర్ తహసీల్దార్ శ్రీనివాస్,గిర్దావర్ లు భూమయ్య ,శ్యేముషోద్దీన్, సీనియర్ సహాయకులు గంగారాం,జూనియర్ సహాయకులు నిరంజన్, రాజేందర్, భాస్కర్, గంగరాజం, సుజాత, జయ,సల్మాన్,గ్రామ పంచాయతీ కార్యదర్శి,కారోబర్ శంకర్ తదితరులు ఫాల్గొన్నారు.






# సామూహిక అక్షరాభ్యాసం చేయించిన అంగన్వాడి టీచర్



జగిత్యాల కేంద్రంలోని తారక రామా నగర్ అంగన్వాడి సెంటర్ లో అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమంలో ముగింపు వేడుకల్లో భాగంగా ఈ సంవత్సరం నమోదైన కొత్త పిల్లలకు ఫ్రీస్కూల్ తల్లులకు సేలబస్ అవగాహన చేస్తూ సామూహిక అక్షరాభ్యాసం చేయించడం జరిగింది. ఇందులో అంగన్వాడి టీచర్ వనిత,ఆయమ్మ మౌనిక,పిల్లలు మరియు తల్లులు పాల్గొనడం జరిగింది.

# అతిసారంపై తల్లులకు అవగాహన కార్యక్రమం

**మహబూబాబాద్, జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జూన్.18**
మహబూబాబాద్, జిల్లా స్థానిక పట్టణ ఆరోగ్య కేంద్రం లో ఏర్పాటు చేసిన తల్లుల సమావేశానికి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్బంగా



వైద్యాధికారి మాట్లాడుతూ రానున్న వర్షాకాలంలో అతిసార వ్యాధి ప్రబలకుండా ఉండేందుకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఉప కేంద్రాల ద్వారా ప్రత్యేక అవగాహన కార్యక్రమాలను చేపడుతున్నామని పేర్కొన్నారు. ప్రజలు పరిశుభ్రమైన తాగునీరు మాత్రమే తాగాలని, వేడి వేడి ఆహార పదార్థాలను మాత్రమే భుజించాలని, పిల్లలకు సరియైన శుభ్రత ను పాటించడం వంటివి, మలవిసర్జన తదుపరి ఆహారం తీసుకోవడానికి ముందు ఇంటిలోని పెంపుడు జంతువులను ముట్టినప్పుడు చేతులను శుభ్ర పరుచుకోవడం ముఖ్యమని తెలిపారు.అతిసార లక్షణాలు కనబడిన పక్షంలో తక్షణమే దగ్గరలోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలను సంప్రదించి ఉచిత వైద్యం పొందాలని సూచించారు. అలాగే ఓఆర్ఎస్ తో పాటు జింక్ మాత్రలను వినియోగించడం ద్వారా డీహైడ్రేషన్ నుంచి తప్పించుకోవచ్చని ఆయన తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమంల లో క్షేత్ర స్థాయి హెల్త్ సిబ్బంది ప్రతీ గడప గడపకు వెళ్ళి ప్రజలకు సూచనలు అందజేస్తారని జిల్లా ప్రజలు సహకరించి ఈ ఆరోగ్య కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ సుధీర్ రెడ్డి, ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ లక్ష్మీనారాయణ, స్థానిక వైద్యాధికారి డాక్టర్ మౌనిక, డిప్యూటీ డెమో కొప్పు ప్రసాద్, హెల్త్ ఎడ్యుకేటర్ కె.వి రాజు, యం పి యాచ్ ఈ ఓ శ్రీనివాస్, సీసీ అనిల్ కుమార్, రాజేందర్, సూపర్వైజర్ పుష్పలీల, ఆరోగ్య కార్యకర్తలు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# పట్టుదలతో విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి

- విద్య, ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలి
- జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ ఏ.రవీందర్ రెడ్డి,

**మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి జన సముద్రం న్యూస్ జూన్ 18**

మహబూబాబాద్ జిల్లా, డిఎన్టిపిఎస్ రాజ్ మాన్సింగ్ తండా పెద్దవంగర మండల్, ఎంపీపీ ఎస్ హజారియా తండా మహబూబాబాద్ మండల్ పాఠశాలను 12 సంవత్సరాల తర్వాత జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ రవీందర్ రెడ్డి, ప్రోత్సాహంతో పునః ప్రారంభం చేయబడింది ఇట్టి కార్యక్రమం జరిగింది. జిల్లా పౌర సంబంధం శాఖ అధికారి రాజేంద్రప్రసాద్,



తెలంగాణ సాంస్కృతిక సారథి కళాజాత బృందంతో మండల విద్యాధికారి బుద్ధారం శ్రీనివాస్, పెద్దవంగర మండలం కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు మరి స్పెషలాఫీసర్ కళాధర్, అదే విధంగా జిల్లా అకాడమీ మానిటరింగ్ ఆఫీసర్ చంద్రశేఖర్ ఆజాద్, మహబూబాబాద్ మండలం ఎంయుఎస్ వెంకటేశ్వర్లు, ఏసీజీ మరియు కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు మందుల శ్రీరాములు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పంచాయతీ సెక్రటరీలు అంగన్వాడి వారు ప్రజా ప్రతినిధులు తల్లిదండ్రులు అందరి సమక్షంలో అద్వితీయ రీతిలో ప్రారంభించబడ్డాయి. అదేవిధంగా పిఎం శ్రీఅవతాపురం పాఠశాలను సందర్శించి 10వ తరగతి విద్యార్థులకు ఇప్పటినుండే పబ్లిక్ పరీక్షలు ఏ విధంగా సన్నద్ధం కావాలో ఏ రకమైన ప్రణాళికతో ముందుకు వెళ్లాలి లిటిల్ టీచర్ లిటిల్ లీడర్ కాన్సెప్ట్ ఏ విధంగా ఇంప్లిమెంట్ చేయాలో పాఠశాలకు తప్పనిసరిగా రోజు హాజరైతే ఏ రకమైన అనుకూల ఫలితాలు విద్యార్థులకు అభ్యసనలు లభిస్తాయి ఈ విద్యా సంవత్సరం ముగిసే లోపు విద్యార్థులు రాసే పరీక్షల ద్వారా వారి యొక్క ప్రజెంటేషన్ స్కిల్స్ అదేవిధంగా హ్యాండ్ రైటింగ్ అన్నింటిలో మార్పులు వచ్చి పరీక్షల పట్ల భయం పోయి పబ్లిక్ ఎగ్జామినేషన్స్ బాగా రాస్తారని ప్రోత్సహించడం జరిగింది,

# సమాజంలో బక్కచిక్కిన పేదోడి గుండె చప్పుడుకు ప్రతిరూపం బీజేపీ జెండా

- బిజెపి మేడ్చల్ నియోజకవర్గ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి

**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (జూన్.19) జనసముద్రం న్యూస్**

మేడ్చల్ నియోజకవర్గం జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో సోమవారం రోజున పేద వర్గాల ఇళ్ల నిర్మాణాల కూల్చివేతపై సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ కాప్రా మండల రెవెన్యూ అధికారులు హుటాహుటిన శత్రుదేశాలపై శత్రుఘ్నులను ప్రయోగించిన విధంగా బుల్డోజర్లతో విద్యాంగులు (వికలాంగులు) బక్కచిక్కిన పేదోళ్ళ ఇళ్లను కూల్చడం దుర్మార్గం అని అన్నారు.నిస్సహాయుల మీద గూడు కోసం నిరంతరం శ్రమించే పేదల మీద రాబందు చర్యలు చేపట్టే అధికారాలు అదే జవహర్ నగర్ లోని సర్వే నంబర్లు 476 మరియు 501 లోని మొత్తం ఏడు ఎకరాలకు పైచిలుకు ప్రభుత్వ స్థలాన్ని గత పాలక వర్గంలోని





పెద్దలు కబ్జాలు విలాస కార్యకలాపాలకు నిర్మించిన స్విమ్మింగ్ పూల్ వంటి నిర్మాణాలను కూల్చే దమ్ము మాత్రం లేదని,తప్పు జరుగుతున్నపుడు అలసత్వం మొద్దు నిద్రను ప్రదర్శించి నోటరీ మరియు అన్ని రకాల అనుమతులు ఇచ్చే సమయంలో ఎందుకు ఆపే ప్రయత్నం చెయ్యరని,పెదలను మోసం చేస్తూ వారికి ప్రభుత్వ స్థలాలను అంటగట్టి కోట్లకు పడగలెత్తిన అధికార పార్టీల్లో కొనసాగే భూ భకాసురలను ముందే కట్టడి ఎందుకు చేయరని ప్రశ్నించారు.తమ చేతిలో ఉన్న బ్రహ్మాస్త్రం వంటి రెవెన్యూ రికవరి వంటి చట్టాల అమలుకు దైర్యం లేదా...?అక్రమార్కుల ఆస్తులను ఎందుకు జప్తు చేయాలని అన్నారు.ఈ విధంగా మొద్దు నిద్రను ప్రదర్శించే మున్సిపల్ శాఖపై రెండు రోజుల క్రితమే రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం మొట్టికాయలు వేసిందని,జవహర్ నగర్ కూల్చివేతలపై అధికారులను ప్రశ్నిస్తే ఒక్కొక్కరు ఒక్కొక్క పొంతనలేని సమాధానం,దాటవేత వైఖరిని ప్రదర్శించారు.కొత్తగా నిర్మాణాలు చేసిన వాటిని మాత్రమే కూచివేస్తున్నట్టు చెప్పిన అధికారులు 20 సంవత్సరాలుగా నిర్మానుష్య ప్రదేశంగా ఉన్న ప్రాంతంలో నివాసం ఏర్పరుచుకున్న వాటిని కూల్చి వేయడం హేయనీయం అని,బాధ్యతాయుత పదవుల్లో నిష్పక్షపాతంగా ఉండాల్సిన వారు గుడ్డెద్దు చేనులో పడ్డట్టు అధికారాన్ని చెలాయిస్తే తప్పక న్యాయస్థానాల బోనులో నిలబెట్టి కడిగేసే ప్రయత్నం చేస్తామన్నారు.

# దళిత మహిళలపై దాడికి పాల్పడిన వ్యక్తులను అరెస్టు చేయాలి

- ఎంఎస్ పీ,ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు తూరుగంటి అంజయ్య మాదిగ

**కామేపల్లి, జనసముద్రం జూన్ 18:**

కామేపల్లి మండల పరిధిలోని పింజరమడుగు గ్రామంలో దళిత మహిళలపై దాడులకు పాల్పడి కులం పేరుతో దూషించిన దోషులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించాలని ఎంఎస్ పీ ఎమ్మార్పీఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు తూరుగంటి అంజయ్య మాదిగ డిమాండ్ చేశారు. మండల పరిధిలోని పింజరమడుగు గ్రామంలో దాడిలో గాయపడిన చిప్పలపల్లి శ్రీనివాసరావు, ఆనంద్, లతో పాటు దాడిలో



గాయపడిన మహిళలను బుధవారం ఎమ్మార్పీఎస్ జిల్లా సంఘం ఆధ్వర్యంలో పరామర్శించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ. అధికార పార్టీ నాయకులు దౌర్జన్యంతో దళితులపై దాడులు చేయటం సరైన విధానం కాదని అన్నారు. మరోసారి దళితులపై దాడి చేయాలంటే భయపడే విధంగా పోలీస్ అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అధికార పార్టీ నాయకుల దాడిలో చిప్పలపల్లి శ్రీనివాసరావు తీవ్రంగా గాయపడ్డాడని ఆయన ఫిర్యాదు మేరకు దాడికి పాల్పడిన వ్యక్తులపై కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.పోలీస్ అధికారులు తక్షణమే విచారణ చేపట్టి దోషులను అరెస్టు చేయాలని,లేనియెడల ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో దశల వారీగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కామేపల్లి మండల అధ్యక్షులు పాటిబండ్ల ప్రసాద్, సీనియర్ నాయకులు పగిడిపల్లి ప్రభాకర్, మామిడాల మోహన్ రావు, ఆదూరి ప్రసాద్, కాపా ప్రసాద్ మాదిగ సింగరేణి మండలం నాయకులు, ఆదెర్ల రాములు, ఉపేందర్, అంజయ్య, నాగేంద్ర బాబు, శ్రీనివాస్,పాలెమదు, నాయకులు, కార్యకర్తలు బాధితులు తదితరులు.

# నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని ఎదగాలి

**జగిత్యాల జూన్ 18 జన సముద్రం ప్రతినిధి జిల్లా స్టాఫర్**

జగిత్యాల జిల్లా కేంద్రంలోని వాల్మీకి ఆవాసం సేవా భారతి ద్వారా నిర్వహిస్తున్న ఉచిత కంప్యూటర్ శిక్షణ కేంద్రంలో రెండవ బ్యాచ్ శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థులు మారుతున్న కాలానికి అనుగుణంగా నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుపుచ్చుకొని జీవితంలో ఉన్నత స్థానం సాధించాలని ఆర్ఎస్ఎస్ జిల్లా సంఘచాలక్, ఐఎంఏ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆకుతోట శ్రీనివాసరెడ్డి అన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా యశస్వి ఎంటర్ప్రైజెస్ అధినేత కోటగిరి శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ రంగు గోపాల్ హాజరుకాగా ప్రధాన వక్తగా డాక్టర్ ఆకుతోట శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి



మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్ సేవా విభాగం సేవా భారతి ద్వారా దేశవ్యాప్తంగా 1,70,000 సేవా కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు. వాల్మీకి ఆవాసం ద్వారా ఉచిత ట్యూషన్ సెంటర్లు, బాల సంస్కార కేంద్రాలు, కుట్టు శిక్షణ కేంద్రం తో పాటు ఉచిత కంప్యూటర్ శిక్షణను అందించడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరికి ఉద్యోగాలు కల్పించడం ఏ ప్రభుత్వం వల్ల కూడా సాధ్యం కాదని యువత తమ నైపుణ్యాలను పెంచుకొని స్వయం ఉపాధి కోసం ప్రయత్నించాలన్నారు. మనదేశంలో నైపుణ్యం గల యువత ఎంతో మంది ఉన్నారని వారు తమ స్టార్టప్ ల ద్వారా వందలాది మందికి ఉపాధి కల్పిస్తున్నారని తెలిపారు. కంప్యూటర్ దశ దాటి ప్రస్తుతం ఏఐ (ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్) యుగం నడుస్తుందని ఆ దిశగా యువత తమ నైపుణ్యాలకు మరింత పదును పెట్టి జీవితము లో ఎదగాలని సూచించారు. వాల్మీకి ఆవాసం ద్వారా నిర్వహిస్తున్న ఉచిత కంప్యూటర్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి ఆవాస ప్రధాన కార్యదర్శి నందెల్లి మదన్మోహన్ రావు, కమిటీ సభ్యులు అశోక్ రావు,బెజ్జంకి సంపూర్ణ చారి, ఎలగందుల కైలాసం, గౌరిశెట్టి హరీష్, శిక్షణ కేంద్రం ఇంచార్జ్ సత్యం, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగా ఏర్పాటైన విఆర్ ఫుడ్ స్టాల్ ప్రారంభించిన తుంగతుర్తి రవి

**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (జూన్.18) జనసముద్రం న్యూస్**

పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బుద్ధానగర్ 40 ఫీట్ రోడ్,సాయిబాబా గుడి సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన విఆర్ ఫుడ్ స్టాల్ ను యాజమాన్య సభ్యులు శేఖర్ మరియు విష్ణు ల ఆహ్వానం మేరకు కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక యువత ఆత్మనిర్భరతతో ముందుకు వచ్చి వ్యాపారావకాశాలు సృష్టించుకోవడం అభినందనీయం అని తెలిపారు.దఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రంగన్న గౌడ్, పలువురు కాంగ్రెస్ నాయకులు, స్నేహితులు మరియు స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





# రైతులందరు భూసార పరీక్షలు చేయించుకొని అందుకు అనుగుణంగా రసాయనిక ఎరువులు వాడాలి.

**మహబూబాబాద్, జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జూన్.18**

మహబూబాబాద్, జిల్లా రైతు సోదరులందరు విత్తనాలు భూమిలో విత్తుకోవటానికి ముందు భూసార పరీక్షను మూడు సంవత్సరాలకు ఒకసారి పరీక్ష చేయించుకోవాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి విజయ నిర్మల నేడు ఒక ప్రకటనలో తెలిపారు. భూసారానికి అనుగుణంగా రసాయనిక ఎరువులను వాడుకోవాలని మరీ ముఖ్యంగా రైతు భూమిలోని మొదట మట్టిని వర్షపు నీటిని కొట్టుకపోకుండా వరాలను సరి చేసుకోవాలని, దీనివల్ల తొలకరి వర్షం కురిసే నాటికీ భూమి అధికంగా నీటిని నిలుపుకునే సామర్థ్యాన్ని పెంచుకుంటుందన్నారు. పంటను బట్టి రైతులు లోతు దుక్కులు దున్నుకోవాలని దీనివలన భూమిలోని క్యాపాలు, లారాలు బయటకు వచ్చి ఎండకు చనిపోవడం జరుగుతుందని, కొన్నిపురుగులను మరియు లారాలను పక్షులు తింటాయి. ఈ విధంగా సహజసిద్ధంగా పురుగులను అరికట్టవచ్చును. పైగా పురుగుమందుల వాడకాన్ని తగ్గించి వాతావరణాన్ని పురుగుమందుల కాలుష్యం నుండి కాపాడవచ్చును. పచ్చిరొట్టె ఎరువులను పూత దశలో కలియుగ ఉండడం వల్ల భూమిని అదనంగా సేంద్రియ ఎరువులను అందించవచ్చు. సేంద్రియ ఎరువుల వాడకం వల్ల భూసారం పెరుగుతుంది మరియు భూమి భూమిలోని చవుడు శాతాన్నితగ్గించవచ్చు ఉప్పునీళ్లను కూడా సాగులోకి తేవొచ్చును. సేంద్రియ ఎరువుల వాడకం వల్ల రసాయనిక ఎరువులను తగ్గించవచ్చు ఈ విధముగా వరుసగా వరుసగా మూడు సంవత్సరాలు జీలుగా పంటను గాని జనుము పంటను గాని సాగు చేసి భూమిలో పూత దశలో కలియదున్నడంవల్ల భూమికి సేంద్రియ కారకం అందుతుంది. భూమిలో పంటకు మేలు చేసే సూక్ష్మజీవులు అభివృద్ధి చెందుతాయి. అదనంగా 10 నుంచి 15 కిలోల నత్రజని ఎరువులు భూమికి అందుతాయి. మరియు కొద్దీ మోతాదులో భాసరం అందుతాయన్నారు.

# ఎమ్మెల్యే పదవికి అనర్హుడు కౌశిక్ రెడ్డి..ప్రణవ్..

- ఎమ్మెల్యే పదవి అడ్డుపెట్టుకొని అరాచకాలు.
- బీఆర్ఎస్ నేతలు ఫ్రస్టేషన్ కు గురవుతున్నారు.
- స్కాంలు బీఆర్ఎస్ చేస్తే,స్కీంలు ప్రవేశపెట్టి ప్రజాదరణ పొందుతున్నాము.
- ప్రజా సంక్షేమమే మా ప్రభుత్వ విధానం.



**జనసముద్రం న్యూస్ జూన్ 19 జమ్మికుంట**

గెలిచిన 15 నెలల్లో కౌశిక్ రెడ్డి అనేక బెదిరింపులు,అరాచకాలు,అక్రమాలు చేసి హుజురాబాద్ పరువుతీస్తున్నాడనీ హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ తీవ్ర స్థాయిలో కౌశిక్ రెడ్డిపై మండిపడ్డారు.బుధవారం రోజున జమ్మికుంట పట్టణంలోని కొత్తపల్లిలో గల శ్రీభక్తఆంజనేయ స్వామి 33వ వార్షికోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా స్వాగతం పలికారు.అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ తప్పు చేసాడు కాబట్టే కౌశిక్ రెడ్డి భయపడి ముందస్తు బెయిల్ కు పోయాడని,గతంలో సన్నిహితంగా ఉన్న గ్రానైట్ వ్యాపారి కుటుంబ సభ్యులు ఏకంగా ఎమ్మెల్యేపై కేసు పెట్టడం అంటే కౌశిక్ రెడ్డి ఏ విధంగా అరాచకం చేశాడో అర్థం అవుతుందని అన్నారు.ఎన్నికల్లో గెలిపించికపోతే చస్త అని సెంటిమెంట్ తో గెలిచి ఇప్పుడు కేసు కొట్టివేయమని కోర్టుకు ఎక్కారని,న్యాయస్థానాలు ఎన్నిసార్లు మొట్టికాయలు వేసిన కౌశిక్ రెడ్డికి బుద్ధిరావడం లేదని ఆగ్రహం వ్యక్తం చేసారు.ఇలాంటివి ఇప్పటికైనా మానుకోవాలని అన్నారు...

**కౌశిక్ రెడ్డి పిచ్చి బీఆర్ఎస్ నాయకులకు పట్టింది..**

బీఆర్ఎస్ నాయకురాలు కవిత చెప్పినట్లుగా పార్టీలో దయ్యాలు ఉన్నాయని ఆ దయ్యంలో కౌశిక్ రెడ్డి మొదటి వరసలో ఉంటారని,కౌశిక్ రెడ్డి పిచ్చి బీఆర్ఎస్ నాయకులకు పట్టిందనీ అందుకనే ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేసారు.కేటిఆర్ ఇంతకుముందు కొంచెం పద్ధతిగా మాట్లాడేవారని ఇప్పుడు కౌశిక్ రెడ్డి వెనక ఉండడం వల్ల ఆ పిచ్చి కేటీఆర్ కు పట్టినట్లుందని అని అన్నారు.సీఎం రేవంత్ రెడ్డి పై ఇంకోసారి ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే చూస్తూ ఊరుకోబోమనీ హెచ్చరించారు.ప్రజా సంక్షేమమే మా ప్రభుత్వ విధానమని,గడిచిన పదిహేను నెలల్లో మా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టామని గత బీఆర్ ఎస్ ప్రభుత్వ హయంలో కాళేశ్వరం అవినీతి,ఫోన్ ట్యాపింగ్,కార్ రేసింగ్లో అవినీతి,గొర్ల స్కాంలాంటి అవినీతిలో కూరుకుపోయారని అన్నారు.

**దళారులను నమ్మకండి,అర్హులందరికీ దళిత బంధు అందజేస్తాం..**

దళిత బంధు విషయంలో లబ్ధిదారులెవరు దళారులను నమ్మిమోసపోవద్దని,గతంలో ఓట్ల కోసం మిమ్మల్ని వాడుకున్నారని ఓట్లు లేకపోయినా నా హుజురాబాద్ ప్రజల దళితుల కోసం ప్రభుత్వంతో మాట్లాడి దళితబంధు నిధుల విడుదలకు కృషి చేశామని అన్నారు.స్వచ్ఛందంగా అధికారులకు మీ పత్రాలు సమర్పించి నిధులు పొందాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జమ్మికుంట మండల స్థాయి నాయకులు,సీనియర్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు

# పర్మిషన్ లేని బోగస్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ ను వెంటనే మూసివేయాలి

- లేనియెడల దశలవారీగా ఆందోళన కార్యక్రమాలు చేపడతాం
- బోడ రమేష్ నాయక్
- లంబాడి హక్కుల పోరాట సమితి
- జిల్లా అధ్యక్షుడు మహబూబాబాద్



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జూన్ 18**

మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలో గూటకపు ఢిల్లీ పబ్లిక్ స్కూల్ ను మూసివేయాలని నిరసన కార్యక్రమం చేపట్టారు ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు బోడ రమేష్ నాయక్ మాట్లాడుతూ కొంతమంది భూకబ్జాదారులు గిరిజన లంబాడి కుటుంబాలకు చెందిన భూములను కబ్జా చేసుకుని అందులో ఎటువంటి పర్మిషన్లు లేకుండా ఢిల్లీ పబ్లిక్ స్కూల్ పేరును వాడుకొని మానుకోట గిరిజన జిల్లాలో బూటకపు ఢిల్లీ పబ్లిక్ స్కూల్ ను నడిపిస్తున్నారు బూటకము ఢిల్లీ పబ్లిక్ స్కూల్ సంబంధించి జాతీయ ఎస్టీ కమిషన్ లో కేసు పెండింగ్లో ఉందన్నారు అదేవిధంగా మహబూబాబాద్ జిల్లా డీఈవో సంబంధిత ఢిల్లీ పబ్లిక్ స్కూల్ యాజమాన్యం కు సోకాజ్ నోటీసులు కూడా జారీ చేశారు అయినా కూడా అవేవీ పట్టనట్టుగా బోగస్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ యాజమాన్యం వారు పాఠశాలను నడిపిస్తున్నారు ఈ కేసు జాతీయ ఎస్టీ కమిషన్ లో పెండింగ్లో ఉండి మరియు వివాదంలో ఉన్నటువంటి భూములలో ఎటువంటి నిర్మాణాలు చేపట్టకూడదు అదేవిధంగా బూటకపు ఢిల్లీ పబ్లిక్ స్కూల్ మూసివేయాలని అన్నారు ఈ శాంతియుత పోరాటాన్ని నిరంతరం కొనసాగిస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో భూక్య శ్రీను భూక్య రవీందర్ నాయక్ కే లోతు హరినాయక్ మల్సూర్ నాయక్ రవి నాయక్ బాలాజీ నాయక్ బిక్షం నాయక్ మహేశ్వరి మహేశ్వరి అనూష రూప్లి తారాబాయి పద్మ కల్పన శాంతి బుజ్జి శారద తదితరులు పాల్గొన్నారు

## పల్నాడు జిల్లా పర్యటన పేరుతో జగన్ రెడ్డి అలజడి సృష్టించడానికి ప్రయత్నం చేస్తున్నారు..

- కుట్ర రాజకీయం..విద్వేష రాజకీయమే ..జగన్ రెడ్డి రాజకీయ నైజం... యాగంటి మల్లికార్జున రావు (మాచర్ల మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్)




**జనసముద్రంన్యూస్, మాచర్ల, జూన్ 18**
క్రిమినల్స్, చరిత్ర హీనులకు మద్దతు ప్రకటించే నేత జగన్ - జగన్ లో రాజకీయ ఉన్మాదం కనిపిస్తోంది శవ రాజకీయాలు చేస్తున్నది ఎవరో ప్రజలకు తెలుసు బెట్టింగులో డబ్బులు పోగొట్టుకుని నాగమల్లేశ్వరరావు గడ్డి మందుతాగి ఆత్మహత్య చేసుకున్నాడు గత ప్రభుత్వ హయాంలో చనిపోతే ఇప్పుడు పరామర్శలు ఎందుకు మేం ప్రజాహితం కోరుతాం.. జగన్ చావుకు సంబరాలతో వెళ్తాడు... జగన్ స్వార్థ రాజకీయానికి ఓ నిండు ప్రాణం బలైంది. గాయపడిన వెంటనే ఆస్పత్రికి తీసుకెళ్తే సింగయ్య ప్రాణం నిలబడేది - జగన్ కాన్వాయ్ వాహనం ఓ వృద్ధుడిని ఢీకొంటే కనీసం ఆపరా? - జగన్రెడ్డి వి మోసపూరిత పరామర్శలు, మోసపూరిత వాగ్దానాలు - ఖాళీ అవుతున్న పార్టీని కాపాడుకునేందుకు జగన్ వి నాటకాలు అన్నారు.నాగమల్లేశ్వరరావు చనిపోయిన ఏడాది తర్వాత రాజకీయ పరామర్శ చేపట్టడమేంటి? 175/175 సీట్లు వస్తాయని బెట్టింగులు ఆడించాడు.. వందల మంది వైసీపీ కార్యకర్తలని పొట్టన పెట్టుకున్నాడు. అతనే చంపేసి, తన హయాంలో జరిగిన బెట్టింగ్ అత్యహత్యలకు, ఇప్పుడు ఓదార్పు మొదలు పెట్టాడు తప్పుడు సర్వే ఫలితాలు విడుదల చేయించి ఆశలు వదిలేసుకున్న వైసీపీ క్యాడర్ ను రెచ్చగొట్టి నిండా జగన్ మోహన్ రెడ్డి ముంచేశాడని యాగంటి మల్లిఖార్జునరావు వెల్లడించారు... పల్నాడు ప్రజలు ఓడించి గుణపాఠం చెప్పినా మాజీ ముఖ్యమంత్రి జగన్ రెడ్డి లో మార్పు లేదు..ఏ ముఖం పెట్టుకొని పల్నాడు జిల్లాలో జగన్ అడుగు పెడతారు.. అభివృద్ధి వైపు దూసుకెళ్తూ ప్రశాంతతమైన వాతావరణంలో రాష్ట్రం ఉంది.. అది చూసి జగన్ తట్టుకోలేకపోతున్నారు..అభివృద్ధి చెందుతున్న పల్నాడు ప్రాంతంలో వైసీపీ విషరాజకీయాలకు శ్రీకారం చుట్టింది.. వైసిపి చర్యలను, ఆ పార్టీ నేతలు తీరును పల్నాడు ప్రజల అసహ్యించుకుంటున్నారు..జగన్ నోటి వెంట వచ్చేవి అన్ని అసత్యాలు, అబద్దాలు తప్ప మరొకటి కాదు.. కూటమి ప్రభుత్వ పాలనలో ప్రజలందరూ చాలా సంతోషంగా ఉన్నారు.. సీఎం చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు వెళ్తుంది.. ప్రభుత్వం ప్రజలకు చేస్తున్న మంచి పనులు చూసి జగన్ ఓర్చుకోలేకపోతున్నారు. చంద్రబాబుకు వస్తున్న ఆదరణను జగన్ తట్టుకోలేక.. తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు.. గత ఎన్నికల్లోనే వైసిపి రాజకీయంగా పతనమైంది..

**ఉనికి కోసమే జగన్ ఆరాటం..**
జగన్ మోహన్ రెడ్డి వల్ల చనిపోయిన నాగమల్లేశ్వరరావు కుటుంబ అప్పులు మొత్తం తీర్చాలని యాగంటి కోరారు.. జగన్ రెడ్డి పర్యటన వలన ఇద్దరు ప్రాణాలు బలి తీసుకున్నారని, జగన్ రెడ్డి ఆ చనిపోయిన వ్యక్తుల కుటుంబాలను పరామర్శించి ఒక్కొక్కరికి కోటి రూపాయలు నష్టపరిహారం అందించాలని మల్లిఖార్జునరావు డిమాండ్ చేశారు.

# రుణాలు సకాలంలో చెల్లించాలి

- ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్ మేనేజర్లు మనోహర్ నాగేశ్వరావు



**జనసముద్రం అన్నమయ్య జిల్లా వీరబల్లి మండలం జూన్ 18**
రుణాలు సక్రమంగా చెల్లించాలని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ సీనియర్ మేనేజర్లు మనోహర్,నాగేశ్వరరావు లు కోరారు. మండల వెలుగు మహిళా సమాఖ్యలో జరిగిన వీరబల్లి గ్రామ సమాఖ్య 2 కార్యవర్గ సమావేశంలో వారు మాట్లాడుతూ తీసుకొన్న ఋణాలతో జీవనోపాధులను ఏర్పాటు చేసుకోవడం వల్ల సంఘాల ఋణాలతో పాటు యూనిట్లను బట్టి వ్యక్తిగత రుణాలు మంజూరు చేయడం జరుగుతుందన్నారు.సభ్యులు వ్యక్తిగత బ్యాంక్ ఖాతాలకు ఆధార్,మొబైల్ నంబర్లతో లింక్ చేసుకోవడం తప్పనిసరి అన్నారు.సంఘాల సీనియారిటీని బట్టి 20 లక్షల రూపాయలు రుణాలు ఇస్తున్నామన్నారు.ఏపియం మాట్లాడుతూ సభ్యులందరు బయో మెట్రిక్ మరియు ఎఫ్. ఆర్.ఎస్. పూర్తి చేసుకోన్నప్పుడే ప్రభుత్వం అందించే రాయితీలకు అర్హత ఉంటుందన్నారు. గ్రామీణ బ్యాంకులన్నీ ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ గా ఏర్పడిన తర్వాతా వడ్డీలు తగ్గించడం జరిగిందన్నారు. అదనపు చార్జీల ను తగ్గించడం, రుణాలు బయో మెట్రిక్ విధానం ద్వారా సులభతరమయ్యాయన్నారు. ఈ కార్యక్రమంలో సీసీ నాగేంద్ర, సమాఖ్య అధ్యక్షురాలు గులాబ్ జాన్, కోశాధికారి రమణమ్మ, విఓఏ కవిత, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## మదనపల్లి రియల్టర్ గంగాధర్ హత్య కేసు మిస్టరీని చేధించిన పోలీసులు

- భార్యే భర్తను హతమార్చినట్లు నిర్ధారణ
- హత్య కేసులో నలుగురి నిందితులకు వైద్య పరీక్షలు



**జనసముద్రం న్యూస్, మదనపల్లి, జూన్ 19:-**
అన్నమయ్య జిల్లా, మదనపల్లి లో సంచలనం రేకెత్తించిన రియల్టర్ గంగాధర్ హత్య కేసు మిస్టరీని పోలీసులు ఛేదించారు. కేసులో ప్రధాన ముద్దాయిగా గంగాధర్ భార్య వనిత ఉందని పోలీసుల అనుమానం నిజమైంది. ఆమెను పోలీసులు సోమవారం అదుపు లోకి తీసుకొని తమదైన స్టైల్లో విచారించగా హత్య కేసు చిక్కు ముడి గుట్టును భార్య వనితనే విప్పింది. వనిత తన ప్రియుడు కొరియర్ బాయ్ రెడ్డి రామ్, ఆటో డ్రైవర్ మహేష్, ఓ మహిళా డాక్టర్ తో పథకం ప్రకారం మత్తు ఇచ్చి ఆపై నిద్రలోకి జారుకున్న గంగాధర్ ను బండరాయితో తలపై మోదీ కిరాతకంగా హత్య చేశారు. ఘటన అనంతరం తాలూకా సిఐ కళా వెంకటరమణ, ఎస్సై చంద్రమోహన్ డిఎస్పీ మహేంద్ర ఆదేశాలతో కేసు నమోదుచేసి రెండు బృందాలుగా ఏర్పడి నిందితులను ఎట్టకేలకు పట్టుకున్నారు. విచారణలో విసిపోయే వాస్తవాలు బయట పెట్టడంతో పై నలుగురిని పట్టుకున్న పోలీసులు, అరెస్టుకు రంగం సిద్ధం చేశారు. జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు ఎదుట హాజరపరిచి అరెస్టు వివరాలను వెల్లడించనున్నారు. ఈ క్రమంలో నే తాలూకా పోలీసులు నిందితులకు బుధవారం మధ్యాహ్నం వైద్య పరీక్షలు నిర్వహించారు. మదనపల్లి పట్టణం, బసినికొండలోని రామతులసమ్మ కళ్యాణ మండపం సమీపంలో కాపురం ఉంటున్న రియల్టర్ గంగాధర్ (38) ఆదివారం అర్ధరాత్రి దారుణ హత్యకు గురైన సంగతి పాఠ కులకు తెలిసిందే. గంగాధర్ ను గుర్తుతెలియని ఆరు మంది ఇంట్లోకి చొరబడి భార్య వనిత నోరు అనగబట్టి, ఆమె కళ్ళ ముందే అతి కిరాతకంగా హత్య చేశారని మొదట పోలీసులను, ప్రజలను సినిమా తరహాలో నమ్మబలికించింది. అయితే ఈ హత్య వెనుక భార్య హస్తం ఉందన్న కోణంలో పోలీసులు లోతుగా దర్యాప్తు చేపట్టి హత్య కేసు మిస్టరీని ఛేదించారు. కట్టుకున్న భర్తను భార్య వనితనే పథకం ప్రకారం తన ప్రియుడు, మరికొందరితో కలిసి నిద్రపోతుండగా పడకలోనే ఫినిష్ చేయించింది. ఈ హత్యను కేవలం అక్రమ సంబంధాలు, ఆర్థిక గొడవల కారణంగా భార్య పిల్లల్ని భర్త గంగాధర్ పట్టించుకోవడం లేదనే వనిత తన భర్తను ప్రియుడు రెడ్డిరామ్, మహేష్, డాక్టర్ తో కలసి మత్తు మాత్రలు ఇచ్చి ఆపై హత్య చేసినట్లు సమాచారం. కాగా పట్టుబడిన నిందితులు గంగాధర్ భార్య వనిత, కొరియర్ బాయ్ రెడ్డి రామ్, ఆటో డ్రైవర్ మహేష్, డాక్టర్ లకు ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిలో వైద్య పరీక్షలు నిర్వహించారు. హత్య కేసులో నిందితులను జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు నేతృత్వంలో రాయచోటిలో అరెస్టు చూపించనున్నారు.

# జి. సి. సి.ఆఫీస్ చింతూరు లో పనిచేస్తున్న గిరిజ నేతరులనువెంటనే తొలగించాలి.

- తుర్రం అశోక్ కుమార్ దొర మాజీ బి. జె. పి. గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షులు డిమాండ్



**జిల్లా ఇంచార్జి జన సముద్రం న్యూస్ తేది జూన్ 19**
అల్లూరి జిల్లా-చింతూరు డివిజన్లో, ఎందరో గిరిజలు నిరుద్యోగ స్థితిలో బ్రతుకు తెరువు లేక ఆర్థికంగా వెనుక బడి ఉన్నారు జీవన విధానం లో ఉపాధి కోసము ఎదురు చూస్తూ ఉన్నారు, 1/70చట్టం లో ఉన్న. ప్రాంతంలో గిరిజనులకు అన్యాయం జరు గుతుంది. గిరిజన సహకార సంస్థ లో ఉద్యోగాలు గిరిజనులకే కేటాయించాలి. డీఈవో పోస్ట్ డ్రైవర్ పోస్ట్ వరకు గిరిజనులనే నియమించాలి. గిరిజన సహకార సంస్థలో పనిచేస్తున్నటువంటి గిరిజ నేతర లు ఆదివాసీలపై. పెత్తా నం చెలా యిస్తున్నారు.ఇది మంచిది కాదు. ఆదివాసీల కోసం కేటాయించిన గిరిజన సహకార సంస్థలో వారి స్థానంలో గిరిజన నేతరులు విధులు నిర్వహించుకుంటూ పెత్తనం చెలా యించటం తగదు అని హెచ్చరించారు అశోక్ తుర్రం.చింతూరు జిసిసి నందు ముగ్గురు గిరిజన నేతర లు పనిచేస్తున్నారు. డిఈ వో గా పురాల శెట్టి. దుర్గాప్రసాద్ డ్రైవర్ గా ముత్యాలదుర్గా రావు బి. సి. మరొక డ్రైవర్ అబ్దుల్ రోషన్, చింతూరు జిసిసి ఆఫీస్ లో పనిచేస్తున్నగిరిజన నేతరులను తొలగించాలని గిరిజన సహకార సంస్థ లో గిరిజనులకేఉద్యోగాలు కేటాయించాలని. ఈ విషయం లో జి. సి. సి. రాష్ట్ర చైర్మన్ కిడారి శ్రావణ్. సంబంధించిన మంత్రి నాదెండ్ల మనోహర్, జి. సి. సి. ఉన్నత అధి కారి.( డి ఎమ్.)జిల్లా, కలెక్టర్, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి, సంధ్య రాణి పట్టించు కొని. గిరిజన సహకార సంస్థలో ఆదివాసీలకు ఉపాధి కల్పించాలని. చింతూరు జిసిసి లో ముగ్గురు గిరిజన నేతరు లు పనిచేస్తున్నారు వెంటనే తొలగించి. డీఈవోగా డ్రైవర్లుగా ఆదివాసులతో భర్తీ చేయాలని బిజెపి నాయకులు తుర్రం అశోక్ కుమార్ దొర పత్రిక ప్రకటన ద్వారా పేర్కొన్నారు.

# తల్లికి వందనం పథకం అమలు చేయటంతో మాచర్లలో పాలాభిషేకం.



**జనసముద్రంన్యూస్, జూన్ 19, మాచర్ల.**
పల్నాడు జిల్లా మాచర్ల పట్టణం లోని చెన్న కేశవ కాలనీ 5వవార్డు లో తల్లికి వందనం పథకం పొందిన లబ్ధి దారులు మాచర్ల నియోజక వర్గ శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ కి,ఆంధ్ర ప్రదేశ్ విద్యా శాఖ మంత్రి వర్యులు నారా లోకేష్ కి, మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి కి హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు. 82 బూత్ ఇంఛార్జ్ నర్రా రాముడు ఆధ్వర్యంలో చెన్న కేశవ కాలనీ 5వ వార్డు తల్లికి వందనం లబ్ధి దారులు, టిడిపి నాయకులు,కార్యకర్తలు సిఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మాచర్ల పట్టణ టిడిపి అధ్యక్షులు కొమెర దుర్గారావు పాల్గొన్నారు. అలాగే వార్డు లోని టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆదాయం



**జూన్ 18 ద్వారకాతిరుమల జన సముద్రం**
ఏలూరు జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకా తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి హుండీల ఆదాయాన్ని ఆలయ అధికారులు బుధవారం లెక్కించారు ఈ సందర్భంగా ఆలయ ఈవో ఎన్ వి ఎస్ ఎన్ మూర్తి మాట్లాడుతూ శ్రీవారి హుండీలో 28 రోజులకు గాను రూ 3,68,88,156/నగదు 317గ్రాముల బంగారం వెండి 7 కేజీల 877శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి కానుకలుగా వచ్చాయన్నారు అలాగే పాత 500 నోట్లు 22 పాత 1000 నోట్లు 12 2000 నోట్లు 13 పలు విదేశీ కరెన్సీలు వచ్చాయి అని ఈవో తెలిపారు

## భీమవరం గేట్ వద్ద పాటించని వన్-వే రూల్స్



**జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి.జూన్.19.**
అత్యవసర అంబులెన్స్ కి కూడా దారి ఇవ్వకుండా కమ్మేసిన వాహనదారులు.. గుడివాడ పట్టణం అభివృద్ధిలో భాగం ఫ్లైఓవర్ నిర్మాణం జరుగుతున్న క్రమంలో పెద్ద కాలవ నుండి గుడివాడ బస్టాండ్ వైపు వన్ వే ను ఏర్పాటు చేయడం జరిగింది. కొందరు వాహనదారులు ట్రాఫిక్ రూల్స్ ను తుంగలో తొక్కి వన్ వే లో వచ్చేస్తున్నాడు దీనితో ట్రాఫిక్ స్తంభించిపోయి అంబులెన్స్ కూడా దారి లేకుండా పోయింది. ట్రాఫిక్ అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని వాహనదారులు కోరుకుంటున్నారు.

## మదనపల్లెలో రోడ్డు ప్రమాదం ఒకరు స్పాట్ డెడ్



**జనసముద్రం న్యూస్, మదనపల్లి, జూన్ 18:-**
జూన్ 18 వతేది ఉదయం 1 గంటలకు మదనపల్లి లోని చంద్రా కాలనీ లో జరిగిన రోడ్డు ప్రమాదంలో స్కూటరిస్టు మృతి చెందగా మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. బుధవారం అర్ధరాత్రి మదనపల్లెలో జరిగిన ఘటనపై పోలీసుల కథనం ప్రకారం .సీటీఎంకు చెందిన మహేష్, తన భార్య ప్రమీలతో నీరుగట్టుపల్లె రింగు రోడ్డులో జరుగుతున్న బంధువుల పెళ్ళికి వచ్చారు. రిసెప్షన్ అయ్యాక ఇద్దరూ సీటీఎం వెళుతుండగా, చంద్రకాలనీవద్ద రోడ్డు దాటుతున్న తంబళ్లపల్లె మండలం, చెరువుముందర మేకలవారిపల్లె ఆదిరెడ్డి(48)ని ఢీకొని మహేష్ అక్కడకిఅక్కడే మృతి చెందాడు.

## తల్లికి వందనం డబ్బు అడగడానికి వెళ్లిన వారిపై వెల్ఫేర్ అసిస్టెంట్ దాడి



- గాయపడ్డ బాధితులను ప్రభుత్వాసుపత్రికి తరలించిన 108 సిబ్బంది

**జనసముద్రం న్యూస్, మదనపల్లి( బి కొత్తకోట ) జూన్ 19:-**
తల్లికి వందనం అడిగిన వారిపై వెల్ఫేర్ అసిస్టెంట్ దాడి చేసి తీవ్రంగా గాయపరిచాడు. బుధవారం అన్నమయ్య జిల్లా తంబళ్లపల్లి నియోజకవర్గం లోని, బి.కొత్తకోట మండలం, గుమ్మసముద్రం గ్రామంలో చోటు చేసుకున్న ఘటనపై బాధితులు తెలిపిన వివరాలు. ఒడిగిలవారిపల్లికి చెందిన నాగభూషణం, అనురాధ, శంకరప్ప తదితరులు గుమ్మసముద్రం లోని సచివాలయానికి తల్లికి వందనం డబ్బు పడిందా.. లేదా..? అని అడగడానికి వెళ్లారు. డబ్బు పడిందా లేదా అని మాట్లాడడంతో ఆగ్రహించిన సచివాలయం వెల్ఫేర్ అసిస్టెంట్ బాబా ఫక్రుద్దీన్ దాడి చేసి ముగ్గురిని గాయపరిచాడు. గాయపడ్డ వారిలో ఒడిగిలవారి పల్లెకు చెందిన నాగభూషణం, అనురాధ, శంకరప్ప ఉన్నారు. బాధితులను బి కొత్తకోట 108 సిబ్బంది వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## వార్షిక టోల్ పాస్ ను ప్రకటించిన కేంద్ర ప్రభుత్వం




**జనసముద్రంన్యూస్, జూన్ 19**
రూ.3,000/- ధరతో సంవత్సరం పొడవునా జాతీయ రహదారుల మీదుగా ప్రయాణించడానికి వీలుగా వార్షిక టోల్ పాస్ ను కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టింది. ఈ పాస్టాగ్ ఆధారిత పాస్ వచ్చే ఆగస్టు 15 నుండి అమల్లోకి రానుందని కేంద్ర రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ ప్రకటించారు.

## సర్వాంగ సుందరంగా చంద్ర కుంట తండా కి గ్రావెల్ రోడ్డు.



**జనసముద్రం న్యూస్ దుర్గి (బ్యూరో) జూన్ 19.**
తెలుగుదేశం పార్టీ ఫ్లోర్ లీడర్ నరసరావుపేట ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు నిర్వహిస్తున్న కార్యక్రమంలో భాగంగా నేడు మాచర్ల నియోజకవర్గం లోని దుర్గి మండల పరిధిలోని ముటుకూరు గ్రామం నుండి చంద్ర కుంట తండా వరకు గతంలో సరైన రోడ్ కనెక్టివిటీ లేక నాడు ప్రజలు రైతులు ఇబ్బందులు గురి అయ్యారు. స్థానికులు ఈ విషయాన్ని నియోజకవర్గ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి దృష్టికి తీసుకెళ్లగా వారు నరసరావుపేట ఎంపీ దృష్టికి తీసుకుని వెళ్లారు. ఎంపీ నిర్వహిస్తున్న గ్రామాలలోని పొలాలు డొంకల అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా నేడు నియోజకవర్గ పరిధిలోని దుర్గి మండలంలోని ముటుకూరు గ్రామం నుండి చంద్ర కుంట తండా వరకు సుమారు 6 కి. మీ మేర గ్రావెల్ రోడ్డు ను సర్వాంగ సుందరంగా అభివృద్ధి చేశారు. దీనితో రెండు గ్రామాల మధ్య కనెక్టివిటీ పెరిగింది. దీనితో గ్రామ ప్రజలు కర్షకులు హర్షం వ్యక్తం చేశారు.

# గిట్టుబాటు ధర లేక అప్పులపాలయ్యారు

- తక్షణం ప్రభుత్వం నష్టపరిహారం ప్రకటించాలని డిమాండ్!
- బాధిత కుటుంబాల పరామర్శ!
- ఇరువురు రైతుల మరణాలు ప్రభుత్వ హత్యలే : మాజీ మంత్రి విడదల రజిని





**జనసముద్రంన్యూస్, జూన్ 19**
పల్నాడు జిల్లా చిలకలూరిపేట నియోజకవర్గంలో ఇరువురు రైతుల మరణాలు ప్రభుత్వ హత్యలేనని మాజీమంత్రి విడదల రజిని ఆరోపించారు. నాదెండ్ల మండలానికి చెందిన రైతులు నాశ్యం ఆదినారాయణ (45), శిరిబో యిన గోపాలరావు (43) పురుగుల మందు సేవించి బలవన్మరణానికి పాల్పడ్డారు. మంగళవారం చిలకలూరిపేట ఏరియా ప్రభుత్వాసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం ఇరువురు రైతుల మృతదేహాలు తీసుకువచ్చా రు. రైతుల మృతదేహాలకు మాజీ మంత్రి రజినీ నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. పండించిన పంటలకు గిట్టుబాటు ధర లభించక, పం టలు అమ్ముకోలేని దుస్థితిలో ఇరువురు రైతులు ఆత్మ హత్యకు పాల్పడటం ఎంతో బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. మండల కేంద్రానికి చెందిన ఆదినారాయణ ఇదే మండలంలోని తూబాడుకు చెందిన గోపాలరావు వ్యవసాయాన్నే నమ్ముకొని జీవిస్తున్నారని తెలిపారు. ఈ ఏడాది వారు పండించిన మిర్చి, పత్తి, పొగాకు పంటలకు గిట్టుబాటు ధరలు లేక ఆర్థికంగా నష్టపోయి, అప్పులపాలై చివరకు బలవన్మరణానికి పాల్పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వ అసమర్థతవల్లే జరిగిన మరణాలని ధ్వజమె త్తారు. ఏడాది కాలంలో ఏ ఒక్క పంటకు కనీసం గిట్టుబాటు ధర కల్పించడంలో ప్రభుత్వం విఫలమైం దని విమర్శించారు. రైతులు పండించినగిట్టుబాటు ధరల కోసం రోడ్డెక్కినా ప్రభుత్వం ఏ మాత్రం స్పందించలేదని ఆరోపించారు. ఇటీవల మాజీ ముఖ్యమంత్రి వై. ఎస్. జగన్మోహన్ రెడ్డి గుంటూరు మిర్చియార్డు, పొదిలి పొగాకు వేలం కేం ద్రాలను సందర్శించి రైతుల గోడుపై కూటమి ప్రభు త్వాన్ని నిలదీశారన్నారు. గిట్టుబాటు ధర కల్పించక పోతే రైతులతో కలసి ఉద్యమిస్తామని హెచ్చరించిన విషయాన్ని గుర్తు చేశారు. రైతులను ఆదుకుంటున్నామంటూ మాయమాటలు చెప్పి, తర్వాత పట్టించుకోకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం గా వ్యవహరించటం వల్లే నేడు నాదెండ్ల మండలంలో ఇద్దరు రైతులు ఆత్మహత్యలకు పాల్పడ్డారని పేర్కొ న్నారు. వారు పండించిన పంటలకు గిట్టుబాటుకల్పించి ఉంటే, వారు ఈరోజు ఇలా ప్రాణాలు కోల్పో వాల్సి వచ్చేదాని ప్రశ్నించారు. మృతి చెందిన రైతు కుటుంబాలకు ప్రభుత్వం తక్షణం ఎక్స్ గ్రేషియా ప్రక టించాలని డిమాండ్ చేశారు. వై.ఎస్. జగన్ ప్రభుత్వ హయాంలో రైతులు ఆత్మహత్యలు చేసుకోకుండా, వారి పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించటం, పం టలు నష్టపోయే సమయంలో తక్షణం పరిహారం చెల్లించటం, పెట్టుబడి సాయాన్ని అందించటం ద్వారా వడ్డీ వ్యాపారుల బారిన పడకుండా చర్యలు తీసుకున్నారని గుర్తు చేశారు. రైతు భరోసా కేంద్రా లను ఏర్పాటు చేసి విత్తనం నుంచి విక్రయం దాకా రైతులకు అండగా నిలబడ్డారని, ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేసి ఆదుకున్నారని ఆమె వెల్లడించారు.

# శవాలతో రాజకీయ పునాది రాళ్ళు..!

- నీది ఒక బ్రతుకేనా జగన్ ..?
- మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఫైర్..!



**జనసముద్రంన్యూస్, జూన్ 19, మాచర్ల**
శవాలతో రాజకీయ పునాది రాళ్ళు వేసుకున్న నీచుడు జగన్ రెడ్డి అని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఫైర్ అయ్యారు. సత్తెనపల్లి నియోజకవర్గం, రెంటపాళ్ల గ్రామంలో జగన్ పర్యటనపై బుధవారం జూలకంటి ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశ రాజకీయాల్లో జగన్ రెడ్డిలాంటి సైకో రాజకీయవేత్త మరొక ఉండరని మండిపడ్డారు. గత ఏడాది జగన్ మోసపూరిత మాటలు నమ్మి.., ఎన్నికల్లో వైసీపీ గెలుస్తోందని కోట్లలో బెట్టింగ్ కాసి, అప్పులై, ఆత్మహత్య చేసుకున్న నాయకుడు నాగమల్లేశ్వరరావు కుటుంబాన్ని ఇప్పుడు పరామర్శించడమేమిటని ప్రశ్నించారు. సోషల్ మీడియా ప్రచార పిచ్చితో కన్నుమిన్ను కానక కారుతో గుద్ది దళితుడిని పొట్టనపెట్టుకున్నారని అవేదన వ్యక్తం చేశారు. మానసిన దౌర్భాగ్యుడు కోటలో ఉన్నా.., పేట లో ఉన్నా.. శవం రాజకీయం మాత్రం కామన్ ఎజెండా అని ఎద్దేవా చేశాడు. పల్నాడు ప్రజలకు ఏం చేశావని.., ప్రజలకు నీ సిగ్గులేని మొహం చూపించాడానికి వచ్చావని విమర్శించారు. ప్యాలెస్ నుంచి కాలకేయుడు కాలుబయటపెడితే చాలు.. పచ్చని చెట్లుతో పాటు ప్రజలకు సైతం ప్రమాదమేనని ఆరోపించారు. ఇప్పటికైనా మీ కారు టైర్ కింద నలిగిపోయిన దళిత వృద్ధుడు సింగయ్య కుటుంబానికి క్షమాపణ చెప్పి.., శవ రాజకీయాలు మానుకోవాలని జగన్ పల్నాడు పర్యటనను ఉద్దేశించి ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి హితవు పలికారు.

# వెలుగొండ ప్రాజెక్టుతోనే పశ్చిమ ప్రాంతానికి సాగు నీరు

- తీగలేరుతోనే సస్యశ్యామలం
- రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెవివి ప్రసాద్



**జనసముద్రం న్యూస్- జూన్ 19,పుల్లలచెరువు :**
పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టుతోనే పశ్చిమ ప్రాంతానికి సాగు నీరు అందుతుందని, ప్రభుత్వం తీగలేరు కాలువకు నిధులు మంజూరు చేసి ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెవివి ప్రసాద్ అన్నారు. బుధవారం పుల్లలు చెరువు మండలంలోని చాపలమడుగు గ్రామంలోని తీరలేరు కాలువ కోసం పోస్ట్ కార్డుల ఉద్యమం చేపట్టారు. ఈ సందర్భంగా కెవివి ప్రసాద్ మాట్లాడుతూ ప్రకాశం జిల్లా మెట్ట ప్రాంతంలో చాలా దయనీయమైన పరిస్థితుల్లో రైతాంగం వ్యవసాయం చేస్తున్నారన్నారు. కనీసం పశు వులకు కూడా సాగునీరు సక్రమంగా అందే పరిస్థితి లేదన్నారు. పది పదిహేను సంవత్సరాల నుండి పెంచినటువంటి బత్తాయి నెమ్మ తదితర ఉద్యాన పంటలు ఎప్పుడు మాడిపోతాయో తెలియనటువంటి పరిస్థితి ఏర్పడిందన్నారు. వందలాదిమంది ఈ ప్రాంత ప్రజలు వలసలు నిత్య కృత్యంగా మారాయి. ఈ ప్రాంతంలో గతంలో మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచినటువంటి కమ్యూనిస్టు పార్టీ నాయకులు పూల సుబ్బయ్య గారి నేతృత్వాన కమ్యూనిస్టు పార్టీ పెద్ద ఎత్తున ఉద్యమాలు చేసిందన్నారు. ఈ ప్రాంతానికి వెలుగొండ ప్రాజెక్టు ద్వారా శ్రీశైలం నుంచి నీరు వస్తే ఈ ప్రాంతం సస్యశ్యామలం అవుతుందన్నారు. కరువు బారిన పడిన ప్రజలను ఆదుకునే మార్గం వెలుగొండ ప్రాజెక్టు ఒక్కటేనని ఆనాడు అసెంబ్లీలో పెద్ద ఎత్తున ఆందోళన చేశారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మార్కాపురం పర్యటనలో వెలుగొండ ప్రాజెక్టు శంకుస్థాపన చేసింది నేనే, ఈ ప్రాజెక్టును కూడా నేనే పూర్తి చేస్తానని చెప్పారు. ఎప్పటికీ పూర్తి చేస్తారో సమాధానం లేదు. ఈ ప్రాంతం కరువు సీమగా మారిపోయింది అన్నారు. రాజకీయ నాయకులు ఓట్ల కోసం ప్రజలను మభ్యపెడుతున్నారే తప్ప అభివృద్ధి చేయడం లేదని అన్నారు. జగన్మోహన్ రెడ్డి ఐదు సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉన్న ప్రాజెక్టు ఒక అడుగు కూడా ముందుకు వెళ్లలేదని అన్నారు. ఎర్రనపాలెం మండలం వీరాయిపాలెం దగ్గర నిలిచిపోయిన తీగలేరు కాలువను ప్రారంభించి పొలలచెరువు మండలం వరకు పొడిగించాలని అన్నారు. వ్యవసాయం చేయాలంటే మన ప్రాంతంలో ప్రతిరోజు జనసేన గండంగా మారిందని అన్నారు. నిమ్మ, బత్తాయి వగైరా పంటలు పూర్తిగా ఎండిపోయాయి అన్నారు. భూగర్భ జలాలు పడిపోయి వేయి అడుగులేసిన నీళ్లు పడటం లేదన్నారు. పంటను వదులుకోలేక ఒక్కొక్క రైతు మూడు నుంచి ఐదు బోర్లు వేసిన నీళ్లు పడటం లేదు అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తీగ తీగలేరు ప్రాజెక్టుపై దృష్టి పెట్టాలని అన్నారు. గత టిడిపి ప్రభుత్వంలో సర్వే నిర్వహించారని, ఇప్పుడు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని అన్నారు. యర్రగొండపాలెం ఇంచార్జి ఎరీక్షన్ బాబు తీగలపై సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లాలని ఆయన కోరారు. తీగలేరు కాలువ వస్తే ఈ ప్రాంతంలో రైతులతో పాటు తాగునీరు సమస్యకు పరిష్కార మార్గం ఉంటుందన్నారు. పులచెరువు మండలంలోని అన్ని చెరువులకు అనుసంధానం చేయాలని అన్నారు. కరువు కాటకాల నుండి విముక్తి చెందే విధంగా పాలకులు పనిచేయాలని అన్నారు. పోస్ట్ కార్డుల ఉద్యమంలో రైతులతో పాటు మహిళలు అధిక సంఖ్యలో మద్దతు పలుకుతున్నారని అన్నారు. తీగలేరు కాలువకు 2017లో సర్వే పూర్తి అయినా ఇంతవరకు పనులు ప్రారంభించలేదన్నారు. యర్రగొండపాలెం మండలంలోని వీరాయిపాలెం దగ్గర కాలువ ఆగిపోయిందన్నారు. రాజకీయాలకు, పార్టీలకతీతంగా వెలుగొండ ప్రాజెక్టు తీగలేరు సాధన సమితి ఆధ్వర్యంలో తీగలేరు సాధించే వరకు అన్ని ప్రజలను కలుపుకొని ఉద్యమాలు ఉధృతం చేస్తామని చెప్పారు. అనంతరం పోస్ట్ ఆఫీస్ లో పోస్ట్ కార్డులను వేయడం జరిగింది ఈ కార్యక్రమంలో తీగలేరు సాధన సమితి సభ్యులు గోపవరపు వెంకట గురునాథం, కొర్లగుంట జానకి రఘు, టి సి హెచ్ చెన్నయ్య, దేవుండ్ల శ్రీనివాస్, బాణాల రామయ్య, కుందూరు కోటిరెడ్డి, వేముల వెంకటేశ్వర్లు, మన్నె సాంబశివరావు, పారా వెంకటనారాయణ, ప్రజానాట్యమండి గాయకులు గుంటూరు శ్రీనివాసరావు చారి చింతలచెరువు రాములు జి వెంకటేశ్వర్లు, చిలకల వెంకటేశ్వర్ రెడ్డి, సంపతి చిన్న ఓబయ్య, దూదేకుల మస్తాన్ , సంపత్ పెద్ద ఓబయ్య బసవయ్య , నారాయణ రైతులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వేపకంపల్లి ఎంపీటీసీ స్థానానికి విడుదలైనా ఎన్నికల నోటిఫికేషన్?

**జన సముద్రం న్యూస్ కారంపూడి (బ్యూరో) జూన్ 19.**
కారంపూడి మండలంలోని వేపకంపల్లి ఎంపీటీసీ స్థానానికి ఎన్నిక నిర్వహించేందుకు రాష్ట్ర ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఇంకా ఎన్నిక జరుగు తేదీని నిర్ణయించవలసివుంది. వేపకంపల్లి ఎంపీటీసీ కోక అక్కమ్మ అనారోగ్యం వల్ల మరణించటంతో ఈ స్థానానికి కాళీ ఏర్పడింది. మండల పరిషత్ ఉపాధ్యక్షురాలుగా కూడా వ్యవహరించిన అక్కమ్మ మరణంతో కాళీ ఏర్పడిన మండల ఉపాధ్యక్ష పదవికి ఈ మధ్యనే ఉప ఎన్నిక నిర్వహించారు. ఈ ఉప ఎన్నికల్లో తెలుగుదేశానికి సపోర్ట్ చేసిన గాడిపర్తి రమాదేవి పూర్ణయ్య విజయం సాధించిన విషయం తెలిసినదే.

## ఏజెన్సీ మారుమూల గ్రామాలకు (బిటి) తారు రహదారులు నిర్మించాలి.

- ఆదివాసీ రాష్ట్ర జేఏసీ వైస్ చైర్మన్ తెల్లం శేఖర్ డిమాండ్.



**జిల్లా ఇంచార్జి జన సముద్రం న్యూస్ తేది జూన్ 19**
అల్లూరి సీతారామరాజు జిల్లా ఏజెన్సీ మారుమూల గ్రామాలకు (బిటి) తారు రహ దారులు తక్షణమే వేయ్యాలని ఆదివాసీ జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్ డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అల్లూరి సీతారాముల జిల్లా ఏజెన్సీ మన్నెం ప్రాంతంలోని మారుమూల గ్రామాలకు వెళ్లే రోడ్లన్నీ చిన్నపాటి వర్షానికే చెరువుల్లా తలపిస్తున్నాయన్నారు.వర్ష కాలములో వాగులు కాలువలు దాటేందుకు వంతెనలను నిర్మించాలని డిమాండ్ చేశారు.కూటమి ప్రభుత్వం తక్షణమే స్పందించి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఏజెన్సీ మారుమూల గ్రామాలకు తారు రోడ్లు కాలువలకు బ్రిడ్జిలు యుద్ద ప్రాతిపదికన పూర్తి చేసి గ్రామాలకు అంబులెన్స్ వచ్చే విధంగా కృషి చేయాలన్నారు.అలాగే ఏజెన్సీ మన్నెం ప్రాంతంలోని విద్యా వైద్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని డిమాండ్ చేశారు.

## మాచర్ల మండల సర్వేయర్ గా ఎన్. సాల్మన్ రాజ్ నియామకం.




**జనసముద్రం న్యూస్ మాచర్ల (బ్యూరో) జూన్ 19.**
మాచవరం మండల సర్వేయర్ గా పనిచేస్తున్న ఎన్ సాల్మన్ రాజును జిల్లా సర్వే మరియు ల్యాండ్ రికార్డ్స్ అధికారి పల్నాడు వారి ఉత్తర్వులు మేరకు ఎన్ . సాల్మన్ రాజ్ ఈరోజు (బుధవారం) మాచర్ల తాసిల్దార్ ని కలవడం జరిగింది. జిల్లా సర్వే మరియు ల్యాండ్ రికార్డ్స్ అధికారి ఉత్తర్వుల మేరకు ఎన్ . సాల్మన్ రాజ్ మాచర్ల మండల సర్వేయర్ గా నియమిస్తూ మాచర్ల తాసిల్దార్ ఉత్తర్వులు జారీ చేయటం జరిగింది.

## సింగయ్య మృతి ఘటనపై స్పందించిన ఎస్పీ




**జనసముద్రంన్యూస్, సత్తెనపల్లి, జూన్ 19**
జగన్ కాన్వాయ్ లోని వాహనం ఢీకొని వ్యక్తి మృతిచెందిన ఘటనపై ఎస్పీ సతీశ్ కుమార్ మీడియా సమావేశం నిర్వహించారు. తమ వద్ద 3 వాహనాలకు మాత్రమే అనుమతులు తీసుకున్నారని, కాన్వాయ్ 30కి మించి వాహనాలున్నాయని చెప్పారు. కాన్వాయ్ పై పూలుజల్లే క్రమంలో సింగయ్య (53) కింద పడటంతో కారు అతడ్ని ఢీ కొట్టిందన్నారు. వాహనాలు ఆగకుండా వెళ్లిపోయాయని, డ్యూటీ లో ఉన్న పోలీస్ అతన్ని ఆస్పత్రిలో చేర్పించగా మృతి చెందినట్లు చెప్పారు.

## నూతన తహసీల్దార్ గా నటరాజన్ భాద్యతలు స్వీకరణ



**జన సముద్రం న్యూస్ చిలమత్తూరు జూన్ 19**
చిలమత్తూరు మండల తహసీల్దార్ గా నటరాజన్ భాధ్యతలు స్వీకరించారు.ఇంతకమునపు ధర్మవరం తహసీల్దార్ గా పనిచేసి బదలీపై ఇక్కడికి వచ్చారు.నటరాజన్ మాట్లాడుతూ రెవెన్యూ సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానన్నారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలు, కులం ఆదాయ ధ్రువ పత్రాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరువ చేసి మండలాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తానన్నారు. అనంతరం వీఆర్ఓలు, వీఆర్ఏ రెవెన్యూ సిబ్బంది తో సమావేశమయ్యారు. సిబ్బంది అందరూ తమ విధుల పట్ల బాధ్యతగా వ్యవహరిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలను పరిష్కరించాలన్నారు. రైతులకు సమస్యలను నేరుగా తమ వద్దకు వచ్చి సమస్యను పరిష్కరించుకోవాలని చూచించారు.రెవెన్యూ సమస్యల పరిష్కారంలో విఆర్వోలు,సర్వేయర్లు బాధ్యతగా పనిచేయాలన్నారు..

## పామిడి మండల నూతన తహశీల్దార్ గా షర్మిల



**జనసముద్రం న్యూస్ జూన్ 19 ( పామిడి)**
బుధవారం రోజున పామిడి మండల తహశీల్దార్ గా షర్మిలా బాధ్యతలు స్వీకరించారు. ఆమె కళ్యాణదుర్గం ఆర్డీవో కార్యాలయంలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్గా పనిచేస్తూ సాధారణ బదిలీపై ఇక్కడకు వచ్చారు. కార్యాలయ సిబ్బంది ఘన స్వాగతం పలికారు. ఆమెకు శుభాకాంక్షలు చెప్పారు. మండల అభివృద్ధికి కృషి చేస్తానని నూతన తహశీల్దార్ తెలియజేశారు.

## కూచిపూడి కళాకారిణి నిర్వి రెడ్డి ని అభినందించిన బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి



**జనసముద్రం న్యూస్ జూన్ 19 హుజురాబాద్**
హుజూరాబాద్ పట్టణానికి చెందిన ఐదవ తరగతి విద్యార్థిని, కూచిపూడి కళాకారిణి నిర్విరెడ్డి ని బుధవారం రోజున బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అభినందించి సన్మానించారు. తూర్పుగోదావరి జిల్లాలో జూన్ 12 నుండి 15 వరకు జరిగిన కూచిపూడి నృత్య పోటీల్లో నిర్విరెడ్డి ప్రథమ స్థానంలో నిలిచింది. ఈ మేరకు కూచిపూడి పోటీలు నిర్వహించిన రాజమండ్రి శ్రీ రాధాకృష్ణ కళాక్షేత్ర నిర్వాహకులు నిర్వి రెడ్డికి ప్రథమ స్థానంలో నిలిచిన సర్టిఫికెట్ తో పాటు, మెమొంటోను ప్రధానం చేశారు . హుజురాబాద్ వాస్తవ్యులైన కూచిపూడి కళాకారుని నిర్విరెడ్డి , ఆమె తల్లిదండ్రులు మహేందర్ రెడ్డి, వినోద లు బుధవారం రోజున బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డిని కలిశారు . ఈ సందర్భంగా గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రాచీన కళలో అతి ప్రాముఖ్యమైన కూచిపూడి లో నిర్విరెడ్డి రాణించడం, రాజమండ్రిలో జరిగిన పోటీల్లో ప్రథమ విజేతగా నిలవడం సంతోషంగా ఉందన్నారు. కూచిపూడి లో నిర్వి రెడ్డి మరింత ఉన్నత స్థానానికి వెళ్లాలని, భవిష్యత్తులో జాతీయస్థాయిలో జరిగే పోటీల్లో సైతం పాల్గొని తగిన గుర్తింపు తెచ్చుకోవాలని నిర్విరెడ్డికి సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు చిదురాల రాణి శ్రీనివాస్ ,బిజెపి పట్టణ అధ్యక్షులు తూర్పాటి రాజు ,జిల్లా కౌన్సిల్ మెంబర్ రావుల వేణు తదితరులు పాల్గొన్నారు.

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం

గురువారం 19 జూన్.2025

## అధైర్యపడవద్దని అర్హులైన ప్రతి ఒక్కరికి ఇల్లు ఇచ్చే బాధ్యత నాది:ఎమ్మెల్యే డా మురళీ నాయక్

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి**
**జనసముద్రం న్యూస్ జూన్ 19**

మహబూబాబాద్ మున్సిపాలిటీ కార్యాలయంలో బుధవారం జరిగిన కార్యక్రమంలో, మున్సిపాలిటీకి చెందిన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మహబూబాబాద్ శాసనసభ్యులు డా భూక్యా మురళీ నాయక్ గారు స్వయంగా లబ్ధిదారులకు పత్రాలు అందజేశారు..



ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా మురళీ నాయక్ మాట్లాడుతూ.. ఇల్లు అనేది ప్రతి మనిషి కల. ఆ కలను సాకారం చేయడమే ఇందిరమ్మ హౌసింగ్ పథక లక్ష్యం. అర్హత కలిగిన ప్రతి పేద కుటుంబానికి ఆర్థికంగా అండగా నిలిచి, గృహ నిర్మాణానికి ఈ మంజూరు పత్రాలు అండగా ఉంటాయి. ఇదే చైతన్యంతో మహబూబాబాద్ మున్సిపాలిటీలోని ప్రతి అర్హత కలిగిన కుటుంబానికి ఇల్లు అందించాలన్నదే మా సంకల్పం. ప్రజల మద్దతుతో ప్రభుత్వ పథకాలను మరింత సమర్థవంతంగా అమలు చేస్తాం అని తెలిపారు..

ఇల్లు మంజూరు అయిన వాళ్ళు దసరా నాటికీ గృహ ప్రవేశం చేయాలి

ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారలు ఎవరికి ఒక న్యాయ పైసా ఇవ్వదు ఇచ్చినట్లు తెలిస్తే ఇల్లు రద్దు చేసి డబ్బులు తీసుకున్న వాళ్ళజైలుకు పంపిస్తా అని అన్నారు

నేరుగా లబ్ధిదారుల ఖాతాలో 4విడతలలో 5లక్షలు రూపాయలు జమ అవుతాయి.అయితే అందరికీ ఒకేసారి ఇల్లు రావని, మొదటి విడతలో రాని వాళ్లకు రెండవ విడతలో అవకాశం వస్తుందని వివరించారు. ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అధైర్యపడవద్దని అర్హులైన ప్రతి ఒక్కరికి ఇల్లు ఇచ్చే బాధ్యత నాది.

అందరం కలిసి కట్టుగా పని చేద్దాం పార్టీని బలోపేతం చేసుకుందాం.

ఈకార్యక్రమంలోజిల్లానాయకులు,పట్టణనాయకులు, అధికారులు,స్థానిక మాజీ ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు. పత్రాలు అందుకున్న లబ్ధిదారులు, తమ జీవితాల్లో ఇది ఓ మైలురాయిగా నిలుస్తుందని భావిస్తూ, ప్రభుత్వానికి, ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలిపారు..

## దళితులకు ఇచ్చిన భూమిని గురించి భూస్వాములకు దారి ఇవ్వాలన్న ప్రతిపాదనను విరమించుకోవాలి

## దళితులను కులం పేరుతో తిట్టి కాళ్లు మొక్కించుకున్న సత్తిరెడ్డిని,ఉదయరాజి రెడ్డిని అరెస్టు చేయాలి

**యాదాద్రి భువనగిరి జిల్లా (జూన్.19)**
**జనసముద్రం న్యూస్ మోత్కూరు:-**

నక్షబాటనుఆక్రమించుకున్నఅగ్రకుల భూస్వాములకు మద్దతుగా దళితులకు ఇచ్చిన ప్రభుత్వ భూమిని గుంజి దారి ఇవ్వాలని ఒత్తిడి చేస్తున్న రెవెన్యూ అధికారుల ప్రతిపాదన విరమించుకోవాలని, దళితులనునానాబూతులుతిట్టికాళ్ళు మొక్కించుకున్న కల్కూరి సత్తిరెడ్డిని,మానసికంగా ఇబ్బందులు పెడుతున్న ఉదయ రాజిరెడ్డిని వెంటనే అరెస్టు చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బుధవారం రోజున తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం, కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘాల ఆధ్వర్యంలో మోత్కూరు మండలం పాలడుగు గ్రామంలో దళిత కుటుంబానికి చెందిన కొంపల్లి గంగయ్య,కొంపల్లి శ్రీరాములు,కొంపల్లి స్వామికి ఇచ్చిన ప్రభుత్వ భూమిని పరిశీలన చేయడం జరిగింది.ఈ సందర్భంగా నర్సింహ పాల్గొని మాట్లాడుతూ పాలడుగు గ్రామానికి చెందిన కొంపల్లి పోచయ్య 60,70 సంవత్సరాలుగా సర్వే నెంబరు 81 లోని 4 ఎకరాల పైగా భూమిని కబ్జా కాస్తులో ఉంటూ,ఆ భూమిలో ఆశ్రమాన్ని ఏర్పాటు చేసుకొని జీవించారని దానిని గుర్తించిన ప్రభుత్వము పోషయ్యకు 1996లో 2 ఎకరాల 32 గుంటల భూమికి పట్టా సర్టిఫికెట్లు ఇచ్చి పాస్ బుక్కులు కూడా ఇచ్చారని అన్నారు.





పోచయ్యకు సంబంధించిన ముగ్గురు కుమారులైన శ్రీరాములు,గంగయ్య,స్వామిలకు సమానంగా పంపిణీ చేయగా ఆ భూమిని వాళ్లు సేద్యానికి పనికొచ్చే భూమిని సేద్యం చేసుకుంటు మిగతా భూమిలో తమ పశువులను మేపుకుంటున్నారని అన్నారు.భూమి పక్కన ఉన్న లోకసాని ఉదయరాజు రెడ్డి,కల్కూరిసత్తిరెడ్డిలకుఈభూమినిఆక్రమించుకోవాలనే వక్రబుద్ధితో నక్షబాటను వదిలి దళితులకు ఇచ్చినభూమి నుండిదారికావాలని గత సంవత్సరము నుండి నానా ఇబ్బందులు పెడుతున్నారని,కులం పేరుతో అవమానిస్తున్నారని నర్సింహ ఆవేదన వెలిబుచ్చారు.

ఇబ్బందులు పెడుతున్న భూస్వాములను నుండి రక్షణ కావాలని,మా భూమును కాపాడాలని,జిల్లా స్థాయి నుండి మండల స్థాయి అధికారులకు కొంపల్లి గంగయ్య పలుమార్లు దరఖాస్తు పెట్టుకొని తన బాధను చెప్పుకుంటే దళితుడైన గంగయ్య కు సహకరించకపోగా మోత్కూరు మండల డిప్యూటీ తహశీల్దార్,ఆర్.ఐలుకొంపెల్లిగంగయ్య కుటుంబాన్ని బెదిరిస్తూ బాట ఇవ్వాలని ఇబ్బందులు పెట్టడం ఎట్లా కరెక్టని ప్రశ్నించారు.సత్తిరెడ్డి గంగయ్య భూమిలో జెసిపి తెచ్చి తొవ్వుతావుంటే వద్దని గంగయ్య అన్న కొంపల్లిశ్రీరాములు కాళ్లు మొక్కిన కనికరించకపోగా నానా బూతులు కులం పేరుతో తిట్టి ఇబ్బందులు పెట్టిన సత్తిరెడ్డి పై ఇప్పటికైనా చట్టపరమైన చర్య తీసుకోవాలని నర్సింహ డిమాండ్ చేశారు.తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బొల్లు యాదగిరి,కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా అధ్యక్షులు దుబ్బ లింగం మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 77 సంవత్సరాలు పూర్తయిన నేటికీ దళితులకు రక్షణ లేదని ఆవేదన వెలిబుచ్చారు. చట్టాలు కాపాడవలసిన అధికారులు కూడా అగ్రకుల భూసాములకే వంత పాడుతున్నారని ఆవేదన వెలిబుచ్చారు.సెంటు భూమి లేక ప్రభుత్వ భూమి ఆధారంగా బతుకుతున్న గంగయ్య కుటుంబానికి అండగా ఉండవలసిన అధికారులు భూస్వాములపక్షానఉంటే ఎట్లని అన్నారు.ఇప్పటికైనా గతంలో దత్తప్పగూడెం నుండి పొలాలకు వెళ్లడానికి ఉన్న పాత నక్షబాటను పునరుద్ధరించాలని,దళితుల భూములను తీసుకోవాలని చూస్తున్న అధికారుల ప్రతిపాదనను విరమించుకోవాలని లేకపోతే ఈ నెల 20న దళితులను సమీకరించి మోత్కూరు మండల తహశీల్దార్ కార్యాలయం ముట్టడి చేస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మాటూరి బాలరాజు,చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకట్ నర్సు,వ్యవసాయకార్మిక సంఘం మండల అధ్యక్షులు పట్టీల చంద్రయ్య,రైత్సంగం మండల కార్యదర్శి దడిపల్లి ప్రభాకర్,చేనేత సంఘం జిల్లా నాయకులు గుంటోజి శేఖర్,బీఎస్పీ జిల్లా నాయకులు కొంగరి బాలరాజు,బాధితులు కొంపల్లిగంగయ్య,శ్రీరాములు, స్వామి,ముత్తమ్మ,గ్రామప్రజలుముత్తయ్య,బుచ్చయ్య, స్వామి, అంజయ్య, ప్రవీణ్, యాదగిరి, ఎడ్ల నరేష్, గంటపాక రాంమల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలన్నదే ప్రజా ప్రభుత్వం ఉద్దేశ్యం

**- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తుంది.**
**- ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్**

**జనసముద్రం న్యూస్ దేవరకొండ జూన్ 19**

కొండమల్లేపల్లి మండలం కొలముంతల్ పహాడ్ రైతు వేదిక సమీపంలో నూతనంగా నిర్మించిన కేజీబీవి పాఠశాల భవనాన్ని ప్రారంభించిన దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్





ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... విద్యార్థుల జీవితాలకు వెలుగులు ప్రసాదించే విద్యాభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు దేశంలో ఎక్కడా లేని విధంగా రెసిడెన్షియల్ పాఠశాలలు ఏర్పాటు చేసి పేద, మధ్యతరగతి విద్యార్థులకు గుణాత్మకమైన విద్యతో పాటు నాణ్యమైన భోజనాన్ని అందిస్తున్న ఘనత సీఎం రేవంత్ రెడ్డి దే అని పేర్కొన్నారు గత ప్రభుత్వాల హయాంలో నిర్మించిన కస్తూర్బాగాంధీ పాఠశాలలో సరైన వసతుల్లేక విద్యార్థినులు తీవ్ర ఇబ్బందులకుగురయ్యారుఅని అన్నారు.

ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి గారు విద్యారంగాన్ని బలోపేతం చేసేందుకు కోట్లాది రూపాయలను ఖర్చు చేసిఅన్నిహంగులతోనూతనభవనాలను నిర్మిస్తున్నారు అని పేర్కొన్నారు.

గురుకుల హాస్టల్ విద్యార్థుల ఆలనా పాలన చూస్తున్న ప్రజా ప్రభుత్వం 40% డైట్ చార్జీలు, 200 శాతం కాస్మోటిక్ ఛార్జీలు పెంచిన కాంగ్రెస్ ప్రభుత్వం.విద్యార్థులకు పోషకాలతో కూడిన పౌష్టికాహారం అందించడంపై హర్షం వ్యక్తం చేస్తున్న తల్లిదండ్రులు. గురుకుల హాస్టల్ విద్యార్థులకు అభయ హస్తంగా మారిన కాంగ్రెస్ ప్రభుత్వం పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలనే దృఢసంకల్పంతో ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవ రెడ్డి,నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, పి ఏ సి ఏ స్ చైర్మన్ డాక్టర్ వేణుధర్ రెడ్డి, మాజీ ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి,మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా,మండల పార్టీ అధ్యక్షులు వేమన్ రెడ్డి, మాజీ ఎంపీపీ మేకల శ్రీనివాస్ యాదవ్,మాజీ వైస్ ఎంపీపీ వేంకటేశ్వర్లు,మాజీ జడ్పీటీసీ సలహాదారుడు యుగంధర్ రెడ్డి,డి ఈ శైలజ,ఎం ఈ ఓ నాగేశ్వర్ నాయక్, ఎంపిడిఓ బాలరాజు రెడ్డి,ఏ ఈ లస్కర్, ప్రిన్సిపాల్ సరళ, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు మంగ్య నాయక్,యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కొర్ర రాంసింగ్ నాయక్,ఆయా మండలాల వివిధ హోదాల్లో ఉన్న ప్రజా ప్రతినిధులు,వివిధ అనుబంధ సంఘాల నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, ఏ న్ ఏ స్ యు ఐయ్ నాయకులు విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా మహాసభ కు హాజరైన ఎమ్మెల్యే

**జగిత్యాల జూన్ 19**
**జనసముద్రం న్యూస్ ప్రతినిధి జిల్లా స్టాఫర్**

జగిత్యాల జిల్లా కేంద్రంలో దేవిశ్రీ గార్డెన్ లో నిర్వహించిన తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ వారి ఆద్వర్యంలో జగిత్యాల జిల్లా మహాసభ కు హాజరైన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి లక్ష్మణ్,రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య,సంజీవ రాజు,ఎన్నం కిషన్,టివి సూర్యం, క్యాదసునాగయ్యా,జుంబర్తి శంకర్,చెట్పల్లి సుధాకర్, ప్రభాత్,రంగు మహేష్,నాగరాజు,గట్టు రాజు, క్రాంతి, తదితరులు పాల్గొన్నారు.






## ఒంటిమిట్ట తాసిల్దార్ ను సన్మానించిన టిడిపి నాయకులు



**ఒంటిమిట్ట,జనసముద్రం న్యూస్ జూన్ 19**

ఒంటిమిట్ట తాసిల్దార్ దామోదర్ రెడ్డిని బుధవారం తెలుగుదేశం పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు సన్మానించిన వారిలో టిడిపినాయకులు ఆంజనేయులు రెడ్డి నామాల వెంకటయ్య ఆలూరు వెంకటసుబ్బయ్య లక్ష్మిరెడ్డి తదితరులు ఉన్నారు

## ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలి

**- విద్యార్థుల మెస్ చార్జీలు పెంచి, మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలి .**
**- ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు గంధసిరి జ్యోతిబసు**

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి**
**జనసముద్రం న్యూస్ జూన్ 19**

మహబూబాబాద్ జిల్లా లో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల12తారీకునుంచివిద్యాసంస్థలుప్రారంభమయ్యాయి . ప్రభుత్వ పాఠశాలలో కనీసం మౌలిక వసతులు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తక్షణమే ప్రభుత్వ విద్య సంస్థలలో మౌలిక సదుపాయాలు కేటాయించాలని ఈరోజు మరిపెడ మండల కేంద్రంలోని ఎస్ఎఫ్ఐ మరిపెడ మండల కన్వీనింగ్ కమిటీ ఆధ్వర్యంలో ప్రెస్ నోట్ నిర్వహించడం జరిగింది..

ఈ సందర్భంగా గంధసిరి జ్యోతిబసు మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో కనీస మౌలిక సదుపాయాలు టాయిలెట్స్, డ్రింకింగ్ వాటర్, సరిపడ తరగతి గదులు, ఫ్యాన్,లైట్లు సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు..




అలాగే ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న కార్మికులు సమస్యలు పరిష్కరించి విద్యార్థుల యొక్క మెస్ చార్జీలు పెంచాలని, దీని ద్వారా విద్యార్థులకు సరిపడా భోజనం అందడం లేదని, పోషకాహారం అందడం లేదని మండిపడ్డారు,. ప్రభుత్వ విద్యాసంస్థలలోచదువుకునే విద్యార్థులకుపాఠ్యపుస్తకాలు,యూనిఫార్మ్,నోట్‌బుక్స్‌తొం దరగా ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో మరిపెడ మండల కన్వీనింగ్ కమిటీ సభ్యులు పెద్దపులి బాసు, నరేష్, వంశీ జిల్లా నాయకులు కొలిపాకవీరేందర్,సాయి,పవన్ తదితరులు పాల్గొన్నారు.

## ఏకశిలా నగర్ లో హైడ్రా కమిషనర్ రంగనాథ్ పర్యటన

**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా**
**(జూన్.19) జనసముద్రం న్యూస్**

పోచారం మున్సిపాలిటీ పరిధి కొర్రెముల రెవెన్యూలోని ఏకశిలా నగర్ లో గల 739 నుండి 749 సర్వే నంబర్లతో ఏర్పడ్డ ప్రైవేట్ వెంచర్ లో ప్లాట్ లు కొన్న యజమానులప్లాట్లనుకబ్జాకోరులు,కబ్జాకి గురిచేస్తున్నారని హైడ్రా కమిషనర్ కి పిర్యాదు చేసిన ప్లాట్ ఓనర్స్ అసోసియేషన్.అసోసియేషన్ ఫిర్యాదుతో ఏకశిలా నగర్ లో పర్యటిస్తూ,పూర్తి వివరాలను తెలుసుకున్న రంగనాథ్. ఇరువురి వద్ద ఉన్న డాక్యుమెంట్లు పూర్తి ఆధారాలతో రావాలన్నారు.హైకోర్టు ఉత్తర్వులు ఉన్నట్లయితే న్యాయ నిపుణులతో చర్చిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఘట్కేసర్ మండల డిప్యూటీ తహసిల్దార్,ఆర్ ఐ,ప్లాట్ యజమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## ప్రైవేట్ పాఠశాలల దోపిడిని తక్షణమే అరికట్టాలి.

### పి ఐ ఎల్ ద్వారా న్యాయపోరాటానికి సిద్ధం మహమ్మద్ ముజాహిద్ సమాజ్ వాదీ పార్టీ.



**(జనసముద్రం న్యూస్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ )**

జగిత్యాల జిల్లా కోరుట్ల. విద్యను వ్యాపారంగా మార్చిన ప్రైవేట్ పాఠశాలల దోపిడీకి అడ్డుకట్ట వేసే అవసరం ఉందని సమాజ్‌వాది పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి మొహమ్మద్ ముజాహిద్ అన్నారు. త్వరలో కోర్టులో పబ్లిక్ ఇంట్రెస్ట్ లిటిగేషన్.పి ఐ ఎల్. దాఖలు చేస్తామని ప్రకటించారు.

తెలంగాణ రాష్ట్రంలోని కోరుట్ల ప్రాంతంలో అనేక ప్రైవేట్ పాఠశాలలు విద్యను వ్యాపారంగా మార్చి పేద ప్రజలపై తీవ్ర ఆర్థిక భారం మోపుతున్నాయని ముజాహిద్ ఆరోపించారు. భారత రాజ్యాంగంలోని రైట్ టు ఎడ్యుకేషన్ చట్టం ప్రకారం, ప్రతి ప్రైవేట్ పాఠశాల 25% సీట్లను పేద విద్యార్థులకు ఉచితంగా ఇవ్వాల్సి ఉన్నా, తెలంగాణలో ఒక్క స్కూల్ కూడా ఈ నిబంధనను పూర్తిగా పాటించడం లేదని విమర్శించారు. ఇది న్యాయానికి, రాజ్యాంగానికి, సామాజిక న్యాయానికి వ్యతిరేకమని ఆయన అన్నారు. లక్షల రూపాయల ఫీజులు వసూలు చేయడమే కాకుండా, పుస్తకాలు, యూనిఫామ్‌లు స్కూల్‌కు చెందిన మోనోపోలీ షాపుల ద్వారానే అధిక ధరలకు అమ్ముతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

డెవలప్‌మెంట్ ఫీజు. యాక్టివిటీ ఫీజు, స్మార్ట్ క్లాస్ ఫీజు పేరిట నేరుగా డబ్బు దోచుకుంటున్నాయి. పాఠశాలలలో తాగునీటి సదుపాయం, ఫైర్ సేఫ్టీ ప్రమాణాలు లేవు. విద్యార్థుల ప్రాణాలను ప్రమాదంలోకి నెట్టే విధంగా పాఠశాలలు పనిచేస్తున్నాయి. అని ముజాహిద్ పేర్కొన్నారు.

అలాగే, తాగునీరు, ఫైర్ సేఫ్టీ, ప్లేగ్రౌండ్ లేని పాఠశాలలకు అనుమతులు రద్దు చేయాలి

రైట్ టు ఎడ్యుకేషన్.ఆర్ టి ఈ. చట్టం అమలు చేయని పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలి అనుమతులు రద్దు చేయాలి విద్య వ్యాపారం కాదు, అది పౌరహక్కు. విద్యా మాఫియాకు అంతం చెప్పే వరకు సమాజ్‌వాది పార్టీ పోరాటం కొనసాగిస్తుంది. త్వరలో కోర్టులో పబ్లిక్ ఇంట్రెస్ట్ లిటిగేషన్ దాఖలు చేయబోతున్నాం, అని మొహమ్మద్ ముజాహిద్ స్పష్టం చేశారు.

## కె.పి.హెచ్.బి పరిధిలో అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

**జనసంద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి జూన్ 19**

కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు కెపిహెచ్బి డివిజన్ లోని పలు అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించి అధికారులతో సమీక్షించారు.. ముందుగా ఐదో ఫేస్ వద్ద మరియు మలేషియన్ టౌన్షిప్ ప్రాంతంలో డ్రైనేజ్ సమస్యను ప్రజలు ఎమ్మెల్యే మాధవరం కృష్ణరావు దృష్టికి తీసుకురాగా ఇరుపక్షాల వారికి ఎటువంటి ఇబ్బంది లేకుండా డ్రైనేజ్ సమస్యను పరిష్కరించాలని ఏమైనా ఇబ్బందు ఉన్న ఎడల నన్ను సంప్రదించాలని తగిన నిధులు కేటాయిస్తామని పనులు వెంటనే పూర్తి చేయాలని సూచించారు.. అనంతరం గత రెండేళ్ల క్రితం 100 పడకల ఆసుపత్రి కొరకు శంకుస్థాపన చేసిన ప్రాంతాన్ని పరిశీలించి నిధులు మంజూరైనా కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఉపయోగపడే ఆసుపత్రి నిర్మించడం లో జాప్యం వహిస్తున్నారని నిరుపేదలకు ఉపయోగపడే విధంగా ఆనాటి బిఆర్ఎస్ ప్రభుత్వం ఆనాటి మంత్రి హరీష్ రావు గారు చేతుల మీదగా ఇక్కడ శంకుస్థాపన చేసుకున్నామని కానీ నేటికీ ఒక్క అంగుళం కూడా పని మొదలుపెట్టలేకపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం రమ్య గ్రౌండ్ వద్ద పాఠశాల పనులను పర్యవేక్షించారు.. నిరుపేదలకు ఉపయోగపడే పనులు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అలసత్వానికి ఉదాహరణే ఈ పాఠశాల నిర్మాణ జాప్యం అని ఆవేదన వ్యక్తం చేశారు.. హౌసింగ్ బోర్డ్ నుంచి ఎటువంటి అభ్యంతరం లేకపోయినా పనులు చేపట్టడానికి.. ప్రభుత్వం, కలెక్టర్ ఎందుకు మీనమేషాలు లెక్కిస్తున్నారని ..దయచేసి ప్రజలకు ఉపయోగపడే పనులు చేయండి అని వేడుకున్నారు.. అనంతరం వార్డ్ ఆఫీసు నందు నిర్వహించిన అసోసియేషన్ సభ్యులు మరియు అధికారుల సమీక్ష సమావేశంలో అసోసియేషన్ సభ్యులు అందించిన వినతి పత్రాలను స్వీకరించి ఎక్కడికక్కడ ప్రజలకు ఇబ్బంది లేకుండా సమస్యలు పరిష్కరించాలని అలాగే ఇప్పటికే కేపీహెచ్బీబి డివిజన్లో అనేక పార్కులు నిర్మించుకున్నామని కొన్ని నిర్వహణ లోపం వల్ల ఓపెన్ జిమ్ములు, చిన్నపిల్లలు ఆడుకునే పరికరాలు దెబ్బతిన్నాయని అవి ఎందుకు ప్రత్యక్షంగా వెళ్లి పరిశీలించడం లేదని దయచేసి వాటిని కాపాడండి అని అధికారులకు సూచించారు ..



.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ కోఆర్డినేటర్ సతీష్ అరోరా, డివిజన్ అధక్షులు కృష్ణారెడ్డి, రాజేష్ అన్ని విభాగాల అధికారులు, అసోసియేషన్ సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు

## నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్ వారి సతీమణి జ్యోతి ప్రసన్న





**జనసముద్రం న్యూస్ జూన్19 దేవరకొండ**

చందంపేట మండలంలోని తేల్దేవర్ పల్లి గ్రామానికి చెందిన దేవరకొండ నియోజక వర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కిన్నెర హరికృష్ణ కుమార్తె ల నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవ కార్యక్రమంలో కుటుంబ సమేతంగా పాల్గొని, చిన్నారులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపిన దేవరకొండ శాసన సభ్యులు నేనావత్‌బాలు నాయక్ వారి సతీమణి శ్రీమతి నేనావత్ జ్యోతి ప్రసన్న

ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న ప్రజా ప్రతినిధులు,వివిధఅనుబంధసంఘాల నాయకులు, మండలపార్టీ అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీజడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ కో ఆప్షన్ సభ్యులు,యువజన కాంగ్రెస్‌నాయకులు, ఏ న్ ఏ స్ యు ఏయ్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ స్కూల్ కళాశాల బస్సులు వాహనాల తనిఖీలు నిర్వహించిన జన్నారం పోలీసులు

**- మద్యం సేవించి స్కూల్ బస్సులు నడిపితే చట్టపరంగా కఠిన చర్యలు: ఎస్సై జి అనూష**



**ఖానాపూర్ నియోజకవర్గం**
**జనసముద్రం న్యూస్ జూన్19**

జన్నారం మండలంలోని పలు ప్రైవేటు విద్యాసంస్థలకు చెందినబస్సులను స్థానిక ఎస్సై జి అనూష ఆధ్వర్యంలో జన్నారం పోలీసులు బుధవారం రోజున రోజున తనిఖీలు నిర్వహించారు. వాహనాలకు సంబంధించిన ఫిట్నెస్, పొల్యూషన్, డ్రైవింగ్ లైసెన్స్, వాహన బీమా, తదితర రికార్డులను పరిశీలించారు. డ్రైవర్, హెల్పర్ల వివరాలు అడిగి తెలుసుకున్నారు. బస్సులో పాఠశాల కాంటాక్ట్ నెంబర్, విండోలు, ఫస్ట్ ఎయిడ్ కిట్, ఫైర్ సేఫ్టీ కిట్, ఐడీ కార్డులు, డ్రైవింగ్ లైసెన్స్, బస్సుల పై ఉన్న చలాన్లను పరిశీలించారు...

ఈ సందర్భంగా ఎస్ ఐ అనూష మాట్లాడుతూ పాఠశాల బస్సు డ్రైవర్లు రోడ్డు భద్రతా నియమాలు పాటించాలన్నారు..స్కూల్‌యాజమాన్యాలునైపుణ్యం గల డ్రైవర్లను నియమించుకోవాలన్నారు.

బస్సు డ్రైవర్లు డ్రైవింగ్ చేసేటపుడు సెల్ ఫోన్ ఉపయోగించినట్లు,మద్యం సేవించి తమ దృష్టికి వస్తే డ్రంక్ అండ్ డ్రైవ్ చేపట్టి చట్టపరంగా వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. అని జన్నారం ఎస్సైజిఅనుషప్రైవేట్ పాఠశాల కళాశాల యజమాన్యాన్ని హెచ్చరించారు. బస్సులలో వాహనాలలో స్థాయికి మించి విద్యార్థి విద్యార్థులను ఎక్కించకుండా వాళ్లకు సరిపడా సిట్లు కేటాయించేల చూడాలని అన్నారు.

## వేగంగా ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం -టీపీసీసీ డెలిగేట్ సభ్యులు తంగళ్ళపల్లి రవికుమార్



**యాదాద్రి భువనగిరి జిల్లా (జూన్.19) జనసముద్రం న్యూస్**

భువనగిరి పట్టణంలోని ఆర్.బి నగర్ లో ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిపిసిసి డెలిగేట్ తంగళ్ళపల్లి రవికుమార్ పాల్గొని ప్రారంభించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఇందిరమ్మ ఇండ్లు కార్యక్రమం వల్ల రాష్ట్ర ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు అని తెలిపారు.గత 10ఏండ్లుగా ఒక్క ఇల్లు కూడ ఇవ్వని ప్రభుత్వం బిఆర్ఎస్ అని తెలిపారు.ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ వాడిచార్ల లక్ష్మి కృష్ణ యాదవ్,డాకూరి ప్రకాష్,గుండు రాజేశ్వారి,వినోద్ తదితరులు పాల్గున్నారు.

## స్ఫూర్తిదాయకం వీరనారి ఝాన్సీ లక్ష్మీబాయి సాహసం-రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ కౌన్సిలర్ ఎసిఎస్ రాజు



**జనసముద్రం న్యూస్ జూన్19**

జగిత్యాల జిల్లా కేంద్రలో తాసిల్ చౌరస్తా వద్ద వీరనారి ఝాన్సీ లక్ష్మీబాయి వర్ధంతి సందర్భంగా భారత్ సురక్ష సమితి ఆధ్వర్యంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.నాయకులు మాట్లాడుతూ భారతదేశాన్ని ఆక్రమించిన శత్రువులను గడగడలాడించిన వీరనారి ఝాన్సీ లక్ష్మీబాయి సాహసం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని,ఆమె జీవితం నుంచి మనం ఎన్నో విషయాలు నేర్చుకోవాల్సి ఉందని తెలిపారు.శత్రువెంత బలవంతుడైనా మొక్కవోని ధైర్యంతో స్వాభిమానం కోసం అంతిమశ్వాస వరకు పోరాడటంఆమెఈసమాజానికిచ్చినసందేశంగాతెలిపారు. మహిళలు రణరంగంలో విజృంభిస్తే అపరకాళీ అవతారమే అని నిరూపించారని తెలిపారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ కౌన్సిలర్ ఎసిఎస్ రాజు,పుప్పాల సత్యనారాయన,జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కినపెల్లి కాశీనాదం,సింగం గంగాధర్, చిట్ల గంగాధర్,నారెందులూ శ్రీనివాస్,వేముల దేవరాజం, వేముల పొచమల్లు,ఎడమల వెంకట్ రెడ్డి,బండారి మల్లికార్జున్,రాజేశ్వర్ రావు, విఠల్,కొత్తకొండ భాలన్న, రాపర్తి రవి,వీరన్న,గాధసు భూమన్నా,బొంధుకురి శ్రీనివాస్, తుణికి అంజన్న,గంగాధర్, రామచంద్రం, నరేందర్,కొత్త అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబ తగాదాల వలన కాలువలో దూకిన యువకుడు



**జనసముద్రం న్యూస్ జూన్ 19**

కుటుంబ తగాదాల వలన యువకుడు కెనాల్లో దూకిన ఘటనహుజురాబాద్‌పట్టణంలోబుధవారంచోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే నల్గొండ జిల్లా నకిరేకల్‌కు చెందిన శివరాత్రి సైదులు(26) బావులు తవ్వే పనుల నిమిత్తం హుజురాబాద్‌లో ఉంటున్నాడు. కుటుంబ తగాదాల వలన భార్య సోదరుడు బెదిరించడంతో కోపంగా సైదులు కెనాల్లోకి దూకాడు. అపస్మారక స్థితిలో ఉన్న అతడిని ఫైర్ సిబ్బంది స్థానికుల సహాయంతో బయటకు తీశారు.

ప్రస్తుతం ప్రభుత్వ ఆసుపత్రిలోచికిత్స పొందుతున్నాడు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ప్రభుత్వ గుర్తింపు లేని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి ప్రైవేటు స్కూల్ యాజమాన్యం ఏ డి (డి ఈ ఓ) కి వినతిపత్రం అందజేత

**యాదాద్రి భువనగిరి జిల్లా**
**(జూన్.19) జనసముద్రం న్యూస్**

:యాదగిరిగుట్ట పట్టణ మరియు మండలంలోని ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలల యాజమాన్యం యాదాద్రి భువనగిరి జిల్లా డి ఈ ఓ కార్యాలయంలో ఏ డి ప్రశాంత్ రెడ్డిని కలిసి యాదగిరిగుట్ట పట్టణంలో ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా హైదరాబాద్ డిఫెన్స్ అకాడమీ అని బోర్డు పెట్టి విద్యార్థులను చేర్చుకుంటున్నారని,వారికి ఎలాంటి ప్రారంభ అనుమతి లేదని,దీనివలన విద్యార్థులు వారి విద్యా సంవత్సరంను కోల్పోవడం జరుగుతుందని, ఎలాంటి అనుమతి లేక నడుపుతున్న విద్యా సంస్థలు మీద కఠిన చర్యలు తీసుకోవాలని వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ప్రైవేట్ స్కూల్ యాజమాన్యం మాట్లాడుతూ తల్లిదండ్రులు కూడా నూతనంగా స్థాపించబడిన విద్యాసంస్థలను అనుమతి ఉందా లేదాఅనిచూసి పిల్లలను చేర్పించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాంరెడ్డి విజ్ఞాన్ హై స్కూల్, జి.భాస్కర్ గౌడ్ శ్రీ విద్యానికేతన్ హై స్కూల్, ఎం.దుర్గాప్రసాద్‌శ్రీగౌతమ్‌హై స్కూల్, ఎస్.ప్రభాకర్ రెడ్డి.విజ్ఞాన్ హై స్కూల్ వంగపల్లి, జి.శ్రావణ్ కుమార్ ప్రగతి స్కూల్ ఉన్నారు.



## కుమ్మర్ల తొలి బోనం జాతర సందర్భంగా కరపత్రం ఆవిష్కరణ

**యాదాద్రి భువనగిరి జిల్లా (జూన్.19)జనసముద్రం న్యూస్**

భువనగిరి కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర కుమ్మరి సంఘం ఆదేశాల మేరకు తొలి బోనాలను పురస్కరించుకొని సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా రాష్ట్ర కమిటీ అధ్యక్షులు నడికుడి జయంతి రావు మరియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్కాజిగిరి దయానంద్ ల ఆదేశానుసారం తెలంగాణ కుమ్మరి సంఘం రాష్ట్ర కోశాధికారి ఆమంచిరాజలింగం,రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏడుకొండల వెంకటేశం,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శెట్టి వీరేశం,రాష్ట్ర వృత్తిదారు అధ్యక్షులు గుండాల గోవర్ధన్ పాల్గొని తదనంతరం కుమ్మరి తొలి బోనం జాతర కరపత్రం ఆవిష్కరించడం జరిగింది.కుమ్మరి సంఘం భువనగిరి జిల్లా 16 మండలాల కులస్తులకు జిల్లా కార్యవర్గం నూతన కమిటీ అందరి కులస్తులను ఒక వేదిక



దగ్గరకు తీసుకురావడానికి బుధవారం రోజున రాష్ట్ర నాయకుల సమక్షంలో అడహాక్ కమిటీ కన్వీనర్ గా దరిపల్లిప్రవీణ్‌కుమార్‌నిఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తదనంతరం కో కన్వీనర్ గా ఓరుగంటి గోపాల్ ని ఎన్నుకోవడం జరిగింది.మరియు కమిటీ సభ్యులుగా డీసీఎంతాడూరిఆంజనేయులు,చిన్నగారి బలరాం, తాడూరి రాజ్ కుమార్,తాడూరి బాల మల్లయ్య,అల్లం దుర్గా రమేష్,వంగూరి రాజు, విఠల్ స్వామి, గుమ్మడెల్లిరమేష్,చిన్నగారికృష్ణ,మహేష్.

ఈ సందర్భంగా అడహాక్ కమిటీ కన్వీనర్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ

కుమ్మరి తొలి బోనాలను జూన్ నెల 26వ తారీకు గురువారం రోజున శ్రీశ్రీశ్రీ కనకాల కట్ట మైసమ్మ గుడి లోయర్ ట్యాంక్ బండ్ హైదరాబాద్ నందు నిర్వహిస్తున్నామనిఆరోజునతెలంగాణరాష్ట్రనలుమూల ల నుండి కుమ్మరులు అందరూ పాల్గొని తొలి బోనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అడహాక్ కమిటీ కో కన్వీనర్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ అన్నారు. భువనగిరి,పోచంపల్లి,బీబీనగర్,యాదగిరిగుట్ట తో పాటు అన్ని మండలాల కుమ్మరి సంఘం అధ్యక్షులు కార్యదర్శులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ప్రజల భద్రత కోసం అభయ మిత్ర - సి.ఐ. బండారి కుమార్

**జనసముద్రం న్యూస్ వెంకటాపురం జూన్ 19:**

వెంకటాపురం మండల కేంద్రంలోని అతిథి గ్రుహం ఆవరణలో బుధవారం అభయ మిత్ర కార్యక్రమాన్ని పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని సీ.ఐ. బి. కుమార్ మాట్లాడుతూ.. నూతన కమ్యూనిటీ కనెక్ట్ విటిలో భాగంగా అభయ మిత్ర ద్వారా పోలీసుల సేవలు వినియోగించుకోవాలని కోరారు. ఎక్కడ ఏ సమస్య తలెత్తిన పోలీస్ శాఖ ద్వారా, ప్రజా సహకారంతో పరిష్కరించేందుకు తమ శాఖ సిద్ధంగా ఉంటుందన్నారు. ప్రస్తుత సమాజంలో మాదక ద్రవ్యాలు, గంజాయి, సైబర్ నేరాలు, ఫోక్సో నేరాలు, వృద్ధ తల్లిదండ్రులపై నిర్లక్ష్యం వహించడం, ఇంకా అనేక చట్ట విరుద్ధ కార్యక్రమాలపై అవగాహన కల్పించి ప్రజలను చైతన్యవంతం చేయటమే పోలీస్ శాఖ అభయ మిత్ర అని తెలిపారు.

రైతులను పీడిస్తున్న నకిలీ విత్తనాలు పట్ల అప్రమత్తంగా ఉండాలని, విత్తనాలు కొనుగోలు చేసే ముందు తగు జాగ్రత్తలు తీసుకోవాలని, రసీదులు పొందాలని ఇంకా అనేక జాగ్రత్తలపై అవగాహన





కల్పించారు. అలాగే గోదావరి వరదలు సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వాగులు పొంగి నప్పుడు వరదల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. బడి వయసు పిల్లలు ను,బడికి పంపించాలని, గ్రామీణ యువత విద్య, ఉద్యోగ ఉపాధి రంగాలలో ముందుకు సాగాలని సూచించారు. గ్రామాల్లో గంజాయి, గుడుంబా, జూదం, ఆన్లైన్ బెట్టింగ్ వంటి చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, ప్రస్తుత సమాజంలోగంజావిస్తరిస్తున్నదని,దానినిఅరికట్టవలసి న బాధ్యత ప్రజలపై ఉందని, అన్నారు.

సైబర్ నేరాలు రోజు రోజుకు పెరిగిపోతున్నాయని, అపరిచిత నెంబర్ ల నుండి వచ్చే లింకులు, పట్ల అప్రమత్తంగాఉండాలని, సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు.ఫోక్సోచట్టంపట్ల ప్రజలకు అవగాహనతో ముందుకు సాగాలని, లేనట్లయితే చట్ట పరిధిలో కఠినంగా వ్యవహరించవలసి వస్తుందని, ఫలితంగా జీవితాలు నాశనం చేసుకోవద్దని కోరారు. సైబర్ నేరాలు బారిన పడిన బాధితులు వెంటనే 1930 నెంబర్ కు ఫోన్ చేసి, నగదు రక్షణ పొందవచ్చునని తెలిపారు. డయల్ 100 నెంబర్ కు ఏ సమయంలో అయినా ఫోన్ చేసి సహాయం పొందవచ్చునని తెలిపారు. వెంకటాపురం పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ కె.తిరుపతిరావు అభయ మిత్ర సమావేశంలో అనేక అంశాలపై సుదీర్ఘంగా అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమంలో వెంకటాపురం పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ బండారి కుమార్, వెంకటాపురం పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ కే. తిరుపతిరావు, శిక్షణ ఎస్.ఐ సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పేదింటికి ఆసరా కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్-:ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్





**జనసముద్రం న్యూస్ దేవరకొండ. జూన్ 19**

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ చందంపేట మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు భూమి పూజ చేసిన దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్ అనంతరం చందంపేట మండలానికి సంబంధించిన కళ్యాణ లక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు స్వయంగా పంపిణీ చేయడం జరిగింది.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మీ ఇంటి పెద్దకొడుకుగా చెబుతున్నా అర్హులైన ప్రతీ ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇప్పించే బాధ్యత నాదీ.

మొదటి విడతలోఇందిరమ్మ ఇండ్లు రాలేదని ఎవరు అధైర్య బాధపడవద్దు. విడతల వారీగా అర్హులైన ప్రతీ ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు వస్తాయి అని పేర్కొన్నారు. ఇళ్ల లేని పేదలకు గృహ నిర్మాణం కల నెరవేర్చే ఇందిరమ్మ ఇండ్లు పథకం ఎంతో గొప్పది. ఈ పథకం ద్వారా వేలాది మంది ఆశ్రయహీనులు సొంత ఇంటి కలను సాకారం చేసుకుంటున్నారు. ప్రతి లబ్ధిదారుడు తన ఇంటిని సురక్షితంగా, భవిష్యత్తును బలపరిచేవిధంగానిర్మించుకోవాలి అని సూచించారు..

ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న ప్రజా ప్రతినిధులు,వివిధ అనుబంధ సంఘాల నాయకులు, మండలపార్టీఅధ్యక్షులు,బ్లాక్‌కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ జడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ కో ఆప్షన్ సభ్యులు, కార్యకర్తలు, నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బీబీనగర్ చెరువులో ఈతకు వెళ్లి యువకుడు గల్లంతు యువకుడి మృతదేహాన్ని వెలికి తీసిన అగ్నిమాపక సిబ్బంది

**యాదాద్రి భువనగిరి జిల్లా (జూన్.19)**
**జనసముద్రం న్యూస్ బీబీనగర్:-**

సికింద్రాబాద్ బుద్ధ నగర్ వారసుగూడ చెందిన వెల్ల నంద కుమార్ తన భార్య నందిని వివాహం చేసుకొని ఈరోజుకు అనగా బుధవారం నాటికి నెల రోజులు అయినందున దర్శన నిమిత్తం శ్రీ యాదగిరి లక్ష్మీనరసింహస్వామి దర్శనం చేసుకుని సికింద్రాబాద్ బయలుదేరగా మార్గమధ్యంలో బీబీనగర్ పెద్ద చెరువులో సరదాగా గడుసుదామనుకొని ఈత కొట్టడానికి వెళ్లిన నంద కుమార్ చెరువులో గల్లంతవ్వడం జరిగింది.

ఇట్టి సమాచారం బీబీనగర్ పోలీస్ స్టేషన్ లో మృతుడి బంధువులు ఇవ్వగా వెంటనే చెరువు దగ్గరికి వచ్చి బంధువులతో సమాచారం తీసుకొని పోలీసులు అగ్నిమాపక సిబ్బందిని రప్పించి,వెతికి మృతదేహాన్ని బయటకు తీసి భువనగిరి ఏరియా హాస్పిటల్ కు తరలించారు.ఇట్టి సమాచారం తెలిపిన బీబీనగర్ ఎస్సై అమర్ సింగ్ పోలీస్ సిబ్బంది



Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram

# జిల్లా మహాసభల పోస్టర్ ఆవిష్కరణ



జనసముద్రం న్యూస్
రామకృష్ణాపూర్ జూన్ 19

భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) మంచిర్యాల జిల్లా 4 వ మహాసభల పోస్టర్లను రామకృష్ణపూర్ సిపిఐ పార్టీ కార్యాలయంలో బుధవారం ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా సీపీఐ పార్టీ పట్టణ కార్యదర్శి మిట్ట పెల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ ఈనెల 21,22 తేదీలలో మంచిర్యాల జిల్లా నాలుగవ మహాసభలు
మంచిర్యాలలో నిర్వహించడం జరుగుతుందని
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా లు గా రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కోనమనేని సాంబశివరావు,పార్టీ జాతీయ నాయకులు కామ్రేడ్ చాడ వెంకటరెడ్డి,రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేని శంకర్,సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య పాల్గొననున్నారు.
కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానాలు అమలు పరచాలని ఈ మహాసభలో తీర్మానాలు చేస్తూ ప్రజా పోరాటాలు ఉధృతం చేస్తూ ప్రజల మౌలిక సదుపాయాల కోసం నూతన బొగ్గు గనులను పునరుద్ధరించి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, అదేవిధంగా సింగరేణి కార్మికుల సొంతింటి కల నెరవేర్చాలని పెర్క్స్ పై ఇన్కమ్ టాక్స్ యాజమాన్యమే భరించాలని తదితర అంశాలపై ఈ మహాసభలలో చర్చలు జరిపి అనేక తీర్మానాలు చేయడం జరుగుతుందని అన్నారు.
ఈనెల 21న సాయంత్రం భారీ ప్రదర్శన,బహిరంగ సభ జరుగును అని ఈ బహిరంగ సభకు ప్రజలు కార్యకర్తలు, ప్రజా సంఘాలు, యూనియన్, విద్యార్థి యువజన మహిళా సంఘాలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ నాయకులు నక్క వెంకటస్వామి,కాదండి సాంబయ్య,మదాసు శంకర్,కొమురెల్లి, మారపెల్లి రవి, మామిడి గోపీ,గాజుల మణెమ్మ,ఏనుగుల చిరంజీవి,కారుకురి రాయలింగు,మద్దెల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ సదస్సుల ద్వారా భూ సమస్యలు పరిష్కారం:-అదనపు కలెక్టర్ వీరారెడ్డి

యాదాద్రి భువనగిరి జిల్లా (జూన్19)
జనసముద్రం న్యూస్ భువనగిరి:

భూ సమస్యలు ఉన్న పతి రైతు గ్రామ రెవెన్యూ సదస్సులో దరఖాస్తు చేసుకుంటే భూ భారతి చట్టం ద్వారా భూ శాశ్వత పరిష్కారం అవుతుందని రెవెన్యూ అదనపు కలెక్టర్ జి.వీరారెడ్డి అన్నారు.
యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం అనంతారం గ్రామంలో రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో బుధవారం రోజున నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సులో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ జి.వీరారెడ్డి పాల్గొన్నారు.
ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ జి. వీరారెడ్డి మాట్లాడుతూ
ధరణి ద్వారా కానీ భూ సమస్యలకు ప్రభుత్వం కొత్త గా భూభారతి (ఆర్ ఓ ఆర్ చట్టం) అమలులో భాగంగా రెవిన్యూ అధికారులే మీ గ్రామానికి వచ్చి భూ సమస్యలు పరిష్కరిస్తారని,రెవెన్యూ సదస్సు కు వచ్చిన రైతులను వారి భూ సమస్యలను అడిగి




తెలుసుకున్నారు.రైతులు భూ సమస్యలు ఉంటే సమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ సదస్సులో దరఖాస్తు చేసుకోవాని అయన సూచించారు.
రిజిస్ట్రేషన్,మార్పులు,చేర్పులు,ఏమైనా చిన్న చిన్న సమస్యలు ఉంటే మీ గ్రామంలోనే మీ ఇంటి దగ్గరకే వచ్చిరెవెన్యూఅధికారులుసమస్యపరిష్కరిస్తారన్నారని, భూ భారతి లో దరఖాస్తు పెట్టుకుంటే రైతులు అందజేసిన రోజే రెవెన్యూ అధికారులు మీ గ్రామంలోనే పరిశీలించి,కోర్టు పరిధిలో ఉన్న ఆర్జీల మినహా మిగతా వాటిని పరిష్కరిస్తారన్నారని జెసి తెలిపారు. భువనగిరి తహశీల్దార్ అంజిరెడ్డి మాట్లాడుతూ రెవెన్యూ సదస్సులో తీసుకున్న దరఖాస్తులను అదే రోజు గ్రామంలో పరిశీలించి అవసరం అయితే క్షేత్రస్థాయిలో విచారిస్తారన్నారు.
భూభారతి సేవలు గ్రామంలో రైతులు సద్వినియోగం చేసుకోవాలని,రైతులభూసమస్యలుపరిష్కరించేందు కుచట్టప్రకారంరైతులకుమేలుచేయడంజరుగుతుంద ని తహశీల్దార్ రెవెన్యూ సదస్సుల ద్వారా
భూ సమస్యలు పరిష్కారం అవుతాయని తెలిపారు.
ఈ రెవెన్యూ సదస్సులో మండల డిప్యూటీ తహశీసల్దార్ కోట్ల కళ్యాణ్,సీనియర్ అసిస్టెంట్ సిహెచ్ లోకేందర్ రెడ్డి,మండల సర్వేర్ ట
కనకారావు,మండలరెవెన్యూఇన్స్పెక్టర్వి.బలరాం, జూనియర్అసిస్టెంట్రోజా,శ్రీకాంత్,రాజు,నవనీత, రైతులునాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చిన్న సన్నకారు రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్

- రైతుబంధు వచ్చేవరకు ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం.
- సహకార బ్యాంక్ వైస్ చైర్మన్ దేవరంపల్లి వెంకటేశ్వర్ రెడ్డి.

మహేశ్వరం, జూన్ 19, జనసముద్రం న్యూస్:

చిన్న సన్న కారు రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుందని మహేశ్వరం సహకార బ్యాంకు వైస్ చైర్మన్ దేవరంపల్లి వెంకటేశ్వర రెడ్డి ధ్వజమెత్తారు. రాష్ట్రంలో అన్ని ప్రాంతాలలో రైతులకు రైతు బందును వేస్తున్నారని మహేశ్వరం మండల రైతులకు రైతుబంధును ఎందుకు వేయడం లేదని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. బుధవారం మహేశ్వరం మండల కేంద్రంలో జరిగిన విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే ఉన్నందుననే మహేశ్వరం మండలంలో రైతుబంధు ను నిలిపివేయడం జరిగిందని ఆయన ఆగ్రహం వ్యక్తపరిచారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ రైతులను అనేక రకాలుగా మోసం చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. మహేశ్వరం మండలంలో 13, 470 మంది రైతులు





రైతుబంధు కోసం ఎదురు చూస్తున్నారని వారందరి ఖాతాలలో డబ్బులను జమ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. గత ప్రభుత్వంలో కేసీఆర్ నాయకత్వంలో ఏనాడూ రైతులను విస్మరించలేదని వారు గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రెండు మూడు రోజులలో రైతుల ఖాతాలలో డబ్బులను జమ చేయాలని లేనిచో రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలను చేపడతామని, కాంగ్రెస్ పార్టీ నాయకులను గ్రామాలలో తిరగనియ్యమని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆంగోతు రాజు నాయక్, సీనియర్ నాయకులు కరోల్ల చంద్రయ్య ముదిరాజ్ మాట్లాడుతూ.. రైతులకు న్యాయం జరగని పక్షంలో చలో అసెంబ్లీ కార్యక్రమాన్ని చేపడతామని వారు తెలిపారు. అనంతరం తాసిల్దార్ సైదులుకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వర్కల యాదగిరి గౌడ్,నాయకులు అంబయ్య యాదవ్, ఆనందం, నవీన్, దేవులా నాయక్, మాజీ కో-ఆప్షన్ సభ్యుడు సయ్యద్ అదిల్ అలీ, పిఎసిఎస్ డైరెక్టర్ కాడమోని ప్రభాకర్, మాజీ సర్పంచులు స్లీవారెడ్డి, ప్రభాకర్ రెడ్డి, గుత్తి పాండు, మాజీ ఎంపిటిసి రాయప్ప, మాజీ ఉపసర్పంచ్ పోతుల నర్సింగ్ పటేల్, గ్రామ శాఖ అధ్యక్షుడు దుద్దు కృష్ణ యాదవ్, బొల్లు శ్రీశైలం, ఆంజనేయులు గౌడ్, రైతు వంగూరి మల్లయ్య పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# భారతదేశంలో నిరుపేద ఎస్సీ లపై జరుగుతున్న దాడులను అరికట్టాలి

- అక్రమ కేసులు పెడుతూ ఇబ్బందులు పెడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలి
- నేషనల్ ఎస్ సి కమిషన్ చైర్మన్ మరియు సెక్రటరీ ని కలిసి వినతిపత్రం సమర్పించిన
- రాష్ట్ర అధ్యక్షులు గవ్వల శ్రీకాంత్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోట శివ శంకర్

జనసముద్రం న్యూస్ జూన్ 19
(ఖానాపూర్ నియోజకవర్గం)

నిరుపేద ఎస్సీలపై, ఎస్సీ నాయకులపై పెడుతున్న అక్రమ కేసులపై పూర్తి విచారణ జరిపించాలనీ అక్రమ కేసుల నుంచి నిరుపేద ఎస్సీలను, ఎస్సీ ప్రజల హక్కుల కోసం పోరాటం చేస్తున్న సంఘ నాయకులను, సంఘ సేవకులను కాపాడండి... అంటు గవ్వల శ్రీకాంత్ కోట శివశంకర్ డిమాండ్ చేశారు.
తెలంగాణ ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు గవ్వల శ్రీకాంత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోట శివశంకర్ ఢిల్లీలో నేషనల్ ఎస్సీ కమిషన్ చైర్మన్ మరియు సెక్రెటరీ సీనియర్ ఐఏఎస్ ఆఫీసర్ గుండె శ్రీనివాస్ ఐఏఎస్ ని మంగళవారం ఢిల్లీలో మర్యాదపూర్వకంగా కలిసి భారత దేశంలో ముఖ్యంగా తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో నిరుపేద ఎస్సీలపై అనేక తప్పుడు కేసులు అక్రమ కేసులు బనాయిస్తున్నారని నిరుపేద ఎస్సీ ప్రజల కోసం ఎస్సీ విద్యార్థుల యువజనుల కోసం పనిచేస్తుంటే సంఘ నాయకులపై తప్పుడు



కేసులు పెడుతున్నారని మరియు మహిళలతో తప్పుడు కేసులు పెట్టి సంఘంలో చెడ్డ పేరు తీసుకువచ్చే విధంగా సంఘసేవకులను ఇబ్బందుల గురి చేస్తున్నారని దీనిపై దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల డీజీపీలతో ముఖ్యంగా తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర డిజిపి లతో సమావేశం నిర్వహించి నిరుపేదఎస్సీలపైజరుగుతున్నదాడులనుఅరికట్టాలని నిరుపేదఎస్సీప్రజలపైతప్పుడు కేసులను అరికట్టాలని
ఎస్సీ ప్రజల కోసం నీతి నిజాయితీగా పోరాటం చేస్తున్న సంఘ సేవకులను తెలంగాణ ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ విద్యార్థి యువజన సంఘం నాయకులను కాపాడాలని వారికి నేషనల్ ఎస్సీ కమిషన్ అండగా ఉండాలని చైర్మన్ మరియు సీనియర్ ఐఏఎస్ ఆఫీసర్ గుండె శ్రీనివాస్ శ్రీనివాస్ ఐఏఎస్ ని కలిసి భారత దేశంలో ఎస్సీలపై జరుగుతున్నఅన్యాయాలనుఅక్రమాలనువివరించడం జరిగిందన్నారు
ప్రధానంగా మంచిర్యాలలో ఒక అధికారిపై అవినీతి ఆరోపణలు పేపర్ లలో అదే డిపార్ట్ మెంట్ కు చెందిన కింది అధికారులు పై అధికారులకు చెప్పితే అదేవిధంగా అనేకమంది నుంచి కింది అధికారుల నుంచి మాముళ్ళు తీసుకుంటున్నారని బహిరంగంగా ఆరోపణలు పత్రికలలో వస్తే వాటిపై పూర్తి విచారణ జరిపించాలని పై అధికారులకు ప్రభుత్వానికి విన్నవించితే వ్యక్తిగతంగా దుచిస్తున్నారని వారికి అనుకూలంగా ఉన్న స్థానిక ఎస్ ఐ సీఐ లతో కుమ్మక్కై ఎలాంటి విచారణ చేయకుండా పాల్స్ పిటిషన్ లపై సంబంధం లేని సెక్షన్ లు పెట్టి కాంప్రమైజ్ కావాలని ఒత్తిడి చేస్తూ కోర్టుల చుట్టూ తిప్పుతున్నారని కమీషన్ కు చెప్పడం జరిగింది త్వరలో వారిని కూడ పిలిసి మాట్లాడి వారిపై కేసు లేదావిచారణకొనసాగించేఅవకాశంఉందని అన్నారు
ఈ సమావేశంలో నేషనల్ ఎస్సీ కమిషన్ చైర్మన్ మరియు సెక్రటరీ సీనియర్ ఐఏఎస్ ఆఫీసర్ గుండె శ్రీనివాస్ ని కలిసిన ప్రతినిధి బృందంలో తెలంగాణ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గవ్వల శ్రీకాంత్ కోట శివశంకర్ మరియు తెలంగాణ సింగరేణి విఆర్ఎస్ డిపెండెంట్ ఫోరం ప్రధాన కార్యదర్శి సుంకరి శ్రీనివాస్ రాష్ట్ర కార్యదర్శులు సాంబారి ప్రశాంత్ కుమార్ సూర్యవంశీ విద్యాసాగర్ తీగల శేఖర్ మహ్మద్ రహీం సెద్మకి బీమ్ రావు పాల్గొనడం జరిగింది అందరూ కలిసి మర్యాదపూర్వకంగా పూల బొకేతో కలవడం జరిగింది
అనంతరం వారు మాట్లాడుతూ కచ్చితంగా మాట్లాడుతామని అలాంటి వారిపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు

# అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (జూన్.19) జనసముద్రం న్యూస్

మీర్ పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ లోని నరసింహనగర్ కాలనీలలో 7.50 లక్షల అంచనా వ్యయంతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులను బుధవారం ప్రారంభించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్,మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధి విషయంలో అవసరమైన సహకారం అందిస్తూ ఎల్లవేళలా మీకు అందుబాటులో ఉంటానని,ఉప్పల్ నియోజకవర్గం యొక్క అభివృద్ధికి పూర్తి స్థాయిలో కృషి చేస్తానని తెలిపారు.అనంతరం ఎమ్మెల్యే కాలనీవాసుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు.కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ మాట్లాడుతూ డివిజన్ ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కార దిశగా కృషి చేస్తామని అలాగే డివిజన్ అభివృద్ధి విషయంలో సహకారం అందిస్తున్న ఎమ్మెల్యే కి మరియు డివిజన్ నాయకులకు కార్పొరేటర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ ఏఈ వేణుగోపాల్,కాలనీ ప్రెసిడెంట్ అరుణ్,రంగు ప్రసాద్,భానురి రాకేష్,విక్రమ్,వేణు గౌడ్,రామానుజం,మనీష్,శ్యామ్,ఐలవేని రాజు,వాసుచారి,నరసింహ గౌడ్,సాయి గౌడ్,సతీష్,వెంకటేష్ మరియు బిఆర్ఎస్ నాయకులు గుమ్మడి జంపాల్ రెడ్డి,నవీన్ రెడ్డి మరియు కాలనీ నాయకులు పాల్గొన్నారు.

# అక్రమ పాఠశాల అనుమతిపై పిర్యాదు



జనసముద్రం న్యూస్,దేవరకొండ జూన్19

దేవరకొండ :పట్టణ శివారులో శ్రీ చైతన్య స్కూల్ కు అక్రమంగా అనుమతి మంజూరు చేసిన ఎంఈఓ. డి ఈఓ అర్జీడిలా పై చర్యలు తీసికోవాలని విద్యార్థుల రాజకీయ పార్టీ జిల్లా అధ్యక్షుడు గిరిజన సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు బాబురామ్ బుధవారం ఢిల్లీలో జాతీయ ఎస్టీ కమిషన్ కు ఫిర్యాదు చేసారు పాఠశాలకు 100 మీటర్ల లోపే భార్ షాప్ ఫంక్షన్ హల్ ఉన్నాయని అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని ఫిర్యాదులో పేర్కొన్నారు

# రాజీవ్ గృహకల్పలో అమ్మ మాట - అంగన్వాడి బాట -కార్యక్రమంలో పాల్గొన్న మాజీ కౌన్సిలర్ మెట్టు బాల్ రెడ్డి

మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (జూన్.19) జనసముద్రం న్యూస్

పోచారం మున్సిపాలిటీ ఆర్ జి కె లో అమ్మ మాట - అంగన్వాడిబాట ర్యాలీ నిర్వహించారు.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పోచారం మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ మెట్టు బాల్ రెడ్డి,అల్వాల్ సూపర్వైజర్ మణెమ్మ పాల్గొని చిన్నారుల చేత సామూహిక అక్షరాభ్యాసాన్ని చేయించారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తల్లిదండ్రులు మూడు సంవత్సరాల నుండి 6 సంవత్సరాల వరకు వయసు ఉన్న పిల్లలను అంగన్వాడి కేంద్రాలలో చేర్పించాలని,చిన్నప్పటినుండే చేర్పించినట్లయితే అంగన్వాడికేంద్రంలో టీచర్లు చిన్నారులకు ఆటపాటలతో పాటు,విద్యాబుద్ధులను నేర్పిస్తారు.తమ పిల్లల బంగారు భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని మూడు సంవత్సరాల



వయస్సు రాగానే అంగన్వాడి కేంద్రాలలో తల్లిదండ్రులు తమవిధిగాకర్తవ్యంగా చేర్పించాలి అన్నారు.
ఈ కార్యక్రమంలో ఆర్జికే అంగన్వాడీ టీచర్ ధనలక్ష్మి, సాధన చైతన్య ఫ్రీ స్కూల్ ట్రైనర్,విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# దళిత మహిళపై దాడి చేసిన కాంగ్రెస్ గుండాలను వెంటనే అరెస్టు చేయాలి.



జనసముద్రం న్యూస్ జూన్ 19

మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం మాదిగ జేఏసీ నాయకులు కామపెల్లి మండలం పెంజరమడుగులో దళిత మహిళపై జరిగిన దాడిని ఖండించారు.
అసభ్య పదజాలంతో మహిళలను కులం పేరుతో దూషిస్తూ, కర్రలతో దాడి చేసిన కాంగ్రెస్ నాయకులు వారి నుండి తప్పించుకొని పరిగెడుతున్న మహిళలను వెంబడించి మరీ దాడి చేసిన కాంగ్రెస్ నాయకులు దళిత మహిళల పట్ల దాడి చేసిన రాంబాబు, సత్యనారాయణ అనే కాంగ్రెస్ నాయకుల పట్ల కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేసిన బాధితులు బయ్యారం మండలం మాదిగ జేఏసీ నాయకులు దళిత మహిళపై చేసిన దాడిని తీవ్రంగా ఖండించారు. నా తండ్రిని ఎందుకు కొట్టారని ప్రశ్నించినందుకే ఈ దారుణానికి పాల్పడ్డారని కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను వెంటనే ఆపివేయాలని ఖండించారు ఎవరి అండదండలతో ఇలాంటి అరాచకాల పాల్పడుతున్నారు. ఇల్లందు నియోజకవర్గంలోని ప్రజలందరూ గమనిస్తున్నారని హెచ్చరించారు. ఇలాంటి దాడులకు పాల్పడితే తెలంగాణలోని అన్ని జిల్లాల ప్రజలు పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని డిమాండ్ చేశారు ప్రభుత్వం వెంటనే స్పందించి దాడికి పాల్పడిన కాంగ్రెస్ గుండాలను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో ముందు ముందు కాలంలో ఈ ఉద్యమాన్ని ఇంకా ఉధృతం చేస్తామని మాట్లాడారు ఎవరైతే దళిత మహిళపై దాడి చేశారో వారిని వెంటనే కఠినంగా శిక్షించాలి అన్నారు ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ బయ్యారం వైస్ చైర్మన్ గంగుల సత్యనారాయణ మాదిగ జేఏసీ నాయకులు బైగల వీరబాబు కస్తాల నవీన్ కస్తాల శ్రీను నాగేష్ సీతారాములు మరియు దళిత మహిళలు పాల్గొన్నారు.

# స్పోర్ట్స్ స్కూల్లో ప్రవేశాలకు విద్యార్థులకు ఎంపిక

జనసముద్రం న్యూస్ జూన్ 19

గంగారం మండలం.2025-2026 విద్యా సం.రానికి గాను హకీంపేట.కరీంనగర్.ఆదిలాబాద్ స్పోర్ట్స్ స్కూల్ లో నాలుగవ తరగతిలో ప్రవేశాలకు సంబంధించి కొత్తగూడ.గంగారం మండలాలకు చెందిన విద్యార్థుల ఎంపిక కొత్తగూడ మోడల్ స్పోర్ట్స్ స్కూల్లో పిడి కొమ్మాలు ఆధ్వర్యంలో నిర్వహించినట్లు కొత్తగూడ గంగారం మండలాల విద్యాశాఖాధికారాలు గుమ్మడి లక్ష్మి నారాయణ. ఎ.రమాదేవి లు తెలిపారు



# మాచర్ల మండలం సర్వేయర్ గా ఎన్.సాల్మన రాజు నియామకం. ఉత్తర్వులు జారీ చేసిన పలనాడు జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు.




మాచర్ల: జూన్ 19 , జనసముద్రం న్యూస్

మాచర్ల నియోజకవర్గం, మాచర్ల మండలం సర్వేయర్ గా, జిల్లా సర్వే, మరియు ల్యాండ్ రికార్డ్స్ అధికారి, పల్నాడు వారి ఉత్తర్వుల మేరకు మాచవరం మండల సర్వేయర్ గా పనిచేసిన యన్. సాల్మాన్ రాజు అనువారిని, మాచర్ల మండల సర్వేయర్ గా నియమించుచూ కలెక్టర్ అరుణ్ బాబు ఉతర్వులు జారి చేసియున్నారు.ఈ సందర్భంగా బుధవారం రోజు మాచర్ల తాసిల్దార్ బి. కిరణ్ కుమార్ కి తన నియామక పత్రం అందజేసి బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ కార్యాలయ సిబ్బంది, సాల్మన్ రాజుకి శుభాభినందనలు తెలియజేశారు.

# కాంగ్రెస్ పాలనలో మెడికల్ కళాశాలల భవితవ్యం ప్రశ్నర్థకం

- పాలన వదిలేసి ప్రతీకార చర్యలతోనే ఈ దుస్థితి.
- ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కళ్ళు తెరవాలి జిల్లా పరిషత్ తొలి ఛైర్ పర్సన్ దావ వసంత సురేష్



జగిత్యాల జూన్ 19
జనసముద్రం న్యూస్ జిల్లా స్టాఫర్

జగిత్యాల మెడికల్ కాలేజీలో మౌలిక వసతులు లేక జాతీయ వైద్య మండలి నోటీసులు జారీ చేసిన సందర్భంగా జగిత్యాల జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్ దావ వసంతసురేష్ మీడియా సమావేశం నిర్వహించారు

**ఈ సందర్భంగా మాట్లాడుతూ**

బిఆర్ఎస్ ప్రభుత్వం ఎంతో ముందు చూపుతో ప్రారంభించిన ప్రభుత్వం మెడికల్ కాలేజీల భవితవ్యం రేవంత్ రెడ్డి పాలనలో ప్రశ్నార్థకంగా మారిందనీ అన్నారు.జగిత్యాల జిల్లా మెడికల్ కాలేజ్ కు నోటీసులు రావడం సిగ్గుచేటు అని అన్నారు.

జగిత్యాల జిల్లా మెడికల్ కాలేజీ తో పాటు 26 మెడికల్ కాలేజీల్లో నిబంధనలకు అనుగుణంగా సౌకర్యాలు వసతులు లేకపోవడంపై ఈ నెల 18 న ఎన్ యం సి ముందు ప్రత్యక్షంగా హాజరుకావాలని హెల్త్ సెక్రటరీ, డీఎంఈ కి నోటీసులు ఇవ్వడం ఈ కాంగ్రెస్ ప్రభుత్వం చేతగానితనానికి నిదర్శనం అని అన్నారు.

2014లో స్వరాష్ట్రం ఏర్పడ్డ నాటికి తెలంగాణలో ఐదు ప్రభుత్వ 15 ప్రైవేట్ మెడికల్ కాలేజీలు వాటిలో 2850 ఎంబిబిఎస్ సీట్లు మాత్రమే ఉండేవి అని అన్నారు, తెలంగాణ ఏర్పాటు అనంతరం తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఒక్కో జిల్లాకు ఒక్క మెడికల్ కాలేజీ ఏర్పాటు చేయడంతో 2023 అక్టోబర్ నాటికి మొత్తం కళాశాలల సంఖ్య 56 సీట్ల సంఖ్య 8340 కి చేరింది అప్పటికి కెసిఆర్ ప్రభుత్వం మరో 8 మెడికల్ కాలేజ్లు మంజూరు చేయడంతో మొత్తం సీట్ల సంఖ్య 9140 కి చేరింది కానీ కెసిఆర్ సంకల్పానికి ఈ కాంగ్రెస్ ప్రభుత్వం తూట్లు పోడుస్తుందని అన్నారు. వైద్య కళాశాలలో కనీసం వసతులు కల్పించలేని దుస్థితిలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఉందని అన్నారు.

కెసిఆర్ నాయకత్వంలో మొదటి జగిత్యాల మెడికల్ కాలేజ్ కు పెర్మిషన్ వచ్చింది,

ఇవాళ కనీస అవసరాలు లేని దుస్థితి ఈ కాంగ్రెస్ ప్రభుత్వం లోఎందుకు వచ్చింది.ఇప్పుడు ఉన్న నాయకులు ఎందుకు నోరు మెదపడం లేదు అని ప్రశ్నించారు.

అప్పట్లో జగిత్యాల జిల్లాకు మెడికల్ కాలేజీ వస్తదా అనిఅన్ననాయకులు...కేసీఆర్సారధ్యంలోకల్వకుంట్ల కవితక్క కృషి తో జగిత్యాల జిల్లాకు మెడికల్ కాలేజీ నీ సాధించుకున్నామని

ఈ సందర్భంగా గుర్తు చేశారు. అప్పటి వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు హయాంలో మెడికల్కాలేజీకుఅన్నిఅనుమతులుసాధించుకున్నా మని అన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 18 నెలలైనా కూడా కేసీఆర్ ని విమర్శిస్తూనే ఉన్నారు కానీ పాలన మీద దృష్టి సాదించడం లేదని అన్నారు.

రేవంత్ రెడ్డి పాలనను గాలికి వదిలేసి ప్రతికార రాజకీయాలు చేస్తున్నారని ఇప్పటికైనా కళ్ళు తెరిచి జగిత్యాల జిల్లా మెడికల్ కాలేజీకి కావలసిన నిధులు విడుదల చేసి,మౌలిక సదుపాయాలు కల్పించి ఎన్ యంసి నిబంధనలకు అనుగుణంగా అన్ని సౌకర్యాలు కల్పించి విద్యార్థి జీవితాలను నిలబెట్టాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో పాక్స్ చైర్మన్ మహిపాల్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ మహేష్,మాజీ కౌన్సిలర్ దేవేందర్ నాయక్,సీనియర్ నాయకులు వెంకటేశ్వర్ రావు, రిజ్వాన్, అనురాధ,బాలే చందు తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారానికే భూ భారతి చట్టం

చిగురుమామిడి జనసముద్రం న్యూస్ జూన్ 19 :



రాష్ట్రప్రభుత్వంభూసమస్యలపరిష్కారానికే భూభారతి చట్టం2025ను ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తుందని, భూ సమస్యలు ఉన్న రైతులు భూభారతి రెవెన్యూ సదస్సులనుసద్వినియోగంచేసుకోవాలని కరీంనగర్ రెవెన్యూఅడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్ తెలిపారు.

బుధవారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం రామంచ గ్రామంలో తాసిల్దార్ ముద్దసాని రమేష్ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సును అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్,ఆర్డీఓ మహేశ్వర్ లు ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు భూ సమస్యలు ఉన్న రైతులతో మాట్లాడారు.

దరఖాస్తు చేసుకున్న రైతుల సమస్యలను రెండు నెలల్లో విచారణచేసిపరిష్కరించేదిశగారెవిన్యూ అధికారులు నిరంతరం పనిచేయాలని సూచించారు.

గ్రామాల్లో నిర్వహిస్తున్న భూభారతి రెవెన్యూ సదస్సులకురైతులనుంచిఅనుహ్యస్పందనలభిస్తుంద నితహసీల్దార్ అడిషనల్ కలెక్టర్ కు వివరించారు.

రామంచ గ్రామంలో 154దరఖాస్తులను రైతుల నుండి స్వీకరించినట్లు పేర్కొన్నారు. రైతులు ఇచ్చిన దరఖాస్తులను పరిశీలించి, రైతులతో మాట్లాడారు.

మాష్టిన్ కాలనీలో ఉన్న నిరుపేదలకు ఇండ్ల స్థలాలతో పాటు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి ఆదుకోవాలని దర్శనం నలగొండ అడిషనల్ కలెక్టర్ ముందు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కరీంనగర్ఆర్డీవోమహేశ్వర్, హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి,ఆర్ఐలు అరుణ్,తార,రైతులు వంటకాల సంపత్ రెడ్డి, కొండంమహిపాల్రెడ్డి,దొబ్బలబాబు,దొబ్బల బిక్షపతి, కాత తిరుపతి, వరుగుల ఐలయ్య,కూన రాజమౌళి, సిద్దెంకి అనిల్,తదితరులు పాల్గొన్నారు.

# ఇంట్లోనే మహిళలకు స్వయం ఉపాధి కల్పించేలా ప్రభుత్వం కృషి చేస్తుంది – ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

జనసముద్రం న్యూస్ ప్రతినిధి తాండూరు జూన్ 19 )





తాండూరు ఎంపీడీవో కార్యాలయంలో యాలాల్, పెద్దేముల్,తాండూరు మండలాల లబ్ధిదారులకు మరియు మున్సిపల్ కార్యాలయంలో తాండూరు పట్టణ లబ్ధిదారులకు అల్పసంఖ్యాక వర్గాల ఆర్థిక సంస్థ ఇందిరమ్మ అల్పసంఖ్యాక మహిళ శక్తి – రేవంత్ అన్నాకా భరోసా పథకం ద్వారా 150 మంది ముస్లిం మహిళలకు కుట్టుమిషన్ లను పంపిణీ చేసిన తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడే మహిళా సాధికారత సాధ్యమవుతుందని అన్నారు.

ఇంట్లోనే ఉంటూ కుట్టు మిషన్ ద్వారా మహిళలు ఆదాయం ఆర్జించే విధంగా పని చేయాలని తేలిపారు.దీంతోఆర్థికస్వావలంబనసాధ్యమవుతుంద ని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఎక్కువ ప్రాధాన్యం ఇస్తుందని తేలిపారు.ఫ్రీ బస్సు,సిలిండల్ సబ్సిడీ,ఇందిరమ్మ ఇళ్ళు,వడ్డీ లేని రుణాలిచ్చిన మహిళలకే ఇస్తున్నామని తేలిపారు.150 మంది మహిళలు ఆర్థికంగా ఎదగాలని అన్నారు.తాండూరు లో నిరుపేదలు ఎక్కువగా ఉన్నారని అన్నారు. 150 కుట్టు మిషన్ లతో పాటు, ఇంకా 200 కుట్టు మిషన్లు మంజూరు చేయాలని అడిగిన వెంబడే మంజూరు చేసిన జిల్లా పిడి రాజేశ్వరికి తాండూరు మహిళసోదరీమణులతరుపునప్రత్యేకృధన్యవాదాలుతే లిపారు.రోజురోజుకిడిజైన్లుమారుతున్నాయని.

కొత్వాల్ని కోరేదేమంటే నైపుణ్యం కోసం మహిళలకు ట్రైనింగ్ ఇవ్వాలని అన్నారు.

తాండూరులో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటు చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్,ఫైనాన్స్ కమిషన్ మెంబర్ రమేష్ మహారాజ్,టిపిసిసి ప్రధాన కార్యదర్శి ధారాసింగ్ నాయక్,ఏఎంసీ చైర్మన్ పట్లోళ్ల బాల్ రెడ్డి,తాండూరు పట్టణ అధ్యక్షుడు హబీబ్ లాల,జిల్లా మైనారిటీ కార్పొరేషన్ పిడి రాజేశ్వరి, ప్రజాప్రతినిధులు,అధికారులు,నాయకులు,లబ్ధిదారు లు పాల్గొన్నారు.

# రైతన్నలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం పనితీరు

- రైతు భరోసా నిధుల జమతో రైతన్నల కుటుంబాల్లో సంతోషం..
- రెండు లక్షల రుణమాఫీ చేసి దేశానికే ఆదర్శం..
- సంక్షేమ పథకాల అమలుతో స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ దే గెలుపు..
- విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మాజీమండల అధ్యక్షుడు దొబ్బల బిక్షపతి..

చిగురుమామిడి జనసముద్రం న్యూస్ జూన్ 18:



తెలంగాణ రాష్ట్రంలోని రైతన్నలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలుస్తుందని,దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తూ దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మాజీ మండల అధ్యక్షుడు దొబ్బల బిక్షపతి తెలిపారు.బుధవారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం రామంచ గ్రామంలో బిక్షపతి మీడియాతో మాట్లాడుతూ రైతు నేస్తం కార్యక్రమాన్ని ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి రైతులకు రైతు భరోసా నిధులు జమ చేయడంతో రైతులుసంతోషంగాఖరీఫ్సాగుకుసన్నద్ధమవుతున్నార ని చెప్పారు.ఎన్నికలకు ముందు రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీల హామీలను తక్కువ సమయంలోనే ఒక్కొక్కటిగా నెరవేస్తూ ప్రజల మన్ననలుపొందిందని గుర్తు చేశారు.

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,ఉచితంగా 200యూనిట్ల గృహ జ్యోతి,రెండు లక్షల రుణమాఫీ,ఐదువందల గ్యాస్ సబ్సిడీ, సన్నబడ్లకు 500బోనస్, ప్రతి కుటుంబానికి ఆరోగ్య శ్రీ, రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి సన్నబియ్యం పంపిణీ, అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు, అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డు మంజూరు,

రాజీయువ వికాస్ ము పథకాలను ప్రతి గడపకు తీసుకెళ్లి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని గ్రామాల్లో జెండా ఎగురవేయాలని వారు కోరారు.

గత ప్రభుత్వం మాటలకే పరిమితమైందని,లక్షల కోట్ల అవినీతికి పాల్పడి పేద ప్రజలకు అన్యాయం చేసిందని సంజీవ్ మండిపడ్డారు.10సంవత్సరాల కాలంలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని, పేదలకు ఒక్క ఇల్లు ఇవ్వలేదని,దళిత బంధు బీసీ బందు పేరుతో రాష్ట్ర ప్రజలను మోసం చేసిందని బిఆర్ఎస్ ప్రభుత్వం పై ధ్వజమెత్తారు.

# వికసితభారత్ 11 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా సంకల్ప సభ

జనసముద్రం న్యూస్ జూన్19



తొర్రూర్ రూరల్ అధ్యక్షులు గట్టు రాంబాబు గౌడ్ అధ్యక్షతన మర్చంట్ వెల్ఫేర్ అసోసియేషన్ లో వికసితభారత్ 11 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా సంకల్ప సభను ఏర్పాటు చేయడం జరిగింది

ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీ ఎర్రబెల్లి ప్రదీప్ రావు. జనగామ జిల్లా అధ్యక్షులు సౌడ రమేష్ .పాలకుర్తి అసెంబ్లీ అభ్యర్థి లేగా రామ్మోహన్ రెడ్డిగారు పాల్గొన్నారు

ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథి ఎర్రబెల్లి ప్రదీప్ రావు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ 11 సంవత్సరాల పాలనలో దేశం ప్రపంచంలోనే అభివృద్ధిలో నాలుగు స్థానానికి చేరిందని గత 75 సంవత్సరాల పరిపాలనలో ఈ 11 సంవత్సరాల పాలన సుపరిపాలనగా యావత్ ప్రపంచం కొనియాడుతుందని. పేదరిక నిర్మూలనలో భారత్ ముందుందని. దేశ భద్రత విషయంలో దేశ ఆత్మగౌరవ విషయంలో రాజీలేని పోరాటంతో రాజీ లేని పోరాటంవలనదేశప్రజలుప్రశాంతంగా నిద్రపోతున్నారని. మహిళా సాధికారత విషయంలో మునుపెన్నడూ లేని విధంగానారీశక్తి మహిళా శక్తి సమానత్వాన్ని చాటుకుంది. ఉద్యోగ ఉపాధి కల్పనలో భారత్ నూతన ఆవిష్కరణలు చేస్తుందని. సృజనాత్మకతతో కూడిన నవ సమాజాన్ని నిర్మించడమే మోడీ సర్కార్ లక్ష్యమని. దేశం అత్యంత వేగంగా అభివృద్ధి చెందుటకు నిత్యం నిర్మాణాలను చేపడుతుందని. సగటున రోజుకు36 కిలోమీటర్ల రోడ్లను వేస్తుందని వికసిత భారత్ లక్ష్యం భారతీయ జనతా పార్టీ పాలనతోనే సాధ్యమవుతుందని వారు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు పూసాల శ్రీమాన్. రంగు రామ్ గౌడ్. రచ్చ కుమార్ గారు. కోల్పుల శంకర్. అలిసేరి రవిబాబు భాగాల నవీన్ రెడ్డి. కర్ర శ్రీనివాస్ రెడ్డి. సాయిని ఝాన్సీ. మండల సీనియర్ నాయకులు బొచ్చు సురేష్ అర్బన్ అధ్యక్షులు ఫైండ్ల రాజేష్ మండల నాయకులు కొండ యాకన్న భాస్కర్ నాయక్ గుండా సురేష్ విశాల్ బండి శ్రీను సతీష్ మహేష్ నాయక్ దేవేందర్ సురేష్ శ్రీను నాయక్ విష్ణువర్ధనా చారి సందీప్ మహేష్,అశోక్,సంతోష, రాజకుమార్,తదితరులు పాల్గొన్నారు

# ఈతకు వెళ్లి నీట మునిగి బాలిక మృతి



జనసముద్రం న్యూస్ జూన్ 19:

గంగారం మండలం.మహబూబాబాద్ జిల్లా గంగారం మండలం కాటినగర్ గ్రామానికి చెందిన మూతి నరేష్ యశోదల కూతురు మూతి శ్రావణి వయస్సు 12 సం.రాలు ఈ రోజు తమ స్నేహితులతో కలసి కోమట్లగూడెం పెద్ద చెరువుకు ఈత కొట్టడానికి వెళ్లి ప్రమాదవశాత్తు లోతైన నీటి గంతలో పడి మృతి చెందిన సంఘటన కాటినగరం గ్రామంలో తీవ్ర విషాదాన్ని నింపింది.కళ్ళముందు కనపడే తమ కూతురు ఈతకు వెళ్లి మృతి చెందడంతో ఆ కుటుంబం శోకసంద్రంలో మునిగిపోయారు కాగా శ్రావణి గంగారం మండల కేంద్రములోని ఆశ్రమ పాఠశాలలో చదువుకుంటుంది. తమ కూతురు హఠాత్తుగా ఈతకు వెళ్లి మృతి చెందడంతో ఆ కుటుంబ సభ్యులను ఓదార్చడం ఎవరివల్లా కాలేదు కాగా మృతి చెందిన శ్రావణి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించారు

# భాదిత కుటుంబాన్ని పరామర్శించిన కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్కైలాబ్ బాబు





- ఉన్నతాదికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి
- బాధిత దళితులతో బెల్కటూర్ ప్రదర్శనలో పాల్గొన్న కేవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి స్కైలాబ్ బాబు

జనసముద్రం న్యూస్ ప్రతినిధి తాండూరు (జూన్ 18)

ఉన్నత చదువులు చదువుకొని వివాహం చేసుకున్న దళితుడు ఊర్లో భరాత్ చేసుకోవద్దని అడ్డుకొని కులం పేరుతో దూషించి దౌర్జన్యానికి పాల్పడిన ఆర్ఎస్ఎస్ కనుసన్నలోని అగ్రకుల పెత్తందారులను తక్షణమే అరెస్టు చేయాలని, నెల రోజులు కావోస్తున్నా ఆ దుండగులను అరెస్టు చేయడంలో తాండూరు డిఎస్పి నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నాడని పెత్తందారులపై,డిఎస్పి ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం ప్రకారం కఠినంగా శిక్షించాలని కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ స్కైల్యాబ్ బాబు రాష్ట్ర పోలీసు ఉన్నత అధికారులను డిమాండ్ చేశారు.గత నెల 18వ తేదీన తాండూరు మండలం బెల్కటూరు గ్రామానికి చెందిన దళిత యువకుడు వినయ్ కుమార్ వివాహ భరాత్ ను అడ్డుకుని కులం పేరుతో దూషించి నెల రోజులు కావస్తున్న జిల్లా పోలీసు యంత్రాంగం ఆ పెత్తందారులకు కొమ్ముకాస్తున్నారని బాధిత దళితులను ఏమాత్రం పట్టించుకోవడంలేదని తక్షణమే ఆ పెత్తందారులు అరెస్ట్ చేయకపోతే రాష్ట్ర వ్యాప్త ఉద్యమం చేపడుతామని స్కైలాబ్ బాబు హెచ్చరించారు.బాధితులకు బాసటగా బుధవారం కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్కైలాబ్ బాబు బెల్కటూర్ గ్రామంలో బాధిత దళితులు కేవీపీఎస్ సిఐటియు,ఎంఆర్పిఎస్ రైతు సంఘం కార్యకర్తలు గ్రామ యువకులతో ప్రదర్శన నిర్వహించారు. బాధిత కుటుంబాన్ని ఆయన పరామర్శించారు.భారీ ఎత్తున నినాదాలు చేస్తూ ప్రదర్శన నిర్వహించారు.

గ్రామంలో అంబేద్కర్ విగ్రహంపెద్ద యెత్తున నినాదాలు చేశారు. అనంతరం కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్కైలాబ్ బాబు ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ పక్కి వెంకటయ్య,జిల్లా ఎస్పీ,తాండూరు డిఎస్పి బాలకృష్ణారెడ్డి తో ఫోన్లో మాట్లాడారు.అనంతరం ప్రదర్శనను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు.ఆయన మాట్లాడుతూ బెల్కటూర్ గ్రామ దళితుడు పెండ్లి భరత్ కోసం ఊర్లో గ్రామ పెద్దల పర్మిషన్తీసుకొనిఆగ్రామంలో వివాహం జరుపుకోవడానికి ఆటంకాలు సృష్టిస్తే పక్కన ఉన్న వీరారెడ్డిపల్లిలో వివాహం చేసుకొని గత నెల 28లో గ్రామంలో పెళ్లి భరత్ నిర్వహిస్తుండగా అగ్ర కుల పెత్తంధారులు అడ్డుకొని కులం పేరుతో దూషించి దౌర్జన్యానికి పాల్పడి భరాత్ జరగనీయకుండా భయభ్రాంతులకు గురి చేశారని చెప్పారు.దాడి చేసిన వారిని అరెస్ట్ చేయకుండా తాండూరుడిఎస్పిబాలకృష్ణారెడ్డినిర్లక్ష్యంచేస్తూ,నిందితులకు వత్తాసుపలుకుతూ,దళితుల పక్షాన నిలబడి పోరాడుతున్న దళిత ప్రజాసంఘాల నాయకుల పై అక్రమ కేసులు పెట్టడం దారుణమన్నారు.సామాజిక ప్రజాసంఘాల నాయకులపై వెంటనే అక్రమ కేసులు ఎత్తి వేయాలని డిమాండ్ చేశారు. బెల్కటూరులో దళితులకు ఆలయ ప్రవేశం లేకపోవడం,దళితులు పెళ్లి చేసుకొని భరాత్ నిర్వహిస్తున్నసమయంలోఅడ్డుకోవడం చాలా దుర్మార్గమని ఈ ఘటనపై వారు స్పందించాలని డిమాండ్ చేశారు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత జిల్లాలోనే, కుల వివక్ష,అంటరానితనం,దళితులపై దాడులు జరగడం శోచనీయమన్నారు.

తెలంగాణ స్పీకర్ దళితుడే అయినప్పటికీ తన సొంత గ్రామంలో దళితులకు జరిగిన అవమానంపై ఎందుకు జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీ కి ఆదేశాలు ఇవ్వడం లేదన్నారు.వెంబడే స్పందించి నిందితులు వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు .దళితులకు రాజ్యాంగం కల్పించిన ఆర్టికల్ 14 ప్రకారం,సమానత్వం,

17 ప్రకారం కువివక్ష నిషేద్దాం,21ప్రకారం కల్పించిన వ్యక్తిగత స్వేచ్ఛ, జీవించే హక్కులను అగ్రకుల పెత్తందార్లు కాలారాస్తున్న పోలీస్ అధికారులు పట్టించుకోక పోవడం విడ్డురం అన్నారు.ఘటన జరిగి నెల రోజులు గడుస్తున్నా నేటికీ ఆ గ్రామాన్ని,జిల్లా కలెక్టర్,జిల్లా ఎస్పి ఎందుకు సందర్శించలేదని అన్నారు.జిల్లా పోలీసు అధికారులపై పలు అనుమానాలకు తావు ఇస్తుందన్నారు.ఆ గ్రామంలో దళితులకు నేటికీ దేవాలయ ప్రవేశం లేదన్నారు.ఘటన తర్వాతదళితకూలీలనుపనులకుపిలిస్తే అడ్డుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఆ గ్రామం లో కులవివక్ష, అంటరానితనం దళితులపై దాడులు,దౌర్జన్యం నిరంతరం కొనసాగుతున్న ఆ దళితులు ఎన్నిసార్లు సంబందిత అధికారులకు పిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదన్నారు మూడు రోజుల్లో అరెస్ట్ చేయకపోతే తాండూర్ కేంద్రంలో రిలే నిరాహార దీక్షలు ప్రారంభిస్తామని రాష్ట్రవ్యాప్త ఉద్యమంగా చేపడతామని ఆయన హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో సిఐటియు అధ్యక్షులు ఆర్ మహిపాల్, జిల్లా ఉపాధ్యక్షులు కె. శ్రీనివాస్,కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి ఉప్పలి మల్కయ్య,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బుగ్గప్ప,ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఎం. నర్సింహులు,కృష్ణ,బలరాం,నరేష్కేవీపీఎస్జిల్లానాయకులు ఎడ్లసురేష్,గోపాల్,రమాకాంత్,బ్యాగరిమొగులప్ప,బక్కని రాజుబాధితులునవీన్,అశోక్బస్వరాజ్,రవికుమార్ తదితరులు పాల్గొన్నారు

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram